

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 61 పేజీలు: 10+4 వెల: 6.50



అత్యాచార కేసులో ఏడుగురు నిందితుల అరెస్టు 3లో

విదేశీ విద్యార్థులపై అమెరికా ఎఐ నిఘా 5లో


## కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా?



### ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నాలుగేళ్లుగా జాప్యమా?: సుప్రీంకోర్టు అసహనం

### స్పీకర్ విశేషాధికారాలను కోర్టులు హరించలేవన్న రోహత్గీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్2:** ఎమ్మెల్యేల అనర్హతపై నాలుగేళ్ల స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా?అని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రశ్నించింది. న్యాయస్థానాలు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. బిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది జస్టిస్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవని, ఒకసారి ఆయన నిర్ణయం తీసుకున్నాకే న్యాయ సమీక్షకు అవకాశముంటుందన్నారు. స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పడం భావ్యం కాదని రోహత్గీ తెలిపారు. ఒకవేళ సూచనలు చేస్తే స్వీకరించాలా? లేదా? అనేది స్పీకర్ అంతిమ నిర్ణయమేనని, ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయలేదని వాదనలు వినిపించారు. అనంతరం పిటిషనర్ల తరఫున జస్టిస్ బిఆర్ గవాయ్ స్పందిస్తూ సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా? ఆయనకు విజ్ఞప్తి చేయడమో? ఆదేశించడమో చేయలేమా? అని ప్రశ్నించారు.దీనిపై రోహత్గీ స్పందిస్తూ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే న్యాయస్థానంలో పిటిషన్ వేశారన్నారు. ఒకదాని తర్వాత మరొక రిట్ పిటిషన్లు దాఖలు చేస్తూ వచ్చారని కనీసం పరిశీలించే అవకాశం కూడా లేకుండా పిటిషన్లు >>2

# దిగిరండి.. లేదా దిగిపోండి

## ఢిల్లీ బిసి గర్జనలో కేంద్రానికి సవాల్ విసిరిన సిఎం రేవంత్

### బిసిలకు రిజర్వేషన్ ఇస్తే మోడీకి కష్టమేమిటి?

### దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేయాలి

### జంతర్‌మంతర్ వద్ద జరిగిన భారీ ప్రదర్శనలో ముఖ్యమంత్రి



బుధవారం ఢిల్లీలోని జంతర్‌మతర్ వద్ద జరిగిన బిసి పోరుగర్జనలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్2:** బిసి రిజర్వేషన్లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన గళాన్ని ఢిల్లీ గడ్డపై వినిపించారు. బిసి గర్జన నిప్పు రవ్వలా రగిలి దేశం మొత్తం వ్యాపిస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. బిసిల డిమాండ్లకు మీరైనా దిగిరావాలి లేదాదిగైన పోవాలి అంటూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభత్వాన్ని హెచ్చరించారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బిసి పోరు గర్జనలో సిఎం పాల్గొని ప్రసంగించారు. బిసి బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని స్పష్టం చేశారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బిసిల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కులగణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. ఈ క్రమంలో తమ పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు (కెసిఆర్, కెటిఆర్) ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాద యాత్రలో చెప్పామని గుర్తుచేశారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు. బిసిలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బిజెపి అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బిజెపి యాత్ర >>2

## మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

### సిఎం రేవంత్‌కు 'సుప్రీం' హితవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్2:** పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత కేసు విచారణ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావని అసెంబ్లీలో ప్రకటించడాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం తప్పుపట్టింది. పార్టీ ఫిరాయింపులపై కెటిఆర్, పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. విచారణ సందర్భంగా పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది సుందరం సిఎం ప్రకటనను బెంచ్‌కు చదివి వినిపించారు.

'స్పీకర్ సర్ తమరి ద్వారా నేను ఒకటి చెప్పదలుచుకున్న. ఎవరైతే సభ్యులున్నరో వాళ్ల ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఏ ఉపఎన్నికలూ రావు. వారు కోరుకున్నా ఉపఎన్నికలు రావు. అటోళ్లు ఇటొచ్చినా, ఇటోళ్లు అటుపోయినా ఉప ఎన్నికలు రావు' అంటూ వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. దీనిపై జస్టిస్ గవాయ్ అసంతృప్తివ్యక్తంచేశారు. సభలో >>2

# అట్టుడికిన సెంట్రల్ వర్సిటీ

- పెద్దఎత్తున ఆందోళనలు జరిపిన విద్యార్థులు, ప్రొఫెసర్లు, సిబ్బంది
- ర్యాలీపై పోలీసుల లాఠీఛార్జి
- వర్సిటీ భూములపై డ్రోన్ ఎగురవేసిన ముగ్గురి అరెస్టు



బుధవారం హెచ్‌సియు వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు సిబ్బంది

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఉద్యమం చేపట్టిన విద్యార్థులకు, బోధన, బోధనేతర సిబ్బంది సైతం జాతకలిశారు. బుధవారం అన్ని వర్గాలు కలిసి స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో వర్సిటీలో భారీ ర్యాలీ నిర్వహించారు. యూనివర్సిటీలోని అంబెడ్కర్ ఆడిటోరియం నుంచి ఈస్ట్ క్యాంపస్ వైపు భారీర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడంతో విద్యార్థులు, పోలీసుల మధ్య వివాదం చోటుచేసుకుంది. దీంతో పరిస్థితి ఒక్కసారిగా ఆదుపుతప్పగా పోలీసులు విద్యార్థుల మీద లాఠీచార్జి చేశారు. >>2



## కంచ గచ్చిబౌలి భూముల పనులు నేటివరకు ఆపాలి - హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్2:** హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సియు విద్యార్థులు దాఖలు చేసిన ప్రజాప్రయోజల పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్ వేశారు. దీనిపై కోర్టు విచారణచేపట్టింది. హైదరాబాద్ సెంట్రల్ >>2

## మూసీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

### నలుగురు సీనియర్ అధికారులతో కమిటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** మూసీ, ఈసా నదుల పరిసర ప్రాంతాల సమగ్రమైన అభివృద్ధి, నదుల పునరుజ్జీవం కొరకు సమగ్రమైన మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈమేరకు బుధవారం పురపాలక, పట్టణాబివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిషోర్ నలుగురు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటుచేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జెఎండీ, డిటిసిపి, జిహెచ్ఎంసీ చీఫ్ ప్లానర్, హెచ్ఎండీఎ ప్లానింగ్ డైరెక్టర్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

అలాగే నదుల పరిసర ప్రాంతాల్లో ఏలాంటి ప్లానింగ్ లేకుండా నిర్మాణాలు చేపట్టారని, దీన్ని కంట్రోల్ చేయడంతో ప్లానింగ్‌తో ముందుకెళ్లాలని నిర్ణయించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నదుల పునరుజ్జీవనం కోసం రూపొందించనున్న సమగ్ర మాస్టర్ ప్లాన్ తయారయ్యే వరకు రివర్ బౌండరీ 50నుంచి 100మీటర్ల (బఫర్‌జోన్)లోపు ఏలాంటి నిర్మాణాలకు అనుమతివ్వడానికి వీల్లేదని, దీంతో పాటు ఎలాంటి కొత్తరోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం కూడా చేపట్టకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ఎయిర్‌ఫోర్స్ సమ్మతి

### జాక్రన్‌పల్లికి అనుమతి వస్తే మారుమూల ప్రాంతాల అభివృద్ధి: ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** ఆదిలాబాద్ విమానాశ్రయానికి భారత ఏయిర్‌ఫోర్స్ సమ్మతి తెలిపింది. నైజాం హయాంలోనే ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు నిర్మాణంకు పునాదులు పడ్డాయి.362 ఎకరాలలో డిఫెన్స్ సంబంధించిన ఎరోడ్రమ్ అక్కడ ఉంది.దీనికి తోడు 1500వందల ఎకరాల భూములు సేకరించి ఎయిర్ పోర్టును అభివృద్ధిచేయాలని సర్వేను 2011,12లో చేసి ప్రభుత్వం నిర్ణయించింది. ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణం జరగాలని అర్ధదశాబ్దం నుంచి డిమాండ్ వినిపిస్తున్నారు. దీనికితోడు నిజామాబాద్ జిల్లా జాక్రన్‌పల్లిలో కూడా ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల మామునూర్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో మిగితా ఈ రెండు ఎయిర్‌పోర్టులపై కూడా ప్రజల నుంచి పాలకులపై ఒత్తిడి వచ్చింది. ఆదిలాబాద్ విమానాశ్రయంకు ఎయిర్‌ఫోర్సు నుంచి అనుమతి రావడంతో ఇక పౌరయానం కోసం వీలుగా ఇక్కడ విమానాశ్రయం నిర్మాణానికి >>2

## చర్చలకు సిద్ధమే..

### సానుకూల వాతావరణం కల్పిస్తే కాల్పుల విరమణ ప్రకటిస్తాం..

### మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట పత్రికలకు సంచలన లేఖ విడుదల

**చర్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా 15 నెలల కాలంలో కేంద్ర రాష్ట్రబలగాలు విస్తృత కూబింగ్ చేస్తూ నక్సల్స్ ఏరివేతకు ఉపక్రమించాయి. 2026 మార్చి30కల్లా నక్సల్స్‌రహిత భారత్‌ను చూస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించిన విషయం విదితమే. హోం శాఖ అదేశాలతో నక్సల్స్ ఏరివేతకు >>2



## లోక్‌సభకు వక్ఫ్ సవరణ బిల్లు

### త్వరలో రానున్న భారీ మార్పులు: కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** వక్ఫ్‌సవరణ బిల్లు 2025ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈబిల్లును ప్రవేశపెడుతూ వివరణ ఇచ్చారు. వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా ప్రాపర్టీకోణంలోచూస్తున్నట్లు తెలిపారు. రైల్వేలు రక్షణరంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్‌బోర్డు వద్దనేనని మంత్రి అన్నారు. అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా గడచిన 70 ఏళ్లనుంచి ఓటుబ్యాంకు రాజకీయాలకోసం ముస్లింలకు ఆభూములనుంచి లబ్ది అందకుండాచేసారని ఆయన ఆరోపించారు. వక్ఫ్ ప్రాపర్టీలను సాధారణ, పేద అణగారిన ముస్లింల సంక్షేమం, లబ్దికోసం ఎందుకు వాడలేదని ఆయన ప్రశ్నించారు. సాధారణ ముస్లింల సంక్షేమం కోసం వక్ఫ్ ప్రాపర్టీలను వాడాల్సిన సందర్భంగా వచ్చిందన్నారు. 2004 లెక్కలప్రకారం దేశంలో 4.9 లక్షల వక్ఫ్‌ప్రాపర్టీలు ఉన్నాయన్నారు. వాటినుంచి వస్తున్న ఆదాయం 163 కోట్లుగా మాత్రమే ఉందని అయితే 2013లో వచ్చిన సవరణ తర్వాత ఆప్రాపర్టీల ఆదాయం మూడుకోట్లుపెరిగిందని అన్నారు.

అంటే వక్ఫ్ ఆదాయం 166 కోట్లకు చేరిందని మంత్రి గుర్తుచేసారు. భారీ స్థాయిలో ఉన్న వక్ఫ్ ఆస్తులనుంచి తక్కువ స్థాయిలో రాబడి వస్తోందని, ఆ ఆస్తులనుంచి కనీసం 12 వేలకోట్ల ఆదాయం రావాలని మంత్రి రిజిజు పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులను పేద ముస్లింలకోసం వినియోగించాలన్నారు. వక్ఫ్‌బిల్లును ఆ లక్ష్యంకోసం సిద్ధంచేసినట్లు మంత్రి చెప్పారు.ఎవరి ఆస్తిని లాక్కోవడంలేదని 2019లో పౌరసత్వ సవరణ బిల్లును తెచ్చినపుడు విపక్షాలు గగ్గోలుపెట్టాయని, కానీ ఒక్క ముస్లిం కూడా తమ హక్కులను కోల్పోలేదన్నారు. ముస్లింలను తప్పుదోవ పట్టించిన విపక్షాలు దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమలులోకి వచ్చిందని, అప్రజాస్వామికం అని ఎవ్వరూ చెప్పలేదని, పార్లమెంటు ఉభయ సభ్యులతో కూడిన జెపిసికి అభి >>2

## మళ్లీ గంటపైగా శ్రవణ్‌రావు విచారణ

### ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్తమలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా అధినేత శ్రవణ్ రావును సిట్ అధికారులు బుధవారం నాడు గంట పాటు విచారించారు. గత శనివారం నాడు మొదటి సారి శ్రవణ్ రావు ఫోన్ ట్యాపింగ్ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు ఆరున్నర గంటల పాటు విచారించడం తెలిసిందే. మొదటి దఫా విచారణలో సరైన సమాధానాలు చెప్పక పోవడంతో బుధవారం నాడు శ్రవణ్ రావును బుధవారం నాడు మరోసారి విచారణకు పిలిచారు. పోలీసుల నోటీసులకు సమాధానంగా శ్రవణ్‌రావు జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి హాజరుకాగా సిట్ ఎసిపి వెంకటగిరి నేతృత్వంలోని ప్రత్యేక బృందం ఆయనను అనేక ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మీరు వాడిన ఫోన్‌లను వెంటనే ఇవ్వాలని సిట్ అధికారులు శ్రవణ్ రావును కోరగా అప్పుడు వాడిన ఫోన్‌లు తన వద్ద ఇప్పుడు లేవని సమాధానం ఇచ్చారని తెలిసింది. అయితే శ్రవణ్ రావు సమాధానాలతో సిట్ అధికారులు సంతృప్తి చెందలేదు. దీంతో ఒక ఫోన్‌ను సిట్ అధికారులకు శ్రవణ్ రావు అప్పగించగా అందులో ఎలాంటి సమాచారం లేక పోవడంతో పోలీసులు షాక్‌కు గురయ్యారని సమాచారం. అనంతరం సిట్ అధికారులు శ్రవణ్ రావును ఫోన్ ట్యాపింగ్ కేసులో అప్పట్లో జరిగిన ఘటనలపై ప్రశ్నించి కొంత సమాచారం రాబట్టారని తెలిసింది. అయితే చాలా వరకు ప్రశ్నలకు శ్రవణ్ రావు >>2

# మహిళలకు వడ్డీలేని రుణాలు

### ఆర్థిక స్వావలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట: మంత్రి సీతక్క



బుధవారం చల్వాయి గ్రామంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

**వరంగల్ (గోవిందరావుపేట), ఏప్రిల్ 2, ప్రభాత వార్త:** మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇస్తుందని, ఆర్థిక స్వలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బుధవారం చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్, డిఆర్‌డిఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలంఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ఫ్ సిఇఒ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కమాట్లాడుతూ, ఇప్పటి వరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు.

ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లోని ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహదపడతాయని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మజాతర, లక్ష్మీ నరసింహస్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహి >>2



బుధవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి హాజరైన రాహుల్ గాంధీ

# అట్టుడికిన సెంట్రల్ వర్సిటీ

>> దీంతో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పగా, అరుపులు, కేకలతో యూనివర్సిటీ రణరంగంగా మారింది. పోలీసులు లాఠీచార్జీతో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. పోలీసుల లాఠీచార్జికి నిరసనగా విద్యార్థులు ఆందోళన చేపట్టడంతో పోలీసులు పలువురు విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి పలువురు విద్యార్థులు రిజిస్ట్రార్‌కు వినతిపత్రం సమర్పించారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణకోసం యూనివర్సిటీ ఆవరణలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడం అమానుషమని విద్యార్థులు వాపోయారు. యూనివర్సిటీ లోపలికి పోలీసులు రావడం పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే యూనివర్సిటీ భూముల రక్షణ కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులను అరెస్టు చేస్తున్న పోలీసులు శాంతియుత నిరసన తెలుపుతున్న విద్యార్థుల మీద లాఠీచార్జ్ చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా యూనివర్సిటీ భూముల వేలం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.డ్రోన్ ఎగురవేసిన ముగ్గురు అరెస్టు...ఓవైపు విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతుండగానే మరోవైపు గచ్చిబౌలి పోలీసులు వరుసగా కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నారు. కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో గల 400 ఎకరాల భూమిలో టీజీ ఐఐసి అధికారులు చేపడుతున్న పనులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన విద్యార్థుల మీద కేసులు నమోదు చేసి అరెస్టులు చేసిన పోలీసులు, తాజాగా డ్రోన్ ఎగురవేసి భూమి చదును వీడియోలు తీసిన ముగ్గురిని సైతం అరెస్టు చేశారు. బంజారా హిల్స్‌కు చెందిన అడ్వకేట్ రోహన్ నాగిరెడ్డి, జూబ్లీహిల్స్ కు చెందిన సివిల్ ఇంజనీర్ సాయి విజయ రెడ్డి, మణికొండకు చెందిన ఐటీ కంపెనీ అనలిస్టు అరుణ్ నాయర్ లు మంగళవారం రాత్రి 8:30 గంటలకు కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో కొనసాగుతున్న పనులను వీడియో తీసేందుకు డ్రోన్ ఎగరవేశారని టీజీఐఐసి అధికారులు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు అనుమతి లేకుండా డ్రోన్ ఎగరవేసినందుకు ముగ్గురిపై కేసు నమోదు చేసి బుధవారం అరెస్టు చేశారు.

# భూముల పనులు నేటివరకు ఆపాలి

>> వర్సిటీ తరఫున ఎల్.రవిశంకర్ వాదనలు వినిపించారు. గతేడాది జూన్‌లో రాష్ట్ర ప్రభుత్వం జీవో 54 తీసుకొచ్చిందని, ఆ జీవో ప్రకారం 400 ఎకరాల భూమి టిజిఐఐసికి ఇస్తున్నట్లు పేర్కొన్నారని తెలిపారు. ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయినా సుప్రీంకోర్టు తీర్పులకు లోబడే ప్రభుత్వాలు పని చేయాల్సి ఉంటుందన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వద్ద భారీ వాహనాలను ఉపయోగించి చెట్లను కొట్టేసి చదును చేస్తున్నారని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టివేయాలంటే నిపుణుల కమిటీ వేయాలని ఉన్నత న్యాయస్థానానికి వివరించారు. వన్య ప్రాణులు ఉన్న చోట భూములు చదును చేయాలంటే నిపుణుల కమిటీ అక్కడ పర్యటించాలని, నెల రోజుల పాటు అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. అక్కడ మూడు లేక్‌లు ఉన్నట్లు తెలిపారు. వీటితో పాటు పెద్దపెద్ద గుట్టలు ఉన్నాయని, ఎన్నో రకాల అరుదైన జంతువులు ఉన్నాయని చెప్పారు. వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందని కానీ ఇక్కడ సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. కొన్ని రోజులుగా ఈ భూముల దగ్గర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయని కోర్టుకు చెప్పారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన ఏజి సుదర్శన్ రెడ్డి 2004లో ఈ భూమిని ఐఎంజి అకాడమీకి అప్పగించారని, ఆ ఒప్పందం ప్రకారం ఐఎంజి ఈ భూములను వినియోగించకోవడంతో అప్పటి ప్రభుత్వం కేటాయింపును రద్దు చేసిందని తెలిపారు. ఈ భూముల్లో అటవీ భూమి అని ఎక్కడా లేదన్న ఆయన, దీనికి ఆనుకొని ఉన్న హెచ్‌సియు భూముల్లో భారీభవనాలు నిర్మించారన్నారు. నాలుగు హెలీప్యాడ్‌లు ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో పాములు, నెమళ్లు, చెట్లు ఉన్నాయని, పిటిషనర్ల వాదనల ప్రకారం ఆయా ప్రాంతాలను కూడా అటవీ భూములుగా ప్రకటించాల్సిందని తెలిపారు. ఆలెక్కన చూస్తే హైదరాబాద్ మహానగరంలో ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ భూమి అటవీ భూమి అని ఒక్క వాదన లేదని కంచ గచ్చిబౌలి భూములు అటవీ భూములని ప్రభుత్వం సైతం ఎక్కడా నోటిపై చేయలేదని కోర్టుకు తెలిపారు. ఇది పూర్తిగా పరిశ్రమలు, ఇతర అవసరాలకు కేటాయించిన స్థలం మాత్రమేనని అటవీ భూమి కానే కాదని చెప్పారు. అయితే, ఈ 400 ఎకరాలు పరిశ్రమల భూమి అని రికార్డుల్లో ఎక్కడైనా ఉందా? అని హైకోర్టు ఏజిని ప్రశ్నించింది. సర్వే నెంబర్ 25లో ఉన్న ఈ భూములను పలు అవసరాలకు కేటాయిస్తూ వచ్చారని న్యాయస్థానానికి తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం గురువారం వరకు ఆ భూముల్లో పనులు ఆపాలని ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది.

**గచ్చిబౌలి భూములపై వెంటనే నిజనిర్ధారణ నివేదిక పంపండీ,**

మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై వెంటనే నిజ నిర్ధారణ నివేదిక పంపాలని, రాష్ట్ర అటవీ శాఖ అధికారులను కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ కోరింది. ఇప్పటికే ఉన్న కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించింది. అటవీ చట్టానికి లోబడి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరింది. వాస్తవధార నివేదికతో పాటు సంబంధిత శాఖ తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

# లోక్‌సభకు వక్ఫ్ సవరణ బిల్లు

>> నందనలని, 284 మందిప్రనతినిధులు, 2 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల వక్ఫ్‌బోర్డులుజెపిసిలో తమ వాదనలు వినిపించాయని, మేం బిల్లులో కొన్ని మార్పులుచేస్తే ఎందుకు ప్రశ్నిస్తున్నారని కిరణ్‌రిజిజు అన్నారు. వక్ఫ్ బిల్లువల్లముస్లిం సమాజం వారి మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదని కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించినది మాత్రమేనన్నారు. వక్ఫ్‌బిల్లును ఇకనుంచి యూనిఫైడ్ వక్ఫ్‌మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్;ఎఫిషియన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్)పిలవనున్నట్లుమంత్రి రిజజు తెలిపారు. దేశంలోప్రస్తుతం 8.72 లక్షల వక్ఫ్‌ప్రాపర్టీలు ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఆ ప్రాపర్టీలను సక్రమంగా వినియోగిస్తే ముస్లింలేకాదు, దేశపరిస్థితే మారిపోయేదన్నారు. మరో ఏడాదిలో కొత్తవక్ఫ్‌బిల్లుతో భారీ మార్పు రానున్నట్లుచెప్పారు. అందుకే పేద ముస్లింలు వక్ఫ్‌బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని మంత్రి లోక్‌సభలో చెప్పారు. ఈబిల్లులేకపోతే పార్లమెంటు భవనాలున్న ప్రాంతాన్ని కూడా వక్ఫ్ ఆస్తి అని చెప్పే ప్రమాదం లేకపోలేదన్నారు. కాగామంత్రి ప్రవేశపెట్టిన బిల్లులో సుమారు 40 సవరణలు ఉన్నాయి. ముస్లిం సమాజం నుంచి వచ్చిన డిమాండ్లమేరకే ఈ మార్పులుచేసినట్లు ప్రభుత్వ వర్గాలుచెప్పాయన్నారు. ప్రభుత్వ భూమిపరంగా వివాదం తలెత్తితే కలెక్టర్‌కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలని జెపిసి ప్రతిపాదనను మేం అంగీకరించామని మంత్రి స్పష్టత ఇచ్చారు. ఈ బిల్లు వల్ల వచ్చే సంస్కరణలతో ముస్లిం మహిళలు పిల్లలకు వారి హక్కులు దక్కుతాయన్నారు. కాగా వక్ఫ్‌బోర్డుల్లో అన్ని మైనార్టీలకు ప్రాతినిధ్యం కల్పించడంతోపాటు మహిళా ప్రాతినిధ్యం కూడా ఉండాలన్నదే తమ అభిమతమని మంత్రి చెప్పారు. గత ఏడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలోప్రవేశపెట్టింది. అప్పుడు విపక్షాలనుంచి పెద్ద ఎత్తున నిరసన రావడంతో సంయుక్తపార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది. కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇపుడు జెపిసి నివేదిక ఆమోదం, వక్ఫ్‌బిల్లు ఆమోదంకోసం ఇపుడు లోక్‌సభలో ఎనిమిది గంటలపాటు చర్చకు అనుమతించారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకలపై దిశానిర్దేశం

## ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో సమీక్ష

### ఎర్రవెల్లి ఫాం హౌస్‌లో కెసిఆర్ కీలక సమావేశం

**మర్కుక్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలపై జిల్లాల వారీగా ముఖ్య నేతలతో మాజీ సిఎం కెసిఆర్ సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవెల్లి తన వ్యవసాయ క్షేత్రంలో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ సమావేశానికి జిల్లాల వారీగా కార్యకర్తలను పెద్ద యెత్తున్న తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఉమ్మడి జిల్లాల మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల పట్ల ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పార్టీ భవిష్యత్, అభివృద్ధి లక్ష్యంగా దిశ నిర్దేశం ఉంటుందన్నారు. ఒక్కో నియోజకవర్గం నుంచి 15 వేలకు పైగా కార్యకర్తలను తీసుకొచ్చేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్, యాదరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సనీతాలక్ష్మారెడ్డి, షేర్‌సుభాష్‌రెడ్డి, క్రాంతి కిరణ్, భూపాల్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జోగినిపల్లి సంతోష్‌కుమార్, కల్వకుంట్ల వంశీదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# దిగిరండి.. లేదా దిగిపొండి

>> చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు.రాహుల్ మాట ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని, ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్‌డేగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని, గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు.రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటిసారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని, అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు.మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నారు. మీ (మోడీ) రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు.మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోడీకి వచ్చిన కష్టమేంటి? అని ప్రశ్నించారు. మా పిల్లల చదువులు, ఉద్యోగాలు,రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని వివరించారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్లు 'అయినదానికి పాసిన పోయి రావలె' అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారని చెప్పారు. మా మీద అధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. ఢిల్లీ గద్దె దిగి మీరు మా గల్లీకి రావాల్సిందే అని సవాల్ చేశారు. చిన్న సాయం చేసే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? అని ప్రశ్నించారు. దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాక్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని..మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించి చాలు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీసీలకు న్యాయం చేసే ప్రధాని నరేంద్రమోడీని సన్మానిస్తామని.. తెలంగాణలో రిజర్వేషన్లను పెంపుకోడానికి అనుమతిస్తే వచ్చే లక్ష మందితో సభ పెట్టి సన్మానిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దతు తెలిపారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, డీఎంకే నాయకురాలు కనిమొళి, ఎన్‌సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇచ్చి ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్,మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకరయ్య, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.

# ఎయిర్‌ఫోర్స్ సమ్మతి

>> అవకాశం ఏర్పడిందని అనుమతి లేఖ కూడా తనకు అధికారికంగా అందిందని రాష్ట్ర రోడ్డుభవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ,సమీపంలో ఉన్న విదర్భ ప్రాంతాలకు పౌరవిమాన సేవలు ఇక్కడ నుంచి అందే అవకాశాలు ఉంటాయి. ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజలందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కొద్ది రోజుల క్రితం మామునూర్ ఎయిర్ పోర్టుకు అనుమతులు సాధించామని, ఇప్పుడుఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నుంచి అనుమతులు సాధించామని ఆయన పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ, సమీపంలోని విదర్భ ప్రాంతాల్లోని ప్రజలకు ఈ విమానశ్రయం ఉపయగపడుతోందని కొమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తంచేశారు.ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్ పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికిదక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు భారత వాయుసేన అధికారులు సముఖత వ్యక్తంచేయడంతో పాటు అక్కడ భవిష్యత్తులో వాయుసేన శిక్షణా కేంద్రాన్నినెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపారని మంత్రి వివరించారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు కోసం భూసేకరణ చేయాల్సి ఉంటుంది. ఎయిర్‌పోర్టు కోసం డిపిఆర్ నివేదికను రూపొందించి కేంద్రానికి, సంబంధిత విభాగాలకు సమర్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో ఇటీవల మామునూర్, ఇప్పుడు ఆదిలాబాద్ ఎయిర్ పోర్టులకు అనుమతుల మంజూరీలో సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకి, రాష్ట్రంలో ఎయిర్ పోర్ట్‌ల ఏర్పాటుకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భూసేకరణ చేసుకోవాలని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు ఎయిర్‌ఫోర్సు అధికారులు సూచించడంతో ఇక నిర్మాణపనులు వడివడిగా సాగుతాయని అంతా భావిస్తున్నారు.. ఎయిర్ పోర్టుకు అవసరమైన అన్ని అనుమతులు పొందేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 'సమగ్ర నిర్మాణ ప్రతిపాదన నివేదికను' ను ఇండియన్ ఏయిర్‌ఫోర్సుకు సమర్పించాల్సి ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వానికి పౌర విమాన సేవలను ప్రారంభించేందుకు కావాల్సిన ఎయిర్‌ఫోర్స్ అధికారులు అనుమతులు మంజూరు చేశారని మంత్రి తెలపడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలతో పాటుయావత్‌మాల్,కిన్వట్ తదితర ప్రాంతాల్లో ప్రజలలో కూడా సంతోషం వెల్లివిరిసింది.

# శ్రవణ్‌రావు విచారణ

>> సరైన సమాధానాలు ఇవ్వకుండా దాటవేశారని తెలిసింది. దీంతో సిట్ అధికారులు ఒకింత అసహనానికి గురై 2023లో రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల సమయంలో మీరు ఉపయోగించిన రెండు ఫోన్‌లను తమకు అప్పగించాలని, ఇందులో అన్ని వివరాలు వుండాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటి ఎన్నికల సమయంలో వాడిన ఫోన్‌లతో పాటు తాము అడిగిన సమాచారం తీసుకుని ఈ నెల ఎనిమిదవ తేదీన మరోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు శ్రవణ్ రావును ఆదేశించారు.

# వ్యాఖ్యలు చేయొద్దు

>> ఇలా చెప్పి.. సిఎం పదో షెడ్యూల్‌ను అపహాస్యం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. తాను సిఎం తరఫున హాజరుకాకపోవడంతో ఆ ప్రకటన గురించి వివరించలేకపోతున్నారని తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా సిఎంకు హితవు చెప్పాలని న్యాయవాది ముకుల్ రోహత్గికి సుప్రీంకోర్టు సూచించింది.ఎట్టిపరిస్థితుల్లోనూ ఈతరహా వ్యాఖ్యలు ఉపేక్షించబోమని, అవసరమైతే కోర్టు ధిక్కారంగా భావించాల్సి వస్తుందని హెచ్చరించింది. తాము అన్ని ఆలోచించే కోర్టుధిక్కార నోటీసులు ఇస్తున్నామని, అంతమాత్రాన మాకు అధికారాలు లేవనికాదని.. అసెంబ్లీలో రాజకీయ నేతలుచేసే ప్రకటనలకుపవిత్రత ఉంటుందని.. అసెంబ్లీలో మాట్లాడే అంశాలను సైతం కోర్టులో పరిగణలోకి తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# వడ్డీలేని రుణాలు

>>ళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలునిండినయువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారనిఅభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా సిఎం రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు.అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు.

# వారం - వర్జ్యం

తేది : 03-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల షష్ఠి రా. 9.47
రోహిణి ఉ.7.03, మృగశిర ఉ.11.17
వర్జ్యం రా.11.15 – 2.20
దు.ఉ.10.09 – 10.58
శుభసమయం : మ.3.04 – 3.53
రాహుకాలం – మ.1.30-3.00

# వార్తాఫలం

**మేషం** :చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ధనవ్యయం.

**వృషభం** :కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్ధ వంతంగా నిర్వహిస్తారు. ఆరోగ్యం మందగిస్తుంది.

**మిథునం**:ప్రయాణాలు లాభిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కర్కాటకం** :ఋణవత్తిడులు తొలగుతాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వస్తువులు కొనుగోలు.

**సింహం**: ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. శుభవార్తలు.

**కన్య** : దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత కలవర పెడుతుంది. నూతన ప్రయత్నాలు అనుకూలించవు.

**తుల** : వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం**: ఋణ యత్నాలు ఫలిస్తాయి. సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. విందు, వినోదాలు.

**ధనుస్సు**: వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. వస్త్రాలాభం.

**మకరం**: పనులలో విజయం సాధిస్తారు. ప్రముఖ వ్యక్తులనుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**కుంభం**: దూర ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. భూ తగాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మీనం** : ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం న్యూఢిల్లీలో చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్‌కు ఒక ఫోటో ఆల్బం బహూకరిస్తున్న కేంద్రమంత్రి పవిత్రా మార్గెరిటా

# చూస్తూ ఉండాల్సిందేనా?

>> వేశారని తెలిపారు. న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలపై జస్టిస్ బీఆర్ గవాయ్ జోక్యం చేసుకున్నారు. న్యాయస్థానాలు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని చెప్పారు. నాలుగేళ్ల పాటు స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా? అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు.కోర్టు ధిక్కరణ కేసులో అసెంబ్లీ స్పీకర్‌ను కూడా కోర్టులో నిలబెట్టామనే విషయాన్ని మర్చిపోవద్దని పేర్కొన్నారు. కాగా, ఫిరాయింపుపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని న్యాయవాది రోహత్గీ చెప్పారు. 2024 మార్చి 18న పిటిషనర్లు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారని, 2025 జనవరి 16న 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసి స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారని ఆయన అని కోర్టుకు తెలిపారు. స్పీకర్‌పై నమ్మకం లేక రిట్‌లపై రిట్‌లు దాఖలు చేయడం ఎందుకు? స్పీకర్ నిర్ణయం తీసుకునేంత వరకు ఎందుకు పిటీషనర్లు ఆగరని సీనియర్ న్యాయవాది ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యేల తరపున జంధ్యాల రవిశంకర్, గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. అసెంబ్లీ కార్యదర్శి తరపున గురువారం సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించనున్నారు.

# 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే: కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం సొంతంగా డెడికేషన్ కమిషన్ వేసుకుని చట్ట ప్రకారం బిసి రిజర్వేషన్లను అమలు చేసుకునే అధికారం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిందన్నారు. ఆనాడు నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంటేనే అమలు చేస్తామని చెప్పలేదు కదా? ఆ హామీ ఇచ్చేటప్పుడు మోడీ ప్రభుత్వాన్ని సంప్రదించలేదు కదా? మరి ఇప్పుడెందుకు మోడీ ప్రభుత్వంపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారు అంటూ ప్రశ్నించారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని షో చేయడం కాదు. ఆ రాజ్యాంగంలో ఏముందో అర్థం చేసుకొని అమలు చేయాలనే ఇంగిత జ్ఞానం కాంగ్రెస్ నేతలకు లేదు అంటూ మండిపడ్డారు. నిజానికి రాష్ట్రంలో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. బిఆర్ఎస్ సపోర్ట్ కూడా ఉంది. అట్లాంటప్పుడు రాష్ట్రంలో అమలు చేసుకునే అధికారం ఉంది కదా? బిజెపిపై నెపం ఎందుకు నెడుతున్నారు? ఇదిముమ్మాటికీ పలాయనవాదమేఅన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి ముమ్మాటికీ వ్యతిరేకం అన్నారు. తెలంగాణలో 56 శాతానికిపైగా ఉన్న బిసి జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే 46 శాతానికి తగ్గించిందని అన్నారు. దీంతోపాటు 80 శాతానికిపైగా ముస్లింలను బిసి జాబితాలో చేర్చి బిసిల పొట్ట కొడుతున్నారని అన్నారు. ఇప్పటికే కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం బిసిలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ రూపొందించిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లులో 10 శాతం మంది ముస్లింలే ఉన్నారు. అంటే ఈ బిల్లువల్ల ముస్లింలు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల లబ్ది పొందితే, బిసిలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమే అన్నారు. ఈ లెక్కన బిసిలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసినట్లా? అన్యాయం చేసినట్లా? కాంగ్రెస్ తీరును చూస్తుంటే ముస్లింల కోసమే బిసి రిజర్వేషన్లు తెచ్చినట్లు స్పష్టమవుతోంది. మరి బిసిలకు ఇంతటి ఘోరమైన అన్యాయం జరుగుతుంటే బిసి సంఘాల నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు? పైగా కాంగ్రెస్‌ను సంకనేసుకుని ఢిల్లీకిపోయి ధర్నాల పేరుతో డ్రామాలాడటం ఎంతవరకు కరెక్ట్? కాంగ్రెస్ తీరును, బిసి సంఘాల తీరును బలహీనవర్గాల ప్రజలతోపాటు తెలంగాణ సమాజమంతా గమనిస్తోందన్నారు. సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకుని ఇకనైనా బిసి రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరుతున్నానని అన్నారు.

# ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్న రేవంత్‌రెడ్డి

## మైహోమ్ గ్రూప్‌పైకి బుల్డోజర్లు పంపే దమ్ము ఉందా: కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఏప్రిల్2:** మై హోమ్ గ్రూప్‌పైకి బుల్డోజర్లు పంపే దమ్ము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. మైం హోమ్ గ్రూప్‌నకు బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో (హెచ్‌సీయూ) భూములు అప్పగించారనే ఆరోపణలను ఆమె మిలీనియం జోక్‌గా అభివర్ణించారు. కాంగ్రెస్ నేతలు చేస్తోన్న ఆరోపణలు నిజమే అయితే బుల్డోజర్లు పంపించాలని డిమాండ్ చేశారు.మై హోమ్ గ్రూప్ ఛైర్మన్ బీజేపీతో ఉన్నారని, ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పక్కన కూర్చుంటారని ఆమె అన్నారు. అలాంటి పెద్ద వ్యక్తి మీదకు హైడ్రా బుల్డోజర్లను పంపించాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లు, మూగజీవాల పైకి వెళుతున్న బుల్డోజర్లు పెద్దల మీదకు ఎందుకు వెళ్లడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. 400 ఎకరాల హెచ్‌సీయూ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆమె స్పష్టం చేశారు. ఆ భూముల విషయంలో కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని, న్యాయవాదులు కోర్టులో బలంగా వాదనలు వినిపించారని తెలిపారు. అసెంబ్లీ ఆమోదించిన బీసీ బిల్లును కోల్డ్ స్టోరేజీకి పంపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్క్రీన్ ప్లే రచించిందని కవిత ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకువెళతానని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి, ఢిల్లీలో బిసి సంఘాలు నిర్వహించిన ఆందోళనకు హాజరై అఖిల పక్ష సమావేశాన్ని పక్కదారి పట్టించారని విమర్శించారు. అఖిల పక్ష నాయకులు రిజర్వేషన్ల పెంపుపై నిలదీస్తే కేంద్రం ఏదో ఒకటి చేయాలని, కానీ కేంద్రం ఇరుకున పడకుండా ఉండేందుకు రేవంత్ రెడ్డి పక్కదారి పట్టించారని ఆమె దుయ్యబట్టారు. బిసి సంఘాల ఆందోళనకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఎందుకు హాజరు కాలేదని ఆమె ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దారుణాలపై రాహుల్ గాంధీ పెదవి విప్పడం లేదని మండిపడ్డారు.

# చర్చలకు సిద్ధమే

>> భద్రతా బలగాలు మరింత దూకుడును ప్రదర్శి స్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వంతో చర్చ లకు తాము సిద్ధమే అని సానుకూల వాతా వరణం కల్పిస్తే కాల్పులవిరమణ ప్రకటి స్తామని మావోయిస్టు కేంద్రకమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట పత్రికలకు సంచలన లేఖ విడుదల చేసారు.వాస్తవానికి లేఖ మార్చి 28న విడుదల చేసినా కాస్తా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..

**అభయ్ పేరిట విడుదలైన లేఖ సారాంశం..**

చత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని కేంద్ర ప్రభుత్వం,మావోయిస్టు బేషరతుగా కాల్పులవిరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలని అనే అంశంపై మార్చి 24న హైదరాబాద్ లో శాంతి చర్చల కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది.ఈనాటి పరిస్థితిలో శాంతి చర్చల కమిటీ ఏర్పాటును శాంతి కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడాన్ని మేము స్వాగతిస్తున్నామని శాంతి చర్చల పట్ల మా వైఖరిని తెలియజేస్తున్నామని అన్నారు.

# బీజాపూర్‌లోఎదురుకాల్పులు

## ఇద్దరు జవాన్లకు గాయాలు

**చర్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ ప్రాంతంలో బుధవారం భద్రతా బలగాలకు నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి. గంగులూరు పరిధిలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో నక్సల్ తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎస్టీఎఫ్ కానిస్టేబుల్ సంత్ కుమార్ కొర్మే కుడి చేతికి స్వల్ప గాయమైంది, మరో సైనికుడు గట్టుపల్లి మహేష్ కానిస్టేబుల్ (బస్తర్ ఫైటర్) స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.గాయపడిన ఇద్దరు సైనికులను ప్రాథమిక చికిత్సకోసం దంతెవాడ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం హెలికాప్టర్ ద్వారా రాయ్‌పూర్‌కు తరలించినట్లు సమాచారం.కాగా ఈ సంఘటనను పోలీసు ఉన్నతాధికారులు ధృవీకరించాల్సి ఉంది.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ గైక్వాడ్‌వైభవ్ రఘునాథ్

# అత్యాచార కేసులో ఏడుగురు నిందితులు అరెస్టు

## నిందితులకు 14 రోజుల రిమాండ్..

## అత్యాచార ఘటనపై సిఎం రేవంత్‌రెడ్డి సీరియస్

## వివరాలు వెల్లడించిన ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

**కల్వకుర్తి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండపేటలో ఓ వివాహిత మహిళపై జరిగిన అత్యాచార ఘటనలో 7 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ఆవరణలో డీఎస్పీ వెంకటేశ్వర్లతో కలిసి ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలు వెల్లడించారు. మార్చి నెల 29న ఊర్కొండపేటలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి ఓ మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకొని రాత్రికి జాగరణ చేస్తూ అక్కడే నిద్రించారు. అనంతరం తన దూరపు చుట్టమైన బంధువుతో కలిసి ఆలయానికి 100 మీటర్ల దూరంలోని గుట్ట ప్రాంతానికి బహిర్భుమికి వెళ్లారు. దీన్ని అదునుగా గమనించిన మారుపాకుల ఆంజనేయులు (25), సాధిక్ బాబా (28), వాగ్దులాస్ మణికంట (21), కార్తీక్ (20), మట్ట మహేష్‌గౌడ్ (28), హరీష్‌గౌడ్ (23), మట్ట ఆంజనేయులు గౌడ్ (24) నిందితులు వారిని అక్కడే అడ్డగించి తోడు వెళ్లిన వ్యక్తిని చితకబాది కాళ్లు, చేతులు కట్టేసి అక్కడి నుంచి 60 మీటర్ల దూరంలో గుట్ట ప్రాంతంలోకి తీసుకెళ్లి ఒకరి తర్వాత మరొకరు 7మంది అత్యాచారానికి పాల్పడ్డారు. సంఘటన వివరాలను బయటకు వెల్లడిస్తే నిందితుల యొక్క ఫోటోలు వైరల్ చేస్తామని బెదిరింపులకు గురి చేసినట్లు పోలీస్ విచారణలో బయటపడిందని ఎస్పీ తెలిపారు. మొదటగా ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేసిన బాధితురాలికి పోలీసులు అండగా నిలిచి ఫిర్యాదు సీన్వకరించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. అత్యంత క్రూరంగా పాశవికంగా వ్యవహరించిన నిందితులకు అతి త్వరలో కఠిన శిక్ష అమలయ్యేలా చేస్తామన్నారు. గ్యాంగ్ రేప్ (70), 310 సెక్షన్ల క్రింద నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సీసీ టీవీ ఫుటేజ్‌లను, నిందితులు వాడిన మొబైల్ ఫోన్ డేటా, సంఘటన స్థలం వద్ద వినియోగించిన మందు సీసాలు, నిందితురాలి బట్టలు,అన్ని రకాల ఆధారాలను సేకరించినట్లు తెలిపారు. నిందితులలో ఇద్దరికి మాత్రమే వివాహం జరిగిందని, మిగతా వారికి వివాహాలు కాలేదన్నారు. గతంలోనే అనేక నేరాలకు పాల్పడినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామని, మరిన్ని సాక్ష్యాధారాలను స్వీకరిస్తున్నామని ఎస్పీ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఊర్కొండపేట గ్యాంగ్ రేప్ కేసు ఘటనను ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నారని నిందితులపై కఠినమైన చర్యలు తీసుకునేలా డీజీపీని ఆదేశించారని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీఐలు నాగర్జున, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐలు మాధవరెడ్డి, కృష్ణదేవ, కురుమూర్తి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అటకెక్కిన డబుల్‌బెడ్ ఇళ్ల నిర్మాణం

## పెండింగ్ బిల్లుల కోసం

## అధికారులపై కాంట్రాక్టర్ల ఒత్తిడి

**హైదరాబాద్, ఏపిల్ర్ 2, ప్రభాతవార్త :** డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం అటకెక్కింది. గత ప్రభుత్వం హాయంలో చేపట్టిన లక్షల ఇండ్లు నేటికి పూర్తి కాలేదు. అందుకు పెండింగ్ బిల్లులే కారణం అనే ఆరోపణలు వస్తున్నాయి. 2017 చేపట్టిన ఇండ్లు 8 సంవత్సరాలుగా పూర్తి కాక పోవడంతో కాంట్రాక్టర్లు పోరిపోతున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేయలేని చేసినంత వరకు బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా రేట్లను పెంచితే ఆలోచిస్తామమని కాంట్రాక్టర్లు అంటున్నారు. కానీ కాంట్రాక్టర్ల డిమాండ్ నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని సమాచారం. పనులు ప్రారంభించే సమయంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం రేట్లు పెంచాలని లేదు. దీంతో ఎక్కడి ఇళ్ళు అక్కడే నిలిచిపోయాయి.గత ప్రభుత్వ 2015లో డబుల్ బెడ్‌రూం ఇళ్ళ పథకాన్ని ప్రారంభించింది. జిహెచ్‌ఎంసి పరిధిలో ఇళ్ళు లేని పేదలకు ఈ స్కీమ్ ద్వారా లక్ష ఇళ్ళను నిర్మిస్తామని హామీ ఇచ్చింది. 100 శాతం సబ్సిడితో ఈ ప్రాజెక్టును చేపట్టింది. అనంతరం హైదరాబాద్‌లో ఒక్క ఐడిహెచ్ కాలనీలో ఇళ్ళను విజయవంతంగా పూర్తి చేశారు. తర్వాత చేపట్టిన ఇళ్ళ కోసం రూ.8598.58 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. తర్వాత స్టీల్ రేట్లు పెరగడంతో మరో రూ.500 కోట్లు,డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ కాలనీల్లో విద్యుత్,తాగు నీటి సరఫరా, పాఠశాలలు,అంగన్ వాడీ కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు మరో రూ.616.10తో మొత్తం రూ.9,714.59 కోట్లతో డబుల్ బెడ్ రూం ఇళ్ళను పూర్తి చేయాలని నిర్ణయించారు. జిహెచ్‌ఎంసి పరిధిలో లక్ష ఇండ్లను చేపట్టాలని నిర్ణయించి 108 ప్రాంతాల్లో 97,629 ఇళ్ళకు సంబంధించిన పనులు చేపట్టారు. మరో 2,371 ఇళ్ళ పనులు నేటికి కూడా ప్రారంభం కాలేదు. చేపట్టిన ఇళ్ళలో మురికివాడలను కూల్చివేసి వాటి స్థానంలో (ఇన్‌సిటూ) 39 ప్రాంతాల్లో 8474 ఇళ్ళను నిర్మించారు. 69 ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో 89,155 ఇళ్ళకు సంబంధించిన పనులు చేపట్టారు. వీటిలో ఇప్పటి వరకు 73 ప్రాంతాల్లో 69,633 ఇళ్ళను పూర్తి చేశారు. వీటిని అన్ని సౌకర్యాలతో పూర్తి చేయడంతో పాటు లబ్దిదారులకు 47,027 ఇళ్ళను పంపిణీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మరో 29,996 ఇళ్ళకు సంబంధించిన పనులు నిలిచి పోయాయి. రూ.9,714.59 కోట్లతో చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణాలు చేప్పట్టిన గత ప్రభుత్వం రూ.6,891.10 కోట్లు ఖర్చు చేసింది. కాంట్రాక్టర్ల చేపట్టిన పనులకు చెల్లించాల్సిన బిల్లులు రూ.200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. 27,996 ఇళ్ళకు సంబంధించిన పనులు పూర్తి చేయాలంటే ఎంతలేదన్నా రూ,2,823.49 కోట్లు అవసరమని అధికారులు అంచనా తయారు చేశారు.అంతే కాకుండా దీంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు రూ.49.04 కోట్లు చెల్లించాల్సి ఉంది.

# టన్నెల్ వద్ద సహాయక చర్యలను పరిశీలించిన మంత్రి

## ఎస్ఎల్‌బిసి, టన్నెల్ సంఘటన బాధాకరం

## మరో 15 రోజుల్లో సహాయక చర్యలు పూర్తి

## మృతుల కుటుంబాలకు త్వరలో నష్టపరిహారం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఎస్ఎల్‌బిసి సొరంగంలో ప్రమాదం చోటుచేసుకోవడం అత్యంత బాధాకరమనీ, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు. ఎస్ఎల్‌బిసి సొరంగంలో ప్రమాదం జరిగిన రోజు నుండి (ఫిబ్రవరి 22) నేటి వరకు (ఏప్రిల్ 2) జరుగుతున్న సహాయక చర్యల గురించి ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మంత్రికి వివరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు నిష్ణాతులైన అధికారులు, నాగర్ కర్నూలు జిల్లా యంత్రాంగం, నిర్విరామంగా తమ సేవలను అందిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నామని, సహాయక బృందాలకు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉంచుతూ అత్యంత ఆధునికమైన యంత్రాలతో విపత్కర పరిస్థితులలో సహాయక చర్యలు చేపడుతున్నట్లు, నిరంతరాయంగా వస్తున్న నిమిషానికి పదివేల లీటర్ల ఊట నీటిని అత్యధిక సమర్థంగా పంపుల ద్వారా బయటికి తరలిస్తున్నట్లు, మట్టి తవ్వకాలను సహాయక బృందాల ద్వారా, ఆర్మీ హైడ్రా చెందిన ఎస్కవే టర్ల ద్వారా మట్టి తవ్వకాలు చేపడుతూ కన్వేయర్ బెల్ట్ గుండా బయటికి పంపుతున్నట్లు, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన బృందాలు స్టీల్ను కత్తిరించి లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు, సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆనవాళ్లు తెలుసుకునేందుకు కేరళకు చెందిన కడవర్ డాగ్స్ సేవలను ఉపయోగించుకుంటున్నట్లు వివరించారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంటలోని ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను సందర్శించి, ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయక చర్యలపై ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ( ఎస్ఎల్‌బిసి) టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు 15 రోజుల్లో పూర్తికానున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు ద్వారా నల్గొండ ,ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే కృష్ణానదీ జలాలు మరో రెండున్నర సంవత్సరాలలో అందుబాటులోకి రానున్నాయని మంత్రి వెల్లడించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించిన అనంతరం వారి సూచనల మేరకు టన్నెల్‌లో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయని మరో 105, 110 మీటర్ల మేర త్రవ్వకాలు పూర్తయితే సమస్య ఓ కొలిక్కి వస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 250 మీటర్ల మేర రాళ్లు, మట్టి, బురద, కారణంగా సహాయక చర్యలకు అడ్డంకి ఏర్పడినట్లు తెలిపారు. గడచిన 40 రోజులుగా సుమారుగా 700800 మంది వివిధ సంస్థలకు చెందిన నిపుణులు పగలు రాత్రి అధికారుల పర్యవేక్షణలో పనిచేశారు. ప్రస్తుతం సుమారుగా 550560 మంది అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. టన్నెల్‌లో భారీ డ్రిల్లింగ్ యంత్రానికి ఇనుము, ఇతర వస్తువులు అతుక్కుపోవడం వలన అక్కడ బురద తొలగింపు కష్టసాధ్యంగా, ప్రమాదకరంగా మారింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన సహాయక చర్యలు చేపట్టేవారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ప్రత్యేక పర్యవేక్షణాధికారి శివశంకర్ లోతేటి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉన్నత అధికారులు, తదితరులు. అన్ని వేళలా అందుబాటులో ఉండేలా సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని తెలిపారు. ఎస్ఎల్‌బిసి సొరంగ ప్రమాదంలో రెండు మృతదేహాలు లభ్యం కాగా వారికి మిగలిన వారి కుటుంబాలకు నష్టపరిహారం అందేలా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశామని, ఈ ప్రమాదం నేపథ్యంలో టన్నెల్ తవ్వకం సందర్భంగా భవిష్యత్‌లో ఎటువంటి నష్టాలు వాటిల్లకుండా సంపూర్ణ చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. జలయజ్ఞంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును ఇందిరమ్మ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో పూర్తి చేయనున్నట్లు తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, ఎన్‌డిఆర్ఎఫ్ అధికారి డా. హరీష్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్‌డిఆర్ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, హైడ్రా అధికారి జయప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి, నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాసులు, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, జిఎస్ఐ అధికారులు రాజశేఖర్, కడవర్ డాగ్స్ ప్రతినిధి ప్రభాత్, జెపి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంపై సర్కారు ప్రత్యేక దృష్టి

## టూరిజంతో రూ.15 కోట్ల ఆదాయం,

## మూడు లక్షల మందికి ఉపాధి

## ప్రణాళికలు రూపొందించిన అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తోన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. పర్యాటక రంగంపై కూడా ప్రత్యేక దృష్టి సారించింది.దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించి.. పెట్టుబడులను రాబట్టటమే లక్ష్యంగా కొత్త టూరిజం పాలసీని తీసుకొచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. పర్యాటక రంగానికి మరిన్ని మెరుగులు దిద్దిన ప్రభుత్వం గత డిసెంబర్‌లోనే కొత్త పాలసీని సిద్ధం చేసింది. కాగా.. ఈ కొత్త పాలసీలో కొన్ని సవరణలు చేసిన మంత్రివర్గం.. పర్యాటక రంగం ద్వారా సుమారు రూ.15 వేల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించాలని రేవంత్ ప్రభుత్వం లక్ష్యం పెట్టింది. అంతేకాకుండా.. దాదాపు 3 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని యోచిస్తోంది. పర్యాటకుల్ని ఆకర్షించడంలో దేశంలో తొలి 5 స్థానాల్లో తెలంగాణను నిలపాలని ప్రభుత్వం నిర్ణయించింది. పర్యాటక రంగం నుంచి రాష్ట్ర ఆదాయంలో 10 శాతానికి మించిన ఆదాయం రాబట్టాలని ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను ఖరారు చేసింది. వచ్చే పదేళ్ల పాటు ఇదే పాలసీని అమలు చేసేందుకు పర్యాటక శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. పర్యాటక ప్రాజెక్టులను ప్రారంభించే వారికి పలు రాయితీలతో పాటు, ప్రభుత్వ భూములు కూడా లీజుకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు.. పర్యాటక ప్రాజెక్టులపై పెట్టుబడులు పెట్టే వారికి ఇచ్చే ప్రోత్సాహకాలు, రాయితీలు ఐదేళ్ల వరకు అమల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలిపింది. రాయితీ పొందే కొత్త టూరిజం ప్రాజెక్టుల్లో అడ్వెంచర్ టూరిజం, కారవాన్ పార్క్ ప్రాజెక్టులు, పర్యాటక కారవాన్లు, హౌస్ బోట్లు, తదితరమైన అంశాలున్నాయి. మరోవైపు.రాష్ట్రంలో 27 ప్రత్యేక పర్యాటప్రాంతాలను ప్రభుత్వం గుర్తించింది. ఇందులో తొమ్మిదింటినీ యుద్ధప్రాతి పదికన అభివృద్ధి చేసేందుకు కార్యాచరణను కూడా రూపొందించింది. వికారాబాద్, సోమశిల, కాళేశ్వరం, నాగార్జున సాగర్, భద్రాచలం, వరంగల్, ట్రైబల్ సర్క్యూట్ల ఇందులో జోడేఘాట్, ఉట్నూరు, ఉషేగావ్, కేస్లాగూడ, వన్యప్రాణుల అభయారణ్యం, జలపాతాలు, ఎకో టూరిజం, చార్మినార్‌లో లాడ్‌బజార్, మక్కామసీదు, చౌమొహల్లా ప్యాలెస్, సాలార్జంగ్ మ్యూజియం, నిజాం మ్యూజియం ప్రత్యేక పర్యాటక ప్రాంతాలుగా ఇప్పటికే గుర్తింపు పొందాయి. అయితే.. పర్యాటక పాలసీ కోసం తెలంగాణ టూరిజం ఓ పోర్టల్‌ను రూపొందించనుంది.ఈ పోర్టల్‌లో తెలంగాణ చరిత్రకు సంబంధించిన అంశాలతో పాటుగా, పర్యాటక రంగంలో కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు డిజిటల్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్‌లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు.


# రికార్డు స్థాయిలో పెరుగుతున్న విద్యుత్

## అప్రమత్తంగా ఉండాలి

## ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సుల్తానియా

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పెరుగుతోందని ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. ఈ యాసంగి పంటల సీజన్‌లో విద్యుత్ వినియోగం 17162 మెగా వాట్లకు చేరిందన్నారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ డిమాండ్ ఇంతగా పెరిగినా ఎలాంటి సమస్యలు లేకుండా సరఫరా చేసినట్లు చెప్పారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో డిమాండ్ తగ్గు ముఖం పడుతుండటంతో, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ డిమాండ్ తగ్గుతోందన్నారు. అయితే వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో అర్బన్ ఏరియాల్లో డిమాండ్ క్రమంగా పెరుగుతున్నదని వివరించారు. గత వేసవితో పోల్చుకుంటే ఈ వేసవిలో గరిష్ట ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే సూచనలున్నాయనే అంచనాలు వున్నాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెల, వచ్చే మే నెలల్లో గ్రేటర్ హైదరాబాద్‌తో సహ విద్యుత్ డిమాండ్ భారీ స్థాయిలో పెరిగే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. గతేడాది గ్రేటర్ హైదరాబాద్ లో గరిష్ట విద్యుత్ డిమాండ్ 4352 మెగా వాట్లుగా నమోదు కాగా, ఈ ఏడాది 5000 మెగా వాట్లకు మించి నమోదయ్యే అవకాశమున్నదని తెలిపారు. డిమాండ్ ఎంతగా పెరిగినా దానికి తగ్గట్టు సరఫరా అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో వరుసగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో చేరిన పాక్ అధ్యక్షుడు జర్దారీ



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 2:** పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ ఆలి జర్దారి ఆరోగ్యం క్షీణించింది. కరాచీలోని ప్రైవేటు ఆసుపత్రిలో ఆయన్ను చేర్పించారు. కరాచికి సుమారు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న నవాబ్‌షానుంచి జర్దారీని ఆసుపత్రికి తరలించారు. రెండురోజుల క్రితమే ఆయన ఆసుపత్రిలో చేరినట్లు అక్కడి స్థానికులు చెపుతున్నారు. జర్దారి వయసు ప్రస్తుతం 69 ఏళ్లు, జ్వరం, ఇన్‌ఫెక్షన్‌నుంచి ఆయన బాధపడుతున్నారు. సోమవారం అర్ధరాత్రి ఆయన్ను ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ పీపుల్స్‌పార్టీ నాయకుడు అయిన జర్దారికి ప్రస్తుతం వైద్యపరీక్షలుచేస్తున్నారు. అలాగే ఆసుపత్రి వద్ద భద్రతను కూడా పెంచారు. ఆదివారం నవాబ్‌షాలో ఉన్న జర్దారి హౌస్‌లో ఆయన ఈద్‌ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆసిఫ్ ఆలీ జర్దారి ఆరోగ్యం ఇటీవల ఆందోళనకరంగా మారింది. 2024లో ఆయన ఒక విమానం దిగబోతూ కిందపడిపోయారు. ఆ సమయంలో ఆయన పాదానికి ఫ్రాక్చర్ అయింది. దానివల్ల ఆయన చైనా పర్యటనను కూడా రద్దుచేసుకోవాల్సి వచ్చింది.

# రేణుకకు విప్లవ జోహార్లు

## అంత్యక్రియలకు పెద్దసంఖ్యలో తరలివచ్చిన సానుభూతిపరులు

**భువనగిరి, ప్రభాతవార్త :** ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పోలీసుదాడుల్లో దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ నాయకురాలు గుమ్మడివెల్లి రేణుక అలియాస్ భాను, మిడ్కో, దమయంతి, చెయితె, సరస్వతి అమరులయ్యారు. ఆమె స్వస్థలం జనగామ జిల్లా దేవరప్పుల మండలం కడవెండి గ్రామం. వృత్తిరీత్యా ఆమె తండ్రి ఉపాధ్యాయ వృత్తి చేపట్టినప్పటికీ యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో స్థిరపడ్డాడు. ఆమె ఓనమాలు కడవెండిలో నేర్చుకుని ప్రాథ మిక విద్యను మోత్కూరులో పూర్తి చేసింది. తదనంతరం ఉన్నత విద్యను జనగామ, తదితర ప్రాంతంలో కొనసాగించింది. ఉన్నత విద్యకోసం సొంత ప్రాంతాన్ని వీడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి వెళ్లింది. అక్కడ ఆమె ఒక విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రాన్ని అభ్యసిస్తూనే నక్సల్స్ ఉద్యమాలకు ఆకర్షి తులైంది. నక్సల్స్ సిద్ధాంతాలకు ఆకర్షితురాలైన రేణుక ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. నక్సల్స్ ఉద్యమంలో చేరిన రేణుక ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ అక్కడి ఆదివాసీ ప్రజానీకం అణగదొక్కపడుతున్న వైనంపై తమ రచనల, కథల ద్వారా చైతన్యం చేసే పనిలో నిమగ్నమయ్యారు. నక్సల్స్ దళాల్లో పనిచేస్తున్న సందర్భంలో మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి అలియాస్ మహేష్‌ను వివాహం చేసుకుంది. పెండ్లి చేసుకున్న రెండు సంవత్సరాల్లోనే పోలీసులు జరిగిన ఎన్‌కౌంటర్‌లో భర్త సంతోష్‌రెడ్డి అమరుడయ్యాడు. అయినప్పటికి రేణుక నమ్మిన సిద్ధాంతం కోసం జనజీవన స్రవంతిలో కలవకుండా విప్లవ బాటలోనే పయనించారు. ఆదివాసీలకు రాజ్యాంగం ప్రకారం దక్కాల్సిన హక్కుల కోసం తమ రచనల ద్వారా అక్కడి ప్రజల్లో చైతన్యం నింపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ పేరిట జరిగిన పోలీసుల దాడుల్లో గత నాలుగు రోజుల క్రితం రేణుక నేలకొరిగారు. బాల్యదశలో కడవెండిని విడిచిపెట్టిన రేణుక తిరిగి విగతజీవిగానే పురిటిగడ్డకు మంగళవారం తెల్లవారుజామున చేరింది. చివరిసారిగా విప్లవ జోహార్ల నడుమ కడవెండి గ్రామానికి సమీపంలో గల బిక్కేరు వాగులో అంత్యక్రియలు నిర్వహించారు.

# బూటకపు ఎన్‌కౌంటర్లు మానుకోవాలి

## కామ్రేడ్ రేణుక, సుధీర్‌లను పట్టుకుని హతమార్చారు

## దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్

**చర్ల, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌లో భాగంగా దండకారణ్యంలోని ఆదివాసీలపై ముప్పేట దాడి చేస్తున్నారని అమాయక ప్రజలను ఎన్‌కౌంటర్ చేసి ఎదురు కాల్పుల్లో హతమైనట్లు ప్రచారం చేస్తున్నారని జనవరి 25న కామ్రేడ్ సుధీర్‌ను, మార్చి 31న కామ్రేడ్ రేణుక నిరాయుధులుగా చేసి హత్య చేశారని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. దండెవాత, బీజాపూర్ జిల్లా సరిహద్దులోని ఇంద్రావతి నడిఒడ్డున మార్చి 31న జరిగిన ఎన్‌కౌంటర్‌లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రేణుక అలియాస్ భాను, అలియాస్ చైతే ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని పోలీసు ఉన్నతాధికారులు విడుదల చేసిన ప్రకటన అవాస్తవమని, నిజానికి రేణుక అనారోగ్య కారణంగా బైరంఘడ్ పోలీసుస్టేషన్ పరిధిలోని బెల్నాడ్ గ్రామంలో ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న విషయాన్ని తెలుసుకున్న భద్రతా బలగాలు తెల్లవారుజామున 4 గంటలకు చైతీ ఉన్న నివాసాన్ని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారని, ఆమెను తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన ఇంటెలిజెన్స్ వర్గాలు 3 గంటల పాటు విచారించి మరుసటి రోజు ఉదయం ఇంద్రావతినది ఒడ్డుకు తీసుకుని వెళ్ళి దారుణంగా హతమార్చి ఎన్‌కౌంటర్ అనే కట్టుకథ అల్లి అక్కడ ఇన్‌సాస్‌రైఫిల్, మందుగుండి సామాగ్రి, ఇతర వస్తువులను పెట్టి ఎన్‌కౌంటర్ కథ అల్లారని అన్నారు. కామ్రేడ్ గుమ్మడివెళ్ళి రేణుక జనగామ జిల్లా దేవరప్పుల మండలం కడివెండి గ్రామం కాగా ... ఎల్ఎల్‌బీ పూర్తి చేసి తిరుపతిలో న్యాయవాది వృత్తిని సైతం చేపట్టి ఉద్యమం పట్ల ఆకర్షితురాలై పార్టీలో చేరారన్నారు.

దాదాపు 35 యేండ్ల విప్లవోద్యమంలో పలు క్రియాశీలక పాత్రలు పోషించి పార్టీకు వెన్నుదన్నుగా ఉంటూ పీడిత ప్రజల కోసం పోరాడిన వీరవనిత అని కొనియాడారు. తాను కలలు కన్న సమాజ స్థాప నకు కట్టుపడి పనిచేసిన ఆమెకు విప్లవజోహార్లు అర్పిస్తున్నామని అన్నారు.

# మైనార్టీల హక్కులను హరించేందుకే ఈ బిల్లు

## వక్ఫ్ సవరణబిల్లుపై కాంగ్రెస్ ఎంపి గౌరవ్‌గగోయ్ ధ్వజం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్‌సవరణ బిల్లుపై కాంగ్రెస్ లోక్‌సభ పక్ష ఉపనేత గౌరవ్‌గగోయ్ ఎన్డీయే సర్కారు ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణితో వెళుతోందని మండిపడ్డారు. మైనార్టీలను అవమానించడానికి, వారి హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తోందని, రాజ్యాంగాన్ని నీరుగార్చి మైనార్టీలను కించపరిచి వారి హక్కులు తొలగించడానికే ఈ బిల్లుప్రవేశపెడుతోందని ధ్వజమెత్తారు. రాజ్యాంగంపై దాడిచేస్తోందన్నారు. నిస్తేజపరుచు, అవమానించు, విభజించు, హక్కులు హరించు అన్న చందంగా ఎన్డీయే సర్కారు వ్యవహరిస్తోందని వక్ఫ్‌బిల్లు సవరణలు అందుకే తెచ్చిందని గగోయ్‌మండిపడ్డారు. ఒక్క వర్గంపై దృష్టిపెట్టిన ఎన్డీయే సర్కారు రానున్న కాలంలో ఇతర మైనార్టీల భూములు కూడా లక్ష్యంగాచేసుకుంటారని అన్నారు. ఐదేళ్లుగా మతవిశ్వాసాలతో ఆడుకుంటున్నదని, ఇక వ్యక్తులకు మతపరమైన ధృవీకరణ పత్రాలు జారీచేసే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకోవడం బాధాకరం అని ఆయన అన్నారు. ముస్లిం మతాన్ని ఆచరించే వ్యక్తులు ఎవరు అని అర్హత నిర్ణయించే అధికారం ప్రభుత్వం తీసుకోవడం విచారకరమన్నారు. ఇతర మతాలప్రజలకు కూడా వారు ఇదే నియమం వర్తింపచేస్తారా అని ప్రశ్నించారు. కేవలంముస్లింలపైనే ఎందుకు ఈ హుకుం జారీచేస్తున్నారన్నారు. ఈబిల్లుపై గత ప్రభుత్వాలను విమర్శిస్తూ మంత్రి తప్పుదారి పట్టించేప్రకటనలు చేస్తున్నారని గగోయ్ ఆరోపించారు. 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ నాలుగు సమావేశాల్లో దేనిలోనూ మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ బిల్లుపై ప్రస్తావన చేయలేదనిసవరణల వెనుక ఉన్న ఆవశ్యకతను ప్రశ్నిస్తున్నారని కూడా ఆయన చెప్పారు. ఈబిల్లు పరిపాలనా మార్పులకోసం కాదని,మైనార్టీలకు రాజ్యాంగరక్షణను బలహీనపరిచే ఉద్దేశ్యపూర్వక ప్రయత్న మన్నారు.

ఇది సంస్కరణల గురించి కాదని, ఎన్నికల ప్రక్రియను మార్చేం దుకు సమాజంలో విభజనలు తెచ్చేందుకు చేసే ప్రయత్నమని గౌరవ్‌గగోయ్ అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లింలు బహిరంగనరపదేశాల్లో ఈద్‌ప్రార్థనలు చేయడానికి అనుమతించ బడలేదని ఆరోపిస్తూ బిజెపి వక్ఫ్‌బిల్లును రాజకీయ ముసుగుగా ఉపయోగిస్తోందన్నారు. జెపిసిపైనా గగోయ్ విమర్శలుచేసారు.



బిజెపి ఎంపి నేతృత్వంలోని కమిటీ ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలు ఎప్పుడూ పట్టించు కోలేదన్నారు. ఆరునెలలపాటుజరిగిన సమావేశాల్లో 66 ప్రతిపాదిత మార్పులుచర్చించారని, వాటిలో 44 ప్రతిపక్షాలు సూచించినవేనని, అవిపూర్తిగా తిరస్కరిం చారన్నారు. అయితే బిజెపి మిత్రపక్షాలనుంచి 23 వచ్చాయని, వాటిలో 14 ఫిబ్రవరిలోప్రభుత్వం ఆమోదించిందన్నారు. బిల్లుపై చర్చించేందుకు అనుమతించిన చాలామందికివక్ఫ్‌బోర్డులతోప్రత్యక్ష సంబంధం లేదన్నారు. ప్రతిపక్ష ఎంపిలు తమ అసమ్మతిని రికార్డులనుంచి మినహాయిస్తే నిరసనలు తెలిఆరు. జెపిసి ఈవిధంగా పనిచేయడం తానెప్పుడూ చూడలేదని గగోయ్ అన్నారు. వక్ఫ్ బిల్లుల సవరణ ప్రక్రియ అన్యాయమని, పారదర్శకత లేదని గగోయ్ పేర్కొన్నారు.


Form No. IV
(See sub-rule (2A) of rule 5)

**SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB-RULE (2A) OF RULE 5 OF THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES,1993**
**BEFORE DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD-II**
1st FLOOR, Triveni Complex, Hyderabad 500001
**Case No: O.A No. 53 OF 2025**
**M/s. IndusInd Bank Limited**
**Vs.**
**Smt. Puvvala Suman and Others**

To,
1. **Smt Puvvala Suman** W/o. Late Puvvala Prasen Kumar, Age: Major, R/o. H. No. 86, Near Apollo Hospital, Jubilee Hills, Shaikept, Hyderabad 500 033
2. **Ms. Sravya Pasen Puvala** D/o. Late Puvvala Prasen Kumar, Age: Major. R/o. H. No. 86, Near Apollo Hospital, Jubilee Hills, Shalkept, Hyderabad 500 033
3. **Smt. Shilpa Banda**, D/o. Sri Pandu Ranga Rao Banda Age : Major, H. No. 1-2-606/80/77, Lower Tank Band, Bhima Nagar, Indira Park, Hyderabad 500 080 .....**DEFENDANTS**

Whereas, OA No.53/2025 was listed before Hon'ble Registrar **on17-03-2025**.

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 2,52,24,750.90 (Rupees Two Crores Fifty Two Lakhs Twenty Four Thousand Seven Hundred and Fifty and Ninety paisa only).**

In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Hon'ble Debts Recovery Tribunal -II, Hyderabad on **29-04-2025** at 10.30A.M failing which the application shall be heard and decided in your absence.

Give under my hand and seal of the Tribunal on this the **19th day of March 2025**.

**By order of the Tribunal**
**Registrar Debts Recovery Tribunal-II, Hyderabad**

వార్త

జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో. లేకుంటే నీవు వృథా చేసినట్టి కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.

-నెపోలియన్

# ఎండ ప్రచండం

దేశంలో ఎక్కడ చూసినా సాధారణ స్థాయి కన్నా అధికంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదై ఎండలు ప్రచండరూపం దాలుస్తున్నాయి. ఏప్రిల్ నెల మొదలు జూన్ నెలాఖరు వరకూ దాదాపు మూడు నెలలపాటు ఎండ వేడిమి ఎక్కువ ఉండే అవకాశం ఉంటుందని వాతావరణశాఖ ముందే హెచ్చరించింది. ఏప్రిల్ నుంచి ఉత్తర,ఈశాన్య భారతదేశంలోనే కాకసెంట్రల్ ఇండియా వాయవ్య భారతదేశంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని కేంద్ర వాతా వరణశాఖ చీఫ్ మృత్యుంజయ మహాపాత్ర హెచ్చరిస్తున్నారు. సాధారణంగా భారతదేశంలో వేసవి సీజన్‌లో నాలుగు నుంచి ఏడువరకు హీట్‌వేవ్ డేస్ నమోదవడం సామాన్యం. వాయవ్య ప్రాంతంలోనూ హీట్ వేవ్ అధిక స్థాయిలో ఉండబోతోంది. ప్రధానంగా తెలుగురాష్ట్రాల్లో ఎండల పరిస్థితి గతంలో ఎన్నడూ లేనట్టుగా తయారైంది. తేమ శాతంలో మార్పులు కారణంగా జనం కొలిమిలో ఉన్నట్లుగా ఉంటుంది. రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తెలంగాణలలో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఇలాంటి వాతావరణ పరిస్థితులు కారణంగా విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉంది. గత యేడాది మే 30వ తేదీన దేశవ్యాప్తంగా 250 గిగావాట్ల విద్యుత్ వినియోగం జరిగినట్లు కేంద్ర విద్యుత్‌శాఖ నమోదు వివరాలు చూస్తే తెలుస్తుంది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఈ యేడాది ఇంత వరకు 10 గిగావాట్ విద్యుత్ వినియోగం సూచిస్తోంది. ఇప్పటికే గత రెండునెలల ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఎండలు వడగాల్పులకు దేశంలో అనేక ప్రాంతాలు అట్టుడికిపోతున్నాయి. రానున్న మూడునెలల్లో ఎండ తీవ్రత గతాన్నిమించి ఉంటాయని భారత వాతావరణశాఖ హెచ్చరిస్తోందంటేనే జనంలో గుబులు బయలుదేరింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకూ పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణానికి మించి నమోదుకానున్నాయి. ఈ మూడు నెలల వేసవి సీజన్ బులెటిన్‌ను సోమవారం నాడు వాతావరణశాఖ విడుదల చేసింది. దక్షిణాది రాష్ట్రాలలో వడగాల్పులు ప్రభావంఎక్కువగా ఉంటుంది. ఉత్తరాదికన్నా దక్షిణాదిలో సగటు కంటే ఎక్కువ వడగాల్పులు వీచే అవకాశ ముంటుంది. ఈ యేడాది మూడు నెలల సీజన్‌లో ఐదు నుంచి ఎనిమిది రోజులు గాడ్పులు వీస్తాయని వాతా వరణశాఖ హెచ్చరిక. ఏప్రిల్ నెలలో దేశంలో 39.2మి.మీ వర్షపాతం నమోదు కావాలి. కానీ గడచిన రెండునెలల కాలంలో దేశంలోని అనేక ప్రాం తాలలో వర్షపు చినుకుపడలేదు. దాంతో నేల పొడిగా మారింది. ఆ కారణం చేతనే ఎండలు, వడగాల్పులు పెరిగాయని వాతావరణ నిపుణులు అంచనా లిస్తున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి హీట్ వేవ్ కోర్ జూన్‌లో 10, అంతకంటే ఎక్కువ రోజులు వడగాల్పులు వీచే అవకాశం ఉంది. మార్చిలోనే చాలా చోట్ల40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న మూడు నెలల కాలంలో 45డిగ్రీల దాకా, అక్కడక్కడ మరింత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఆ రోజుల్లో ఎండలు వడగాల్పుల ప్రభావం నుంచి తట్టుకునేలా కేంద్ర, రాష్ట్రవిప త్తుల నిర్వహణ సంస్థలు వేసవి ఉపశ మన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని తాజా బులెటిన్‌లో కోరింది. వృద్ధులు, చిన్నపిల్లల విషయంలో బాలింతలు, ఆరోగ్యపర సమస్యలను ఎదుర్కొనే వారు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు వడగాల్పుల సమాచారాన్ని అందించడం, నగర ప్రాంతాల్లో అర్బన్ హీట్ ఐలండ్స్‌ను గుర్తించి చలవ కేంద్రాలను ఏర్పాటు చేయమని వాతావరణశాఖ ఆయా ప్రభుత్వాలకు సూచించింది. ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో వేసవిలో పాటించాల్సిన జాగ్రత్తలను రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ విస్తృతస్థాయిలో ప్రచారానికిదింపుతోంది. గత వారం, పది రోజులుగా తెలుగు రాష్ట్రాలలో గాలిలో తేమ శాతంపడిపోయి, తీవ్రవేడిమితో జనం ఆపసోపాలు పడుతున్నారు. తేమశాతం పెరగడానికి కారణం భూతాపమేనని, చెట్ల సంఖ్య తగ్గిపోవడం, కాలుష్యం బాగా పెరిగిపో వడం నీటివనరులు ఎండిపోవడమే దీనికంతకూ ప్రధాన కారణంగా శాస్త్రజ్ఞుల విశ్లేషణ. మొన్నోరోజున ఆదిలాబాద్ పగటిపూట ఉష్ణోగ్రత 41.8 డిగ్రీలుగా నమోదయింది. సాధారణం కన్నా 2.9డిగ్రీల సెల్సియస్ పెరిగింది. మరి కొంతమేరకు ఎండలు, వడగాల్పుల సమయంలో బయట ప్రాంతాల్లో ప్రత్యేక పనులున్నా వాటిని వాయిదా వేసు కుని వీలైనంతవరకు ఇంట్లోనే కాలక్షేపం చేయాలని వారి ప్రధాన సూచనగా ఉంది. వేడి నుంచి ఉపశమనం కలిగించే ఫ్యాన్లు, కూలర్లు, ఎసిలు వాడుకోవడం అవసరం ఉంది. దాహం ఉన్నా లేకున్నా మంచినీరు బాగా తాగాలని, రాత్రివేళ చన్నీటితోనే స్నానం చేయాలి. ఉప్పు కలి పిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్‌ఎస్ ద్రావణాలను తరుచు సేవించాలి. కళ్లద్దాలు పెట్టుకోవడం శ్రేష్టం. ఎండలో ఒకవేళ బయటకు వెళ్లాల్సివస్తే చాలా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఇలాంటి సూచనలతో కూడిన కరపత్రా లను పబ్లిక్ కేంద్రాలలో ఉంచడమే కాకుండా వైద్యసేవల్ని అందుబాటులో ఉంచాలి. ఇలాంటి సూచనలతోపాటు వైద్యసేవా కేంద్రాలను సిద్ధం చేయాల్సి ఉంది. రాష్ట్రాల వారీ వర్షపాతం గతంలోని సాధారణం కన్నా తక్కువఉంటుంది. కనుక నీటిఎద్దడి ఏర్పడే అవకాశాలు కూడాఉన్నాయి. నీటి వనరుల నిర్వహణలో ఏమాత్రం లోపంఉన్నా వేసవివ్యాధుల తీవ్రత ఉంటుంది. వీటన్నిటి నుంచి ప్రజల్ని కాపాడేందుకు యుద్ధప్రాతిపదిక మీదచర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు చేపట్టాలి.

మన వైఖరి సవరించుకోవడం ద్వారా జీవితాన్ని మెరుగుపర్చుకోవచ్చు.



స్వామి వివేకానంద

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం ఈ నాలుగు వెనక్కిరావు.



ప్లినీ

# ప్రజావాక్కు



### పాలకులు వాస్తవాన్ని గుర్తిస్తారా?

అన్ని ఫ్రీఫ్రీ అంటూ ఓట్లకోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులుఅనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీఅప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారు. ఆయా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని చూసి అప్పులు చేసే విధానం రావాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టిపెట్టాలి. భావితరాలగురించి ఆలోచించాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని ఈ మధ్యనే విజయవాడలో నిర్వహించిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యనాయుడుగారు అన్న ఈ మాటలు ఎంతో స్ఫూర్తినిచ్చి ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులుఈవాస్తవాన్ని గుర్తించాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### పాఠ్యాంశాల బోధనలో వ్యత్యాసం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య 49శాతం ఉండగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో చేరుతున్న విద్యార్థులసంఖ్య 51శాతం ఉండడం ప్రమాదసూచిక. విద్య, వైద్యం, విద్యుత్తురోడ్డు, రవాణా, త్రాగునీరు నిర్వహించడం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల బాధ్యత. నిజానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గల కారణం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు నివసించడానికి ఇష్టపడకపోవడం. రెండవ కారణం ప్రైవేటు పాఠశాలల్లో కళాశాలలో పాఠ్యాంశాలకు ప్రభుత్వ పాఠశాల ల్లో కళాశాలలోపాఠ్యాంశాలకు చాలా బేధం ఉన్నది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### వ్యాయామంతో ఆరోగ్యం

ఆహారమే నిజమైన ఔషధం అని వైద్య శాస్త్ర పితామహుడు హిపోక్రేట్స్ చెప్పారు. వైద్యులు ఈ విషయాన్ని చెప్పకుండా రోగాలకు మందులురాస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. మంచి ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, విశ్రాంతి తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని ప్రజలు గుర్తించాలి.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

### బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేయాలి

కార్పొరేట్ హాస్పిటల్స్‌లో అత్యవసర వైద్యం కోసం చేరిన రోగులకు ఆపరేషన్ పడినప్పుడు ఫలానా గ్రూప్‌కు సంబంధించిన బ్లడ్ తీసుకురమ్మని రోగులవెంట వచ్చినవారిని తొందరచేస్తారు. ఏదో ప్రాంతం నుంచి హైదరాబాద్ వచ్చిన వారు లేదా ఇక్కడే నివసిస్తున్న వారు అర్జెంటుగా ఎక్కడికి వెళ్ళి తేవాలి. లేదా అదే బ్లడ్ గ్రూప్ ఉన్న మనుషులను సిద్ధం చేసిపెట్టుకోవాలి. అడిగినంత డబ్బు కట్టినప్పుడు అన్నీ అక్కడే సమకూర్చాలి. అంతేకాని రోగుల బంధువులో, మిత్రులో, లేదా తెలిసిన వారో ఎక్కడికో ఉరుకుల పరుగుల మీద వెళ్లి తీసుకురావడం మిక్కిలి శ్రమతో కూడిన పని. అందుచేత ప్రతీ కార్పొరేట్ హాస్పిటల్ లోనూ బ్లడ్‌బ్యాంకులను ఏర్పాటు చేయాలి. రోగులను ఇబ్బంది పాలు చేయడం సమ్మతం కాదు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఏర్పాటుకుహాస్పిటల్స్ మేనేజ్‌మెంటువారికి ఆదేశపూర్వక సలహా ఇవ్వాలి. కేంద్రప్రభుత్వం కూడా ఈవిషయంలోశ్రద్ధ వహించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### బంగ్లా, భారత్ మధ్య సయోధ్య

బంగ్లా మధ్యంతర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ యూనిస్ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక అయినవాడు కాదు అని గుర్తుంచుకోవాలి. ఆయన భారత్ నన్ను పట్టించుకోవడం లేదు అని చైనా పర్యటనలో వాపోవడం విడ్డూరం. పైగా చైనా కి వెళ్లి భారత ఈశాన్య ప్రాంతానికి సముద్ర తీరం లేదని కావున చైనా ఈ అవకాశాన్ని వినియోగించుకొని ముందుకు వెళ్లాలి. ఇలాంటి వంకర మాటలు మాట్లాడి తనపాడుబుద్ధిని బయట పెట్టుకున్నాడు. కాని భారత్‌తో ఉన్న జల సంబంధాన్ని, సాంస్కృతిక సంబంధాన్ని యూనిస్ మరిచిపోతున్నాడు. ఒకవేళ గంగా నది జలాలు ఆపేసిన లేదా కుషియారా నది జలలపైన భారత్ ఆపీతే ఆ దేశానికి గుండెకాయ వంటి రహీంపూర్ కాలువ ఎండిపోతుందని, వ్యవసాయరంగం కుదేలు అవుతుందని యూనిస్ మరిచిపోతున్నాడు.

-భారత అవినాష్, జనగామ

### కల్తీని అరికట్టాలి

ఆహారభద్రతా నిబంధనలను పాటించని కల్తీరాయుళ్లను చైనా, బంగ్లాదేశ్‌లు మరణశిక్ష విధిస్తున్నాయి. స్పెయిన్, ఫ్రాన్స్, బ్రెజిల్, అమెరికా వంటివి నిరంతర తనిఖీలతో జనారోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. వారి స్ఫూర్తితో దేశీయంగాను కల్తీరాయుళ్లపై ఉక్కుపాదం మోపి కల్తీని అరికట్టాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నైపుణ్య విద్యకు ప్రాధాన్యత పెరగాలి

భాష,సంస్కృతి వివిధ నేపథ్యాల వలన అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారినివయసు,తరగతి వారీ విద్యాసామర్థ్యాలు గడించేలా పాఠశాల యాజమాన్యాలు వ్యూహారచన చేసుకోవడం,ప్రాథమిక పాఠశాలల్లో బహుళ తరగతి, పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో సమకూర్చుకోవడం, పిల్లల హాజరు తగ్గుదల, విద్యార్థుల సామర్థ్యాలను బేరీజు వేయకుండా సిలబస్ ఆధారిత బోధనవైపే దృష్టిపెట్టడం, సాంప్రదాయ బోధనా విధానాలకు స్వస్తిపలికి అనుభవాత్మక స్టెమ్ ఆధారిత విద్యద్వారా టీచింగ్ లెర్నింగ్ ప్రక్రియ లో పిల్లల భాగస్వామ్యాన్ని బలపరచడం ప్రధానాంశాలుగా గుర్తించినప్పుడే నూతన విద్యావిధాన స్ఫూర్తిని కాపాడగలం. నాణ్యమైన విద్యకు నగిషీ పెట్టగలం. తద్వారా ఉన్నత విద్యాస్థాయిలో అనగా 9,10 తరగతుల్లో ఎదురవుతున్న 12.6 శాతం డ్రాప్ అవుట్‌ని తగ్గించగలం.



మల్లాడి శ్రీనగేష్

నూతన విద్యా విధానం 2020 దేశ విద్యావ్యవస్థలో ఓ విప్లవాత్మక మార్పును తీసుకురావాలని తద్వారా విద్యార్థుల పూర్తిస్థాయి ప్రతిభా పాటవాలను వెలికి తీసి సంపూర్ణమూర్తిమత్వంతో వికసించేలా తీర్చిదిద్దాలని, బహుళరంగ, పరిశోధనాత్మక విద్యా ప్రాధ్యానతను పెంపొందించాలనేది నూతన విద్యా విధాన ప్రధాన భూమికగా చెప్పవచ్చు. 34 సంవత్సరాల తర్వాత అనగా 1986 విద్యావిధాన రూపకల్పనను స్ఫూర్తిగా పరిగణించి 21వశతాబ్దపు నైపుణ్యాల పరిగణలోనికి తీసుకొని ఓ విప్లవాత్మక విద్యావిధానాన్ని రూపొందించి భారతదేశంలో ప్రతి ఒక్కరికి ఆర్థిక, సామజిక, వర్గ, మత, కుల లింగ లేదా దైవాంగులనే వివక్ష లేకుండా అందరికీ పరిపూర్ణమైన సమగ్రాభివృద్ధి దిశగా అనుభవాత్మక వృత్తిపరమైన విద్యా లక్ష్యాలను కూడా అనుసంధానం చేయడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ దిశగా దేశ యువతను సత్ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి తద్వారా దేశప్రగతిని ఇనుమడింప చేయడానికి నూతన విద్యావిధానం 2020 రూపొందిందని నిపుణులు వక్కాణిస్తూనే వున్నారు. సాంకేతిక పోటీ ప్రపంచంలో యువత చేపట్టాల్సిన ఉద్యోగ వ్యాపారరంగాల నిడివిని అధ్యయనం చేసి తదనుగుణమైన విద్య వృత్తిపరమైన నైపుణ్యాల కల్పనలను పరిగణనలోనికి తీసుకొని విద్యార్థి దశ నుండి ఆయా కీలకాంశాలను కరికులంతో అనుసంధానం చేసి పాఠశాల ఉన్నత విద్యాస్థాయి ప్రమాణాలను మెరుగుపరచడం తద్వారా చదువును మరింత నిర్మాణాత్మకమైన దిశలో కొనసాగించడానికి నూతన విద్యావిధానం ఓ సమగ్ర రీతిన విద్యాప్రణాళికలు రచించేలా పూర్తివెసులుబాటు కల్పించింది. ఈ దిశగా విద్యార్థులను ప్రాథమిక ఉన్నత విద్యలో తీర్చిదిద్దినట్లయితే భవిష్యత్తరాల్లో కొత్త తరాల ఉద్యోగరంగాల్లో ప్రతివిద్యార్థి రాణించడానికి వెసులుబాటు కల్పించడం ఈవిద్యా విధాన ప్రధాన భూమికగా అవగతమౌతోంది. అనగా 1964లో కొఠారి కమిషన్, 1952 సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్ , 1986, 2019 విద్యావిధాన ప్రతిపాదనలు నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ సర్వీస్ సిఫార్సులు కూడా ఈ నూతన విద్యావిధాన రూపకల్పనలో పరిగణనలోనికి తీసుకున్నట్టు అవగతమౌతోంది. దీనికితోడు నైపుణ్యాధారిత విద్యను ప్రోత్సహించడం తద్వారా విద్యాహక్కు చట్టం 2009లో పొందుపరచిన బడుగుబలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోనికి తీసుకురావడానికి మౌలిక వసతుల కల్పన,ఉపాధ్యాయుల వృత్తినైపుణ్యాల పెంపు కులవర్గ భాష, ప్రాంత, లింగ వివక్షలేని సమ్మిళిత అందరికీ సమాన విద్యను అందించడం అనే ప్రాథమిక సూత్రాన్ని దృష్టిలో ఉంచుకొని చదువుకే తొలితరమైన కుటుంబ విద్యార్థులకు పటిష్టమైన పునాది ఏర్పరచడానికి పూర్వప్రాథమిక విద్యను అందించడం, కరికులంలో స్థానికతను జోడించడం వంటి మూలసూత్రాలునూ తన విద్యావిధానానికి వెన్నెముకలుగా చెప్పవచ్చు. ఈ విద్యా విధానం విద్యార్థులను సాధికారత దిశగా ప్రోత్సహించడమేకాక విద్యాహక్కు చట్టాన్ని పూర్వ పాథమిక విద్యా స్థాయి వయసును కూడా జోడించి 318 వయసువరకు ప్రతిపాదించి సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4ప్రకారం 2030 సంవత్సరాంతానికి నిర్దేశించబడిన నాణ్యమైన విద్యాలక్ష్యాల సాధనలో మనదేశం పాత్రను కూడా ఒక ప్రధాన అజెండాగా రూపొందించిందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకనగా ప్రతివిద్యార్థి ఈవిద్యావిధాన అమలుతో ఆధునిక ప్రపంచంలో ప్రామాణికాలుగా పరిగణించబడ్డ 21వశతాబ్దపు నైపుణ్యాలను పుణికి పుచ్చుకొనేలా విద్యావ్యవస్థను బలపరచాలనేదే మూలసూత్రంగా, ఉపాధ్యాయులను ప్రాతిపదికన నిరంతర శిక్షణా కార్యక్రమాల ద్వారా వారి వృత్తి




నైపుణ్యాలను పెంపొందించడం, కరికులంలో స్థానికతను జోడించడం, పుస్తకాంశాలే కాకుండా జీవననైపుణ్యాల ఒరవడిని కూడా పాఠశాల విద్య నుండి అభ్యసనా ప్రక్రియలో జోడించడం వంటి కీలకాంశాలు విద్యార్థుల్లో కిశోర దశకు చేరుకున్న యువతీయువకులకు వారిభవిష్యత్తు నిర్మాణంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను కూడాజోడించడం ఒక ప్రధాన భూమికయని చెప్పవచ్చు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్లఏర్పాటు ద్వారా పాఠశాల విద్యలో అడుగిడిన మొదటి జనరేషన్ కుటుంబాలకు పూర్వ ప్రాథమిక విద్యతోబాటు ఉన్నతవిద్యను ప్రోత్సహించడానికి కూడాప్రాధాన్యతను అందించింది. ఈలక్ష్యాల దిశగా ప్రస్తుతమున్న పరిస్థితులను విశ్లేషించి సంస్కరణ దిశగా అడుగులు వేయడం, ఈ విధాన అమలుకు చేపట్టిన కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసే యంత్రాంగాలను ఏర్పరచడం, పూర్తి నిబద్ధతతో పాఠశాల విద్యకు క్రొత్తరూపును తీసుకురావడం అనేది మనందరికి ముందున్న సవాలు. ఈవిధానం విద్యార్థిజ్ఞానాన్ని పెంచడానికే కాకుండా సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధించడానికి ఉపకరించే 21వశతాబ్దపు నైపుణ్యాలను అనగా క్లిష్టమైన ఆలోచన, విశ్లేషణ , అనుభవాత్మక విద్య, సృజనాత్మకత, కమ్యూనికేషన్ వంటి విషయాలను ప్రత్యేకంగా యోచించి విద్యావిధాన రూపకల్పన దాని స్వరూప స్వభావాన్ని ఆమోదించడం జరిగింది. అంతేకాక విద్యార్థి తన మాతృభాషలో చదువుకొనే వెసులుబాటు కల్గించడం అంటే విద్యార్థి ప్రాథమిక ఉన్నత విద్య వరకు తాను మాతృభాషలో చదుకొనే అవకాశం ఏర్పరచింది. తద్వారా మాతృభాషలో చదువుకొనే వెసులుబాటు కల్పించడంవలన చదువుతో బాటు మనోబలాన్ని అందించడానికి చక్కటి వెసులుబాటు కల్గిస్తుంది. త్రిభాషా సూత్రం కొన్ని రాష్ట్రాల్లో వ్యతిరేకత కనబరచినా విద్యార్థులు మాతృభాషలో చదువుకున్నా స్థానికేతర భాషల్లో కూడాప్రావీణ్యం, ప్రవేశం సాధిస్తే మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకోవడంలో అదనపు అర్హతగా కూడా భావించవచ్చుయనేది కూడా ఓప్రత్యేక అంశంగా చూడవచ్చు. ఈ విద్యావిధానం నిజమైన స్ఫూర్తితో రూపుదాలిస్తే దేశంలో పిల్లలు ఎదుర్కొంటున్న అభ్యసనా సామర్థ్యాల సవాళ్లకు ఒక సమాధానమేకాక ఉన్నత విద్యలో విద్యార్థులు సులభంగా తాము అనుకున్న విద్యా లక్ష్యాలను సాధించడానికి తద్వారా దేశం సమ్మిళిత విద్యాచట్రంలో వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చేవిద్యార్థులకు అందరికీ నాణ్యమైన సమాన విద్యా సామర్థ్యాలు సమకూర్చడానికి సానుకూలత ఏర్పడుతుంది. దీనికితోడు విద్యార్థికి పటిష్టమైన పునాది ఏర్పరచడానికి ప్రాథమికస్థాయిలో ఫౌండేషనల్లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని బలోపేతం చేయదంద్వారా ప్రాథమిక పాఠశాలల్లో 2026-27వ సంవత్సరానికి విద్యార్థి మూడవ తరగతికి చేరే నాటికీ అవగాహనతో చదవడం, రాయడం గణిత సామర్థ్యాలు సాధించడం తద్వారా ఎలిమెంటరీస్థాయికి విద్యార్థి చేరే నాటికి ప్రతివిద్యార్థీ తమ తరగతిస్థాయి విద్యాసామర్థ్యాలు సాధించడం, తదనుగుణంగా ఉపాధ్యాయులను అన్నిస్థాయిల్లోనూ తగిన నైపుణ్యాలతో సంసిద్ధం చేయడం వంటి కీలకాంశాలు సమ్మిళిత విద్యా లక్ష్యసాధనలో నూతన విద్యావిధాన ప్రధాన భూమికయని చెప్పవచ్చు. ఈప్రక్రియలో పాఠశాలలు తమపాఠశాలకు వచ్చే ప్రతివిద్యార్థి నేపథ్యాన్ని,పరిగణలోకితీసుకోవడం, అనువైన బోధనా వ్యూహాలను రచించుకోవడం, తరగతిని చైల్డ్‌ఫ్రెండ్లీ తరహాగా తీర్చిదిద్దడం,భారంలేని విద్యను అందించడం ద్వారా జాతీయ విద్యాచట్రం (నేషనల్ కరికులం ఫ్రేంవర్క్) ప్రధాన సూత్రాన్ని కూడా బోధనా విధానంలో తు.చ తప్పక పాటించడం కూడా నూతన విద్యావిధాన ప్రధాన లక్ష్యంగా చెప్పవచ్చు. మరో కవైపు, భాష, సంస్కృతి వివిధ నేపథ్యాల వలన అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల సమస్యలను పరిష్క రించి వారినివయసు, తరగతి వారీ విద్యా సామర్థ్యాలు గడించేలా పాఠశాల యాజమాన్యాలు వ్యూహారచన చేసుకోవడం, ప్రాథమికపాఠశాలల్లో బహు ళతరగతి, పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో సమకూర్చుకోవడం, పిల్లల హాజరు తగ్గుదల, విద్యార్థుల సామర్థ్యాలను బేరీజు వేయకుండా సిలబస్ ఆధారిత బోధనవైపే దృష్టిపెట్టడం, సాంప్రదాయ బోధనా విధానాలకు స్వస్తిపలికి అనుభవాత్మక స్టెమ్ ఆధారిత విద్యద్వారా టీచింగ్ లెర్నింగ్ ప్రక్రియలో పిల్లల భాగస్వామ్యాన్ని బలపరచడం ప్రధానాంశాలుగా గుర్తించినప్పుడే నూతన విద్యా విధాన స్ఫూర్తిని కాపాడగలం. నాణ్యమైన విద్యకు నగిషీ పెట్టగలం. తద్వారా ఉన్నత విద్యాస్థాయిలో అనగా 9,10 తరగతుల్లో ఎదురవుతున్న 12.6 శాతం డ్రాప్‌అవుట్‌ని తగ్గించగలం.

# అంధత్వ నివారణకు చర్యలు చేపట్టాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత దేశంలో ఏటా ఏప్రిల్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించబడే అంధత్వ నివారణ వారోత్సవాలు, దేశ ప్రజలందరి దృష్టిని ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య వైపు మరల్చే ప్రయత్నం. అంధత్వం తీవ్రతను, దాని నివారణకు గల మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్, నేషనల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్, వంటి అంతర్జాతీయ జాతీయ సంస్థలు ఈ కార్యక్రమాలను సమన్వయపరుస్తూ, అంధత్వరహిత సమాజంకోసం కృషి చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చూస్తే దాదాపు 2.2 బిలియన్ మంది ప్రజలు ఏదో ఒకరూపంలో కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో చాలా మందికిసరైన సమయంలో చికిత్స అందిస్తే నయం చేయగల సమస్యలే ఉండటం గమనార్హం. కానీ,సరైన అవగాహన లేకపోవడం, వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల ఈసమస్యలు ముదిరి అంధత్వానికి దారితీస్తున్నాయి. భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. దాదాపు 43 మిలియన్ మంది దృష్టిలోపంతో బాధపడుతుండగా, వీరిలో 90శాతం మందికి నివారించదగిన సమస్యలే ఉండటం విచారకరం. అంధత్వ నివారణ వారోత్సవాలు కేవలం ఒక లాంఛనప్రాయ కార్యక్రమం కాదు. ప్రజల్లో కంటి ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెంచడానికి ఒక గొప్ప అవకాశం. సకాలంలో కంటి పరీక్షలు చేయించుకోవడం ప్రాముఖ్యతను, కళ్లను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అలవాట్లను ఈవారం సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేస్తారు. దేశవ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షల శిబిరాలు ఏర్పాటు




చేయడం, కంటి ఆరోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం, ప్రజల్లో చైతన్యం నింపే ర్యాలీలు చేపట్టడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. అంతేకాకుండా, ప్రజారోగ్య ప్రదర్శనల ద్వారా అంధత్వ నివారణ చికిత్సా పద్ధతులను,అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞాన పరిష్కారాలను పరిచయం చేస్తారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ సంస్థలతోపాటు ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం వహిస్తాయి. భారత ప్రభుత్వం 1976లోనే జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఇది 100శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగుతున్న ఒక ముఖ్యమైన పథకం. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం 2025 నాటికి దేశంలో అంధత్వం ప్రాబల్యాన్ని 0.3శాతానికి తగ్గించడం. దీనికోసం ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటోంది. కంటి శస్త్రచికిత్సలు అందుబాటులోకి తేవడం, కంటి వైద్య నిపుణులను తయారు చేయడం, ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలు ఈ పథకంకింద కొనసాగుతున్నాయి. అంధత్వనివారణ వారోత్సవాలు మనందరికీ ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తున్నాయి. కంటి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చిన్నసమస్య వచ్చినప్పుడే వైద్యులను సంప్రదించడం చాలాఅవసరం. ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అంధత్వాన్ని నివారించవచ్చు. ఈవారోత్సవాలు కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచడంలోనూ, ప్రతిఒక్కరికీ స్పష్టమైన చూపును అందించాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలోనూ ఒక కీలకమైన పాత్ర పోషిస్తాయి. రేపటి తరం అంధత్వ రహిత భారతదేశంలో జీవించేలా మనవంతు కృషిచేద్దాం. కంటిసమస్యలను ముందుగానే గుర్తించి,సరైన నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మనజీవితాల్లో వెలుగు నింపుకుందాం.

# సామాన్యుల చెంతకు సంతోషం చేరేదెన్నడు!

ఐ.ప్రసాదరావు


ఈ సంవత్సరం వివిధ దేశాలకు ప్రపంచ సంతోష ర్యాంకులు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని వెల్ బీయింగ్ రిసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో భారత దేశం 118వ స్థానంలో ఉండుట పట్ల మన స్థాయి ప్రపంచానికి తెలియవచ్చింది. మనం ఎంతో అభివృద్ధి సాధించేసేము అని, త్వరలో 500 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది అని తెలుపుతున్న నేటి పాలకుల మాటలకు అర్థాలే వేరులే అన్నట్లు ఈ సంతోషసూచిక ఒక మేలు కొలుపుగా మేల్కొల్పింది. మనదేశానికి స్వాతంత్రం వచ్చి, సుమారు 78 సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికీ అందరికీ విద్య, నాణ్యమైన విద్య ఆమడదూరంలో ఉంది. కుల వివక్షత కొనసాగుతూనే ఉంది. ఆర్థిక అసమానతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. మహిళల పట్ల చిన్నచూపు కొనసాగుతూనే ఉంది. అందుచేతనే మనం గతం కంటే కొన్ని విషయాల్లో మెరుగ్గా ఉన్నా, చాలా విషయాల్లో వెనుకబడి ఉండుటచే సంతోష సూచికలో చాలా వెనుకబడి ఉన్నామని తేటతెల్లం చేస్తోంది. ఆదాయ వ్యయాలు, వృద్ధి, వ్యక్తుల మధ్య సంబంధబాంధవ్యాలు, పరస్పర నమ్మకం, ఆత్మ సంతృప్తి, ఆయురారోగ్యాలు, సామాజిక మద్దతు, స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం, దానగుణం, అవినీతి స్థాయి వంటి వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని సంతోష సూచికలు కేటాయిస్తారు. ఈ క్రమంలో మనం 118వ స్థానంలో నిలిచింది. మనకంటే పెద్ద దేశం అయిన చైనా 68వ స్థానంలో నిలిచింది. గొప్పగా చెప్పుకునే అమెరికా 24వ స్థానంలో ఉండుట గమనించదగిన విషయం. ఇక ప్రపంచంలోనే సంతోష సూచికలో మొదటి స్థానంలో 'ఫిన్లాండ్' నిలువగా, తరువాత స్థానాల్లో డెన్మార్క్, ఐస్‌లాండ్, స్వీడన్ నార్వే వంటి దేశాలు ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాల్లో విద్యా వైద్యానికి, నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు ప్రభుత్వాలు నిధులు, శ్రద్ధ వహిస్తారు. దురదృష్టవశాత్తూ మనదేశంలో ఈ విద్యా వైద్యరంగాలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం, అరకొర నిధులు మంజూరు చేయడం, లాభసాటి వ్యాపారంగా మార్చివేసి ప్రైవేటీకరణ ప్రోత్సహించడం వలనే మనం ఆర్థిక సామాజిక రాజకీయరంగాల్లో వెనుకబడి ఉంటున్నాం. అంకెలు, సంఖ్యలు, ర్యాంకులు చూసి మురిసిపోవడం తప్పా, వాస్తవికదృష్టితో చూడటం లేదు. ఇక మన ప్రభు



త్వాల ప్రాధాన్యత మారాలి. ఎన్నాళ్లు ఈ ఉచిత పథకాలు పెంచుకుంటూపోతారు.? అధికార కైవసం కోసమే నేటి పాలకులు పనిచేస్తున్నారు తప్ప, ప్రజలను స్వయంసమృద్ధి సాధించేందుకు కృషి చేయడం లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77సంవత్సరాల అయినా, రోజు రోజుకు పేదరికం, నిరుద్యోగం పెరుగుతుంది. దిగుమతులు పెరగడం సర్వసాధారణం అయిపోయింది. కేవలం దేశంలో ఉన్న కార్పోరేట్ వ్యక్తులు, సంస్థలను పెంచి పోషించేందుకు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరుగుతుంది. ప్రజల సంపద దోచిపెడుతున్న పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో మన సంతోష సూచికలో మొదటి వరుసలో ఎలా చేరుకుంటాం అనే ప్రశ్నకు ఇకనైన సమాధానం వెతకాలి. ముఖ్యంగా మన దేశంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. రాజ్యాంగ ఆశయాలు లక్ష్యాలు చేరుకునేందుకు ప్రయత్నాలుచేయాలి. అవినీతిపై ఉక్కుపాదంమోపాలి. పర్యావరణాన్ని రక్షించాలి. ప్రకృతి వనరుల దోపిడికి అడ్డుకట్ట వేయాలి. సెక్యులర్ భావనతో పాలనచేయాలి. సామ్యవాద వ్యవస్థ ఏర్పాటుచేయడానికి సన్నాహాలు చేయాలి. మతోన్మాద శక్తులను నియంత్రించాలి. అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు కృషిచేయాలి. ప్రజల్లో సమభావం కల్పించాలి. ప్రభుత్వ రంగసంస్థలను కాపాడుకోవడం కోసం పరితపించాలి. పాఠ్యాంశాల్లో నైతిక, మానవ విలువలు జోడించాలి. అక్రమాలను అరికట్టాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఓటుబ్యాంకు రాజకీయాలకు స్వస్తి పలకాలి. కనీస అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలి. నేటికీ ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్యావైద్య సౌకర్యాలులేవు. త్రాగునీరు లేదు. రహదారులు లేవు. విద్యుత్,రవాణా సౌకర్యాలు లేవు అంటే అతిశయోక్తికాదు. ఇటువంటి పరిస్థితుల్లో 'సంతోషం' అందరికీ ఎలా చేరువవుతుంది. దాదాపుయేనభై కోట్ల మందికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయినా పేదరికం వెంటాడుతూనే ఉంది. కనీసం మూడు పూటలా తిండితినే పరిస్థితి నేటి పాలకులు అందించే విధంగా చర్యలు చేపట్టాలి. అంతేగానీ, అధికారం కోసంపాకులాడే పథకాలు అమలుచేస్తూ కాలం గడపరాదు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు'అభివృద్ధి అంటే అద్దాల మేడలు,నాలుగు రహదారులు, ఆరుభవనాలు కాదు' అని ఇకనైనా పాలకులు గ్రహించాలి. ప్రజలు అందరికీవిద్య వైద్యం, కనీస అవసరాలు లభించేలా చేయడం ద్వారానే సంతోషం మన సొంతం అవుతుంది అని గ్రహించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి, ప్రజలు స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. వివక్షతలు, అసమానతలు లేని సమాజ స్థాపనకు నేటి పాలకులు శ్రీకారంచుట్టాలి. అప్పుడే 'సర్వేజనా సుఖినో భవంతు' అనే నానుడి నిజం అవుతుంది.

# విదేశీ విద్యార్థులపై అమెరికా ఏఐ నిఘా

## అక్రమ వసలదారుల ఏరివేతకూ ఏఐ వినియోగం




**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. కేవలం ఆందోళనల్లో పాల్గొన్న వారినే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈ మెయిల్స్ పంపిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓ కీలకమైన విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ అనుకూల ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులను గుర్తించడానికి వారిపై నిఘా పెట్టడానికి అమెరికా ప్రభుత్వం ఏఐ సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాద అనుకూల పోస్టులు, స్టోరీలకు ఇన్‌స్టాలో లైక్ కొట్టినా దొరకబుచ్చుకునేలా ట్రంప్ యంత్రాంగం సాంకేతికతను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. యుఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో నాయకత్వంలో అధికారులు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. 2023 అక్టోబరు 7న హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసిన నాటి నుంచి ఇప్పటివరకు వారికి మద్దతుగా ఎవరెవరు సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టులు చేశారు, ఎవరు వాటిని లైక్, షేర్ చేశారనే విషయాలు తెలుసుకోవడానికి విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను స్కాన్ చేస్తున్నట్లు యాక్సియోస్ అనే నివేదిక వెల్లడించింది. నివేదికలోని వివరాల ప్రకారం.. విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలపై కొంతకాలంగా ఏఐ నిఘా కొనసాగుతోంది. విద్యార్థులు వారు చేసిన పోస్టులను తొలగించినప్పటికీ ప్రభుత్వ విభాగాల వద్ద వాటి స్క్రీన్‌షాట్‌లు ఉంటాయి. బైడెన్ అధికారంలో ఉన్న సమయంలో బహిష్కరణ వేటు పడినప్పటికీ యుఎస్‌లోనే ఉంటున్న అక్రమ వలసదారులను (విద్యార్థులు) గుర్తించడానికి కూడా ట్రంప్ యంత్రాంగం వీటిని ఉపయోగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు లక్షకుపైగా విదేశీయుల ప్రొఫైల్‌లను ఫెడరల్ అధికారులు స్కాన్ చేశారు. ఓపెన్ డోర్స్ నివేదిక ప్రకారం2023–24 విద్యా సంవత్సరంలో అమెరికా రికార్డుస్థాయిలో 1.1 మిలియన్ల అంతర్జాతీయ విద్యార్థులకు ఆతిథ్యం ఇచ్చింది. వీరిలో 3 లక్షలకుపైగా భారత్ నుంచి వచ్చారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమెరికాకు వ్యతిరేకంగా ఉన్న అన్ని విషయాలపై ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగానే జాతి వ్యతిరేక ప్రచారానికి పాల్పడుతున్న వారి సోషల్ మీడియా ఖాతాలను అమెరికా విదేశాంగ శాఖ జల్లెడ పడుతోంది. ఒకవేళ అదే నిజమని తేలితే ఆ విద్యార్థులకు అమెరికాలో చదువుకునే వీల్లేకుండా తక్షణమే స్వదేశానికి పంపించే యోచనలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ, కాన్సులేట్ అధికారుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. ఈ మేరకు హెచ్చరిక సందేశాలు అందుకున్నారు. తమ స్వదేశాలకు వెళ్లేందుకు సిబిపి హోమ్ యాప్ ఉపయోగించుకోవచ్చని తెలిపింది.



# వక్ఫ్ బిల్లుకు ఓటింగ్ పెడితే బలాబలాల్లో ఎన్డీయేదే పైచేయి

## ఉభయసభలోనూ గెలవడం సులభం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:**వివాదాస్పద వక్ఫ్‌సవరణ బిల్లు లోక్‌సభ ముందుకు వచ్చింది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవాలని కేంద్రప్రభుత్వం పట్టుదలతో ఉండగా విపక్షాలన్నీ మూకుమ్మడిగా వ్యతిరేకిస్తున్నాయి. తొలుత దీనిపై సభలో చర్చనిర్వహించి అనంతరం ఓటింగ్ నిర్వహిస్తారు. ఈ క్రమంలోపార్లమెంటులో కూటముల బలా బలాలు చర్చకు వస్తున్నాయి. లోక్‌సభలో గట్టెక్కాలంటే బిజెపికి సాధారణ మెజార్టీ 272 ఓట్లు కావాలి. ప్రస్తుతం సభలో బిజెపికి సొం తంగా 240 మంది ఎంపిలున్నారు. మిత్రపక్షా లయిన టిడిపికి 16,జెడియుకు 12 మంది ఉన్నారు. ఇక ఎల్జేపీ రామ్‌విలాస్‌కు ఐదుగురు, ఆర్‌ఎల్‌డీకి ఇద్దరు,శివసేన శిండేకు ఏడుగురు ఎంపిలు న్నారు.మొత్తంగా బిజెపికి 282 మంది ఎంపిల బలం ఉంది. ఉభయసభల్లోను బిల్లుకు మద్దతివ్వాలని ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు ఇప్పటికే నిర్ణయించాయి. ఇక ఇతరచిన్నపార్టీల నుంచి కూడా మద్దతులభిస్తే తమకు 295 ఓట్లు అనుకూలంగా వస్తాయని ఎన్డీయే భావిస్తోంది. దీనివల్ల సులువుగానే బిల్లు ఆమోదం పొందడం ఖాయం. కాంగ్రెస్ విపక్షాలకు లోక్ సభలో 234 మంది ఉన్నారు. ఇండియా కూట మిలోని భాగస్వామ్య పక్షాలు మంగళవారం పార్లమెంట్ హౌస్‌లో ప్రత్యేకభేటీ నిర్వహించాయి. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, ఎన్సీపీ ఎస్పీ, టీఎంసీ, ఆప్, డీఎంకె వామపక్షాల నాయకులు వచ్చారు. వీరంతా బిల్లుపై క్రియాశీలకంగా చర్చలో పాల్గొంటూ బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయించాయి.ఇటు జనతాదళ్‌వంటి కొన్నిపార్టీలు మాత్రం తటస్థంగా ఉన్నాయి.ఇక రాజ్యసభ విషయానికి వస్తే బిజెపికి అక్కడ కూడా మెజార్టీ ఉంది. 245మంది సభ్యులున్న ఎగువసభలో బిల్లు ఆమోదం పొందాలంటే 119మంది సభ్యుల మద్దతు అవసరం. ప్రస్తుతం బిజెపికి సొంతంగా 98మంది ఎంపిలున్నారు. మిత్రపక్షాలతో కలిసి ఎన్డీయే సంఖ్యాబలం 125గా ఉంది. ఈ వక్ఫ్‌సవరణ బిల్లు గురువారం పెద్దల సభకు వస్తుంది.

# బిలియనీర్ భారతీయ మహిళగా సావిత్రి జిందాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా విడుదలయింది. ఆజాబితాలో అత్యంత సంపన్న భారతీయ మహిళగా సావిత్రి జిందాల్ నిలిచారు. టాప్‌టెన్ ఇండియన్ బిలయనీర్ల జాబితాలో ఆమె మూడోస్థానంలో ఉన్నారు. ఓపి జిందాల్‌గ్రూపు ఓనర్‌గా ఆమె ఉన్నారు. ప్రస్తుతం ఆమె హర్యానా ఎమ్మెల్యేగాక ఒనసాగుతున్నారు. ఫోర్బ్స్ బిలియనీర్స్ 2025 జాబితాలో బిలియనీర్ ఇండియన్ వుమన్‌గా నిలిచారు. ఆమె ఆస్తుల విలువ సుమారు 35.5 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆజాబితాలో తెలిపారు. ముకేష్ అంబానీ, గౌతమ్ ఆదాని తర్వాత ఆజాబితాలో సావిత్రిమూడోస్థానంలో ఉన్నారు. టాప్ 10 భారత బిలియనీర్లలో ఏకైక మహిళ ఆమే కావడం విశేషం. ఉక్కు, విద్యుత్, సిమెంట్; మౌలికవనరుల రంగాల్లో జిందాల్ గ్రూపు వ్యాపారాలున్నాయి. ఆ గ్రూపునకు సావిత్రిఛైర్మన్‌గా ఉన్నారు. ఆమెభర్త ఓంప్రకాశ్ జిందాల్ కంపెనీ స్థాపించారు. 2005లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఓపి జిందాల్ ప్రాణాలు కోల్పోయారు. ఆయన మృతి తర్వాత వ్యాపారాన్ని నలుగురు కుమారులకు విభజించారు. ముంబైలో ఉండే ఆమె కుమారుడు సజ్జన్ జిందాల్ జెఎస్‌డబ్ల్యుస్టీల్; సిమెంట్; పెయింట్స్, ఇన్‌ఫ్రా వ్యాపారం చేస్తున్నాడు. ఎంజి మోటారు ఇండియా విద్యుత్ వాహనాల కంపెనీలో 35శాతం వాటా తీసుకున్నారు. ఢిల్లీలో నివసించే నవీన్ జింజిల్ జిందాల్ స్టీల్‌పవర్ చూసుకుంటున్నారు. భారత్ బిలియనీర్ల జాబితాలో కొత్తగా ఐదుగురు చేసారు. భారతీయ బిలియనీర్లమొత్తం ఆస్తుల విలువ 941బిలియన్ డాలర్లు. గత ఏడాదితో పోలిస్తే ఇది తగ్గింది. స్టాక్, కరెన్సీ ఒడిదొడుకులతో విలువలు తగ్గినట్లు భావిస్తున్నారు.



# అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన లాలూ ప్రసాద్‌యాదవ్

**పాట్నా, ఏప్రిల్ 2:** బీహార్ మాజీ సీఎం ఆర్జేడిఅధినేత లాలూప్రసాద్ యాదవ్‌కు తీవ్ర అస్వస్థత సోకవడంతో ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత ఆయన ఢిల్లీకి వెళ్లేందుకు పాట్నా విమానాశ్రయానికి బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అస్వస్థతకు గురికావడంతో ఆయన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పాట్నాలోని పరాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ఎయిర్‌ఇండియా విమానంలో ఢిల్లీ వెళ్లాల్సి ఉండగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రిలోచేరినట్లు తెలిసింది. లాలూప్రసాద్‌యాదవ్ గుండెసంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు రక్తంలో చక్కెరస్థాయిలు పెరగడం వల్ల ఆయన ఆరోగ్యం క్షీణించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయనకు వైద్యపరీక్షలు అనంతరం ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించాలని కుటుంబసభ్యులు నిర్ణయించారు.

# లక్ష మంది అవామీ లీగ్ కార్యకర్తలు భారత్‌కు పరార్



## బంగ్లాదేశ్ సంచలన వ్యాఖ్యలు

**ఢాకా, ఏప్రిల్ 2:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వ అడ్వైజర్ ఒకరు తీవ్ర విమర్శలు చేశారు. భారత్‌లో కూర్చొని ఆమె తన సొంత దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని బంగ్లా ప్రభుత్వ సమాచార సలహాదారు మహ్‌ఫుజ్ ఆలమ్ ఆరోపించారు. అంతేకాదు.. హసీనాతో పాటు ఆమె పార్టీ అవామీ లీగ్‌కు చెందిన దాదాపు లక్ష మంది కార్యకర్తలు భారత్‌కు పారిపోయి ఆశ్రయం పొందుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. రంజాన్ సందర్భంగా ఢాకాలో ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. హసీనా ప్రభుత్వ హయాంలో అదృశ్యమైన లేదా ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబసభ్యులతో సమావేశం నిర్వహించారు.ఇందులో పాల్గొన్న ఆలమ్ మాజీ ప్రధానిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. 'తన తలిదండ్రుల హత్యకు ప్రతీకారంగా హసీనా దేశంలో పలు అక్రమాలకు పాల్పడ్డారు. ఎదురుతిరిగిన వారి ప్రాణాలు తీసేందుకు కడా వెనుకాడలేదు. 2013–14 మధ్య ఓటు హక్కు కోసం ప్రజలు పోరాడుతున్న సమయంలో పెద్దసంఖ్యలో మిస్సింగ్ ఘటనలు చోటుచేసుకున్నాయి. వారి ఆచూకీ ఇప్పటివరకు తెలియరాలేదు. ఎన్నికల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ఆమె ఎన్నో దారుణాలు చేశారు' అని ఆలమ్ మండిపడ్డారు. 'అవామీ లీగ్‌ను వ్యతిరేకించిన వారిని ఉగ్రవాదులు, మిలిటెంట్లుగా ముద్రవేసి వారిని కన్పించకుండా చేశారు. ఇప్పుడు కూడా భారత్‌లో కూర్చుని బంగ్లాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారు. హసీనాతోపాటు దాదాపు లక్ష మందికిపైగా అవామీ లీగ్ కార్యకర్తలు ఆ దేశానికి పారిపోయారు. వారికి భారత్ ఆశ్రయం ఇవ్వడం దురదృష్టకరం' అని ఆలమ్ ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటు చేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. స్వదేశంలో హసీనాపై 100కు పైగా కేసులున్నాయి. ఇప్పటికే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసిటి) ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.



# సరిహద్దుల్లోకి చొరబడి పాక్ ఆర్మీ కాల్పులు

## దీటుగా బదులిచ్చిన భారత్ ఆర్మీ

**జమ్ము,ఏప్రిల్ 2:** భారత్ పాక్‌స రిహద్దు వద్ద అలజడిచోటుచేసుకుంది. దాయాది దేశ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్‌జిల్లాలో నియంత్రణ రేఖవద్ద పాక్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడిందని భారత సైనిక వర్గాలు వెల్లడించాయి. ఏప్రిల్ 1న కృష్ణఘాటి సెక్టార్‌వద్ద పాక్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడింది. ఆప్రాంతంలో మందుపాతర పేలిన ఘటన చోటుచేసుకుంది. తర్వాత పాక్‌సైన్యం కాల్పులుజరిపి ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఈ ఘటనపై మా ఆర్మీకూడా ధీటుగా జవాబిచ్చిందని,ప్రస్తుతం అదుపులో ఉందని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ప్రాణనష్టం ఇతర వివరాలగురించి వెల్లడికావాల్సి ఉందన్నారు. పాక్ ఆర్మీ కాల్పుల్లో భారత బృందాల్లో ఎవ్వరూ గాయపడలేదని తేల్చింది. 2021లో ఇరువైపులా డిజి మిలిటరీ ఆపరేషన్స్ శాంతిస్థాపనకోసం పలు అంశాలను అంగీకరించారని, నియంత్రణ రేఖవద్ద కాల్పులవిరమణకుకూడా ఒప్పందం ఉందని ఆర్మీగుర్తుచేసింది. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోఉందని భారత్ ఆర్మీ తెలిపింది.

# అసోం శాట్ టెక్నాలజీకి ఇస్రో అన్ని విధాలా సహాయం

## మంత్రి మహంత్‌తో సమావేశమైన ఇస్రో ఛైర్మన్



**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** అస్సాం రాష్ట్ర ప్రయోజనాల కోసం అక్కడి ప్రభుత్వం రూపొందించిన అసోం శాట్ ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం పెంచడానికి ఇస్రో నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. అస్సాం ప్రభుత్వానికి చెందిన రెవెన్యూ, విపత్తు నిర్వహణ, ఐటి సైన్స్ టెక్నాలజీ మంత్రి కేశబ్‌మహంత్‌తో ఇస్రోఛైర్మన్ వి.నారాయణన్ సమావేశమయ్యారు. అస్సాంఅభివృద్ధి కోసం అంతరిక్ష పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉందని, దీనికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సహకారం ఉంటుందన్నారు. స్పేస్ టెక్నాలజీ ఆధారిత అప్లికేషన్ల విని యోగాన్ని మెరుగుపరచాల్సిన అవసరాన్ని మంత్రి ఇస్రో ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. వ్యవసాయం, జలవనరుల నిర్వహణ, ఫారెస్ట్ అండ్ అకాలజీ, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ ప్లానింగ్, ప్రకృతి వైపరిత్యాలను పసిగట్టడం వంటివాటి కోసం ఇస్రో సహకారాన్ని మంత్రి కోరగా, వి.నారా యణన్ ఈ మేరకు హామీ ఇచ్చారు.

# ప్రతీకార సుంకాలతో పదేళ్లలో లక్షకోట్ల బిలియన్ డాలర్ల రాబడులు

## వైట్‌హౌస్ యంత్రాంగం భారీ అంచనాలు

## పన్నుల భారం పెరుగుతుందంటున్న అమెరికన్లు



**వాషింగ్టన్,ఏప్రిల్ 2:** భారత్‌తోసహా ప్రపంచంలోని అనేక దేశాలపై విధిస్తున్న ప్రతీకార సుంకాలవల్ల అమెరికాకు ప్రతి ఏటా భారీస్థాయిలో ఆదాయం సమకూరే అవకాశం ఉంది. శ్వేతసౌధం వర్గాలకథనంప్రకారం ఏటా 600 బిలియన్ డాలర్లనుంచి 700 బిలియన్ డాలర్ల రాబడులు వస్తాయని అంచనా. మరో పదేళ్లలో ఆరు లక్షల కోట్ల డాలర్ల రాబడులు రాగలవని వైట్‌హౌస్ అధికారులు చెపుతున్నారు. చైనా మెక్సికో కెనడా నుంచి దిగుమతిచేసుకునే కొన్ని వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు గతంలోనే స్పష్టంచేసారు. మరికొన్ని వస్తువులపై ఇవి భారీగా ఉండనున్నాయనే సంకేతాలు ఇచ్చారు. వీటివల్ల అమెరికాకు ఏమేరకు ఆదాయం సమకూరు తుందనే విషయం ఆసక్తిగా మారింది. వీటిపై వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మాట్లాడుతూ కొత్త ట్యారిఫ్‌ల వల్ల ఏటా 600 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని అంచనా వేసారు. ఆటో ట్యారిఫ్‌లవల్ల మరో 100 బిలియన్ డాలర్లు రాగలవన్నారు. చట్టసభ సభ్యులతో ఆర్థికమంత్రి స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ ఈ సుంకాలపై పరిమితి ఉం టుందని, ఆ దేశాలతో చర్చల తర్వాత వీటిని తగ్గించే అవకాశం ఉందన్నారు. వైట్‌హౌస్ మాత్రం వీటి విధానానికి సంబంధించి అధికారికంగా ఎలాంట ప్రకటనలు చేయలేదు. శ్వేతసౌధం వర్గాల అంచనాకంటే ఈ ఆదాయం తక్కువే ఉంటుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. 100 బిలియన్ డాలనుంచి 200 బిలియన్ డాలర్ల వరకూ వస్తే చాలా అదృష్ట మేనని మూడీస్ ప్రధాన ఆర్తికవేత్తమార్క్ జాం డీపేర్కొన్నారు. దిగుమతులపై సరాసరి 20శాతం పన్ను విధిస్తే ఒక్కో కుటుంబంపై అదనంగా 3400 డాలర్లనుంచి 4200 డాలర్ల భారంపడుతుందని యేల్‌యూనివర్సిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు.

దేశీయంగా ఉత్పత్తులు పెంచడం వల్ల ఆరంగంలో ఉపాధి అవకాశాలు పెరుగు తాయని ట్రంప్ యంత్రాంగం అంచనావేస్తోంది. ఈక్రమంలో తమ అధ్యక్షుడు ట్రంప్ విధానాలు ఖచ్చితమైనవేనని ధీమా వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు మిత్రదేశాలుమాత్రం ఈ సుంకాలు ఎప్పటికైనా ముప్పుగానే ఉంటాయని భావిస్తున్న సంగతి తెలిసిందే.



# రష్యాలో కొవిడ్ తరహా మిస్టరీ వైరస్?

**మాస్కో, ఏప్రిల్ 2:** రష్యాలో అంతుచిక్కని వైరస్ విజృంభిస్తున్నట్లు పలు వార్తాసంస్థలు పేర్కొంటున్నాయి. అక్కడి ప్రజలు తీవ్రమైన శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో దీర్ఘకాలిక జర్వంతో బాధ పడుతున్నారని తెలిపాయి. వైరస్ కారణంగా వారు దగ్గుతున్నప్పుడు రక్తం పడుతోందనే నివేదికలు ప్రపంచ దేశాల్లో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. రష్యాలో మిస్టరీ వైరస్ విజృంభిస్తోందని మార్చి 29న పలు నివేదికలు వెలువడ్డాయి. పలు నగరాల్లో ప్రజలు వారాల తరబడి జ్వరం, ఒళ్లు నొప్పులు, తీవ్ర దగ్గుతో బాధపడుతున్నారని ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోందని అవి పేర్కొన్నాయి. అయితే కొవిడ్ టెస్టులు చేసినప్పుడు నెగిటివ్ వచ్చిందని ఇది మరో కొత్త వైరస్ అయి ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశాయి. రష్యాకు చెందిన అలెగ్జాండ్రా అనే మహిళ ఐదు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతోందని.. కొన్ని రోజులకు దగ్గుతున్న సమయంలో రక్తం పడుతున్నట్లు తెలిపిందని నివేదికలు వెల్లడించాయి. ఎన్ని మందులు వాడినప్పటికీ తగ్గుదల కనిపించట్లేదని ఆందోళన వ్యక్తం చేశాయి. ఇటువంటి అనేక ఇతర కేసుల గురించి వివరించాయి. మరికొందరు నెటిజన్లు తాము తీవ్రమైన రక్తంతో కూడిన దగ్గుతో బాధ పడుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

**అవన్నీ తప్పుడు ప్రచారాలు:** కాగా ఈ నివేదికలను రష్యన్ అధికారులు ఖండించారు. తాము జరుపుతున్న పరీక్షల్లో దేశంలో ఎలాంటి నూతన వ్యాధి కారకాలు బయటపడలేదని.. కొత్త వైరస్ వ్యాపించినట్లు ఎటువంటి ఆధారాలు లేవని వెల్లడించారు. రకరకాల వదంతులు, తప్పుడు ప్రచారాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నప్పటికీ అందులో నిజం లేదన్నారు.

నివేదికల్లో పేర్కొన్న మహిళకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమెకు మైకోప్లాస్మా న్యుమోనియా ఉన్నట్లు నిర్ధారించారని తెలిపారు. ఒకవేళ కొవిడ్ తరహా వైరస్ వస్తే దానిని ఎదుర్కోవడానికి తగిన సదుపాయాలు ఉన్నాయన్నారు.




# ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలనకు కార్యనిర్వాహక వ్యవస్థ ఒక్కటే..

## రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** ప్రభుత్వం ఒక్కటే అంతిమ వ్యవస్థ అని ప్రజాస్వామ్యంలో పాలన అనేది కార్య నిర్వాహక వ్యవస్థద్వారా మాత్రమే సాగుతుందని రాజ్యసభ ఛైర్మన్‌జ గదీప్‌ధన్‌ఖడ్ అన్నారు. న్యాయస్థానాలవల్లకానేకాదన్నారు. నీట్ కేంద్రీకరణపై గతంలో సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ప్రస్తావించిన సమయంలో రాజ్యసభ ఛైర్మన్ ఈ సంచలన వ్యాఖ్యలుచేసారు. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో డిఎంకె సభ్యురాలు కనిమొళి ఎన్వీఎన్ సోమూ మాట్లాడుతూ జాతీయ అర్హత పరీక్ష నీట్‌ను వికేంద్రీకరించాలని డిమాండ్‌చేసారు. ఈ ప్రతిపాదనను కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ తోసిపుచ్చారు. గతంలో దీనిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన ఆయన కేంద్రీకృత విధానాన్ని న్యాయస్థానం కూడా సమర్థించిందన్నారు. ఈ క్రమంలో జోక్యం చేసుకున్న ఛైర్మన్ ప్రజాస్వామ్యంలో పాలన కేవలం కార్యనిర్వాహక వ్యవస్థ ద్వారానే సాగుతుందని అన్నారు. ఎందుకంటే ఎగ్జిక్యూటివ్‌అనేది పార్లమెంటుకు జవాబుదారీగా ఉంటుందన్న ఆయన ఇది ఇతర ఏజెన్సీలద్వారా ఎలాసాగుతుందని ప్రశ్నించారు.

# అధ్యక్ష ఎన్నికలపై అఖిలేష్ సెటైర్‌కు దీటుగా అమిత్‌షా జవాబు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** వక్ఫ్ సవరణబిల్లుపై బుధవారం లోక్‌సభలో జరుగుతున్న చర్చలోభాగంగా సమాజ్‌వాదిపార్టీ అధినేత అఖిలేష్‌యాదవ్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యంగ్యాస్త్రాలు గుప్పించుకున్నారు. బిజెపి అధ్యక్ష ఎన్నికపై అఖిలేష్ సెటైర్లు వేయగా అమిత్‌షా అంతే దీటుగా స్పందించారు. వక్ఫ్‌సవరణ బిల్లుపై చర్చలో పాల్గొన్న అఖిలేష్‌న ప్రపంచంలోని అతి పెద్దపార్టీ తన అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోందని బిజెపినుద్దేశించి ఎద్దేవా చేసారు. అఖిలేష్‌జీ నవ్వుతూ ఒక విషయం వెల్లడించారు. నేను కూడా నవ్వుతూనే సమాధానం ఇస్తాను. కొన్ని పార్టీల నాయకత్వం ఐదుమందిచేతుల్లో ఉం టుంది. దీనితో ఆ ఐదుగురినుంచే అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. కానీ మేం ఒక ప్రక్రియను పాటించాలి. 12నుంచి 13కోట్ల పార్టీ సభ్యుల నుంచి ఒకరిని ఎంపిక చేసుకోవాలి. అందుకు సమయం పడుతుంది. మీకు సమయం పట్టదు. ఎందు కంటే మరో 25యేళ్లు మీరే పార్టీ అధ్యక్షు డుగా ఉంటారు. అందులో మార్పేమీ ఉండదని అమిత్‌షా ధీటుగా స్పందించారు.

# పునర్విభజనపై కలిసేందుకు మోడీ అపాయింట్‌మెంట్ కోరిన స్టాలిన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ కేంద్రంపై పోరాటంచేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా పునర్విభజనకు సంబం ధించిన మెమోను సమర్పించడానికి ప్రధాని నరేంద్ర మోడీని స్టాలిన్ సమయం కోరారు. ఈ మేరకు గతనెల 27న ఆయనమోడీకి ఒక లేఖరాసారు. ఆ లేఖను స్టాలిన్ బుధవారం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. లోక్‌సభ నియోజ కవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనున్నదన్న విషయమై చర్చించేందుకు వివిధ పార్టీల నేతలతో స్టాలిన్ అఖిలపక్ష సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. డీలిమిటేషన్‌పై పలు తీర్మానాలు చేసారు. ఈ క్రమంలో దీనికి సంబంధించిన మెమోను అందించేందుకు మోడీని సమయం కోరినట్లు స్టాలిన్ తెలిపారు. ఈ అంశంపైమా వినతిని వినిపించేందుకు అత్యవసరంగా సమయం ఇవ్వాలని ఆయన ఈసందర్భంగా అభ్యర్థించారు. స్పందన కోసం ఎదురు చూస్తామన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరుగుతుంది. ఇందుకు అనుసరించే విధివిధానాలవల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రేగుతోంది. ఇటీవల డిఎంకె నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాలర ఊపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుం దని స్టాలిన్ ఆరోపించారు. సొంతదేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపో తామన్నారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకం కాదని న్యాయ బద్ధంగా, పారద ర్శకంగా పునర్విభజన చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా కేరళ సీఎం పినరయి విజయన్ ఎలాంటిచర్చలు చేపట్టకుండానే నియో జకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్రం భావిస్తోందని అది మనకు ప్రమాద ఘంటి కల్లాంటి వేనన్నారు.

# మయన్మార్‌కు 625 మెట్రిక్‌టన్నుల భారత్ విపత్తు సాయం!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** భారీ భూకంపంతో మైన్మార్ థాయిలాండ్‌లు వణికిపోతున్నాయి. అక్కడిప్రజల జీవనవిధానం అస్తవ్యస్తంగా మారింది. మైన్మార్‌లోమృతుల సంఖ్య ఇప్పటివరకూ 2719కిచేరింది. ప్రకృతి విపత్తుతో అల్లాడపోతున్న ఆదేశానికి భారత్ తన సాయాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటివరకూ 625 మెట్రిక్ టన్నుల సహాయక సామగ్రిని భారత్ అందించింది. ఆపరేషన్‌బ్రహ్మలో భాగంగా 625 మెట్రిక్‌టన్నుల వరకూ మానవతాసాయం విపత్తునివారణ సామగ్రిని భారత్‌కు అందించామని విదేశాంగ శాఖ వెల్లడించింది. సహాయక కార్యక్రమాల నిమిత్తం 6 విమానాలు, ఐదు నేవీ నౌకలు వినియోగించామన్నారు. ప్రకృతి విపత్తు సంభవించినప్పటినుంచి భారత్ ఇప్పటివరకూ మూడు విడతలుగా తన సాయాన్ని పంపించినట్లు పేర్కొన్నారు. అందులో ఆహార పదార్థాలు తాత్కాలిక నివాసంకోసం టెంట్లు స్లీపింగ్ బ్యాగులు, వాటర్ ప్యూరిఫయర్లు,సోలార్ ల్యాంప్ జనరేటర్లు అత్యవసర వైద్యపరికరాలతోపాటు 80 మంది ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది కూడా ఉన్నారు. ఆపరేషన్‌బ్రహ్మ కింద ఐఎన్‌ఎస్ సాత్పూరా, ఐఎన్‌ఎస్ సావిత్రినౌకలు శనివారం యబయలుదేరి సోమవారం మైన్మార్‌కు చేరుకున్నాయి. అవి 50 టన్నుల సామగ్రిని యాంగూన్‌లో అందించాయి. మరో రెండు నౌకలు మంగళవారంచేరాయి. మైన్మార్‌లోని మాండలేలో 200 పడకల సామర్థ్యంతో ఒక తాత్కాలిక ఆసుపత్రిని కూడా భారత సైన్యం ఏర్పాటు చేసింది. అందులో 118 మంది సేవలందిస్తున్నారు. 442 టన్నుల సహాయక సామగ్రితో ఐఎన్‌ఎస్ ఘరియాల్‌నౌక మంగళవారం విశాఖపట్టణంనుంచి బయలుదేరింది. అందులో బియ్యం, వంటనూనెతోసహ ఔషధాలున్నాయి. ఈ సందర్భంగా మైన్మార్‌కు మరింత సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ ప్రకటించింది. నిమిషాలవ్యవధితో వచ్చిన భూకంపాలతో మైన్మార్ కుదేలయిన సంగతి తెలిసిందే. బలమైన ప్రకంపనల ధాటికి పలునిర్మాణాలు, భారీ భవనాలు ఎక్కడికక్కడ పేకమేడల్లా కూలిపోయాయి. దీనితో సహాయక చర్యలకు పెనుసవాల్‌గా మారింది. ఇప్పటివరకూ మృతుల సంఖ్య2719కిచేరింది. వారిలో ఐదేళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారు. 4521 మంది గాయపడగా 441 మంది ఆచూకి తెలియాల్సి ఉంది. మృతుల సంఖ్య పెరుగుతుందని మరింతగా భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

# బిసిలపై బిజెపి, బిఆర్ఎస్ నేతల మొసలికన్నీరు

## రాజ్యాంగాన్ని మార్చి బిసి రిజర్వేషన్ లేకుండా

## చేయనున్న బిజెపి: పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** బిసిల మహాగర్జన సభకు హాజరుకాని బిజెపి నేతలకు బిసిల గురించి మాట్లాడే అర్హత లేదని 42శాతం రిజర్వేషన్ సాధనకు తోడ్పాటు అందించని తెలంగాణ బిజెపి నేతల్లారా ఖబడ్దార్ అని పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ హెచ్చరించారు. జంతర్‌మంతర్ ధర్నాలో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బిసిలపై బిజెపి, బిఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. కుల గణన నిర్వహించింది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రేవంత్ రెడ్డి అన్న విషయం బిజెపి బిఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలని కోరారు. కుల గణన సర్వేతో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని స్వోత్కర్షలు చెప్పుకున్నారు. ప్రధాని మోడీకి కనువిప్పు కలిగేలా బిసి మహాగర్జన ధర్నా జరుగుతోందని అన్నారు. భారత ప్రధాని మోదీ కళ్లు తెరవండి అన్ని రాష్ట్రాల నేతల కోరిక మేరకు బిసి బిల్లుకు మద్దతు ఇవ్వండి అని ఆయన సూచించారు. దేశంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన చెప్పారు. దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా కుల గణన నిర్వహించి బజనాభా 56 శాతానికి పైగా ఉన్నారని సర్టిఫికెట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం చిత్త శుద్ధితో కుల గణన చేసి చరిత్ర సృష్టించింది. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా ఉపాధిలో 42 శాతం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఆయన అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చేందుకు బిసి సంఘాల ఆధ్వర్యంలో కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆయన చెప్పారు. రేవంత్ రెడ్డి బిసి సంక్షేమం కోసం అపరిచితుడిలా( పాజిటివ్ కోణంలో)అవతారమెత్తి రాహుల్ గాంధీ ఆశయం మేరకు కుల గణన సర్వేను సంకల్పంతో పూర్తి చేశారని మహేష్ కుమార్ కొనియాడారు. అనేక ఒత్తిళ్లు ఉన్నా సామాజిక కోణంలో కుల సర్వే నిర్వహించి తీరుతానని సిఎం రేవంత్ రెడ్డి శపథం చేశారని గుర్తుచేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి చరిత్ర సృష్టించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని కితాబు ఇచ్చుకున్నారు. బిసిలకు న్యాయం జరగాలంటే కులగణన సరైన మార్గమని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో గుర్తించారు. దేశవ్యాప్తంగా కులగణ చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని వాపోయారు. కాంగ్రెస్ తెలంగాణలో శాస్త్రీయంగా విజయవంతంగా కులగణన చేపట్టినదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగి వారికి దక్కాల్సిన హక్కులు వారికి లభించేలా రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణలో నిర్వహించిన కులగణన సర్వే దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో కులగణన చేపట్టి పూర్తి చేసిన రాష్ట్రంలో తెలంగాణ చరిత్రలో నిలిచిపోయింది. కులగణనలో బిసి జనాభా 56 శాతానికి పైగా ఉందని నిర్ధారణ కావడంతో విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మార్చి 17వ తేదీన అసెంబ్లీలో తెలంగాణ ప్రభుత్వం బిల్లు ఆమోదించడం చారిత్రాత్మకం అని ఆయన అన్నారుపతిపక్షాలు అసత్యాలతో నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని వాపోయారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి తెరవెనుక బిజెపి, బిఆర్ఎస్‌లు ఒకటిగా ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరకు లోపాయికారి ఒప్పందంతో పనిచేశాయని ఆరోపించారు. కులగణనపై కూడా ఈ రెండు ప్రభుత్వాలు ఇదే తీరులో వ్యవహరిస్తూ బిసిలకు అన్యాయం చేసేందుకు సిద్ధమవుతున్నాయని విమర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం టికెట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రకటించినా బిఆర్ఎస్, బిజెపి నుండి దీనిపై ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసిన కులగణన లెక్కలు తప్పులతడకంటూ విమర్శిస్తున్న బిఆర్ఎస్ అందుకు చూపుతున్న వివరాలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను అధికారికంగా వెల్లడిరచకుండా, ఇప్పుడు అనధికార లెక్కలతో వాదించడం బిసిలపై వారికున్న కపట ప్రేమకు నిదర్శనం అని అన్నారు. కులగణన సర్వే కంటే సమగ్ర కుటుంబ సర్వేలో బిసి జనాభా అధికంగా ఉంటే బిఆర్ఎస్ పాలనలో స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి ఎందుకు తగ్గించారు..? అని ఆయన ప్రశ్నించారు.



బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

# బిఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్

## పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి, దోపిడీ విపరీతంగా పెరిగాయని భావించిన ప్రజలు కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంసైతం అనతి కాలంలోనే అదే మార్గంలో పాలన కొనసాగిస్తుందని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిల్లుల విడుదల కోసం 6-7 శాతం కమీషన్లు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుందన్నారు. మంత్రులు ఆయా జిల్లాల్లో కమీషన్ల కోసం ప్రత్యేకంగా కౌంటర్లు తెరిచినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల భూసేకరణతో పాటు, ఫ్యూచర్ సిటి పేరిట వేల ఎకరాలను పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో వేల ఎకరాల భూబ్యాంకు ఉంది. అయితే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటికి సంబంధించి 400 ఎకరాల భూమినే ఎందుకు అమ్మాలని చూస్తోందని ప్రశ్నించారు. హెచ్‌సియు భూముల విషయంలో విద్యార్థులు, విసి, రిజిస్ట్రార్, భారతీయ జనతా పార్టీతో పాటు పర్యావరణవేత్తలు, సామాజిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇవన్నీ పట్టించుకోకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ఆ భూములు యూనివర్సిటీకి చెందిన భూములని విద్యార్థులు, విసి, రిజిస్ట్రార్‌తో పాటు వివిధ సామాజిక సంఘాలు చెబుతున్నాయి. అటవీ, పర్యావరణ నిబంధనలను తుంగలో తొక్కుతూ, అరుదైన జీవజాతులకు ప్రమాదం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. హెచ్‌సియు భూములను నేషనల్ ఎన్విరాన్‌మెంట్ పార్క్‌గా డిక్లేర్ చేయాలి. పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే యత్నం వెనుక అవినీతి దాగి ఉందన్నారు. హెచ్‌సియు భూములను ప్రైవేట్ సంస్థలకు అప్పగించనివ్వం. బిజెపి దీనిపై పోరాటం కొనసాగిస్తుందన్నారు. భూముల అమ్మకంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ప్రారంభమవుతుందన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకించేవాళ్లు ముస్లిం ద్రోహులేనని, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అడ్డుకునే ప్రయత్నం చేస్తే, వారే ముస్లిం పేదల హక్కులకు ద్రోహం చేస్తున్న వారవుతారని అన్నారు.

# హెచ్‌సియు భూముల వేలాన్ని నిలువరించండి

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బిఆర్ఎస్ ఎంపిల వినతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 2:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయు) భూములను వేలం వేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలను వెంటనే నిలువరించాల్సిందిగా బీఆర్ఎస్ ఎంపీలు కె.ఆర్.సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావులు కేంద్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ రవిచంద్ర, విప్ దామోదర్ రావులు బుధవారం ఢిల్లీలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో భేటీ అయ్యారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో నెలకొన్న సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన విలువైన భూములలో 400 ఎకరాలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఎంపీలు మంత్రికి వివరించారు. ఈ భూములలో చెరువులు, కుంటలతో పాటు అరుదైన వృక్ష జాతులు, జింకలు, నెమళ్లు, సరీసృపాలతో జీవ వైవిధ్యం నెలకొని ఉందని, పరిసర ప్రాంతాల వారికి స్వచ్ఛమైన సహజవాయువు దొరుకుతున్నదన్నారు. ఎంతో విలువైన, తమ యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాలకు గాను ఉన్న ఈ భూములను వేలం వేయకుండా నిలువరించాలని కోరుతూ విద్యార్థులు, మేధావులు ఆందోళన బాట పట్టిన విషయాన్ని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావులు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి తెచ్చారు. మంత్రి వెంటనే స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎంపీలకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, బీఆర్‌ఎస్వీ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, తుంగబాలు, సెంట్రల్, ఉస్మానియా యూనివర్సిటీలకు చెందిన పలువురు విద్యార్థి నాయకులు ఉన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

## ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ

## ముఖ్యకార్యదర్శి ఎం దానకిషోర్

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును ప్రభుత్వం పొడిగించింది. ఏప్రిల్ నెలా ఖరు వరకు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్య దర్శి ఎం దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు జి ఓ 182 ను జారీ బుధవారం జారీ చేశారు. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజి స్ట్రేషన్ చేసుకునేవీలు ప్రభుత్వం కల్పించిన విషయం తెలిసిందే. ఎల్ఆర్ఎస్ ఫీజును 25 రాయితీతో చెల్లించేందుకు మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. తాజాగా ఆ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా మొత్తం దరఖాస్తులు 25,67,107 అందగా, అందులో ఫీజు చెల్లించాలంటూ 20,00,495 ఫీజు నోటీసులు పంపించారు. వారిలో 4,58,680 మంది మాత్రమే ఫీజును చెల్లించారు.



విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

# మహిళపై అత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

## బాధిత మహిళకు ప్రభుత్వపరంగా అండగా నిలుస్తాం..

## ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌తో కలిసి ఊర్కొండ అత్యాచార విషయంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అత్యాచారం చేసిన నిందితులను కస్టడీలోకి తీసుకున్నామని, ఏ చట్టాలు అయితే వర్తిస్తాయో అన్ని సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా నిందితులను రిమాండ్‌కు తరలించారని మంత్రి పేర్కొన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా జీవిత ఖైదు పడే విధంగా కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి ఘటనలు జరగడం చాలా బాధాకరమని, నాగరిక సమాజంలో పశువుల్లాగా ప్రవర్తించడం ఎవరు కూడా సహించారన్నారు. అలాంటి వారిని సమాజం పూర్తిగా బహిష్కరిస్తుందన్నారు. ముఖ్యంగా ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వపరంగా, పోలీస్ శాఖ పరంగా సమాజంలో ఉండే ప్రతి వ్యక్తి బాధ్యతపరంగా వివరించి ఇలాంటి కామాంధుల నుంచి మహిళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇటువంటి దుర్ఘటనను మళ్లీ జరగకుండా భక్తులు వచ్చే దేవాలయాలు, నాగర్‌కర్నూల్ ట్యాంక్‌బండ్ వంటి ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి పోలీస్ పహారా చేసే విధంగా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డి. ఎస్. పి బుర్రి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశం

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అధ్యక్షతన రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషా, వేముల అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు క్రాంతి కిరణ్, కుమ్మరి శంకర్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అంబేద్కర్ జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తిదాయక జీవితాన్ని ప్రజలకు చేరువ చేసేలా, విద్యార్థులకు, యువతకు, ప్రజలకు అంబేద్కర్ సందేశాన్ని ప్రచారం చేసేలా, అంబేద్కర్ సంకల్పాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ కన్వీనర్‌గా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్‌ను పార్టీ నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయడానికి బిజెపి ఎస్సీ మోర్చా కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# రాహుల్‌గాంధీ దేశానికి దిక్సూచి



## సర్వాయి పాపన్న స్ఫూర్తితో 42 శాతం రిజర్వేషన్ పోరాటం

## ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సర్వాయి పాపన్న వర్ధంతి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** సామాజిక న్యాయం పోరాటానికి సర్వాయి పాపన్న నాయకత్వం వహించినారని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి బుధవారం నిర్వహించారు. సర్వాయిపాపన్న వర్ధంతి సభలో మంత్రి పొన్నం మాట్లాడుతూ గోల్కొండ రాజ్యంపై తిరుగుబాటు చేసి గోల్కొండ రాజ్యంలోని అనేక కోటలను వరుసగా జయించారని గోల్కొండ ఖిలాను కూడా చుట్టు ముట్టారని గుర్తుచేసు కొన్నారు. సర్వాయి పాపన్న సైన్యంలో అన్ని వర్గాల బహుజనులను ఉంచుకున్నారని ఆయన స్ఫూర్తితోనే మనం అందరం కలిసి ముందుకు పోవాలని హితవు చెప్పారు. తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ దిక్సూచి ఆయన మార్గదర్శకంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా నడుస్తోందని అన్నారు. బిసి అనే నినాదంతో తమిళనాడు పోరాటస్ఫూర్తితో 9వ షెడ్యూల్‌లో 42శాతం రిజర్వేషన్ చేర్చాలని ఆయన కోరారు. రాజ్యాంగంలో మార్పుచేసి సాధించలేనిది ఏదీలేదని ఆయన అన్నారు. ఇబిసికి 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి 50శాతం మించి ఇచ్చారని తెలిపారు.

తెలంగాణ శాసనసభలో బిజెపి, బిఆర్ఎస్ బేష రతుగా మద్దతు తెలిపాయని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతీయస్థాయిలో కూడా బిజెపి బిఆర్ఎస్ మద్దతు ఇవ్వాలని కోరారు. అందరం ముక్తకంఠంతో ముందు సాగాలని పొన్నం అన్నారు. బిసి సంక్షేమ మంత్రిగా దేశం లోని అన్ని పార్టీలలోని బిసి ఎంపిలు 42 శాతం బిసి రిజర్వేషన్‌కు మద్దతు పలుకాలని కోరారు. కార్యక్రమంలో సహచర మంత్రులు కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు పాపన్నచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# బిసి రిజర్వేషన్లపై సిఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదు

## ఓటు బ్యాంకుగానే బిసిలను చూస్తున్నారు

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లు కల్పించడంలో రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని తాము ముందు నుండే చెప్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అది మరోసారి ఇప్పుడు నిరూపితమైందని అన్నారు. బిసి రిజర్వేషన్ల పేరు చెప్పి బుధవారం ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర బిసి సంఘాల ముసుగులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నాకు దిగడం అర్థమవుతుందన్నారు. బిసిలను కేవలం ఓటుబ్యాంకుగానే చూస్తున్న రేవంత్ రెడ్డికి వారిని వాడుకొని వదిలేయాలన్న ఆలోచనే తప్పితే వారి అభివృద్ధి కాదన్నారు. బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని మీరు హామీ ఇచ్చి ఇప్పుడు కేంద్రంపై నెపం ఎలా నెడుతారు? బిసి రిజర్వేషన్ల పెంపు మీ పరిధిలో లేకపోతే, ఎలా హామీ ఇచ్చారు? బిసి రిజర్వేషన్లు పెంచడం ఇష్టం లేకనే రేవంత్ రెడ్డి ఈ డ్రామాలాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి అసలైన బిసి ద్రోహి. కాంగ్రెస్



నాయకుడు రాహుల్ గాంధీయే రేవంత్ రెడ్డి వెనకుండి ఈ డ్రామాలు ఆడిస్తున్నాడు. ఒక బిసి వ్యక్తి ప్రధానమంత్రి అయితే జీర్ణించుకోలేక నరేంద్ర మోడీని రాహుల్ గాంధీ అసభ్యంగా తూలనాడిన విషయాన్ని బిసిలు ఇంకా మరచిపోలేదు. మోడీ అనే ఇంటి పేరున్న వారంతా దొంగలే అంటూ రాహుల్ గాంధీ తన బిసి వ్యతిరేకతను బాహాటంగానే చాటుకున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. కాంగ్రెస్ ముందు నుంచీ బిసిల రిజర్వేషన్లను అడ్డుకుంటూ వచ్చింది. తొలి ప్రధాని నెహ్రూ బిసి రిజర్వేషన్లను అడ్డుకున్నారు. ఇందిరా గాంధీ కూడా బిసి రిజర్వేషన్ల అమలును తొక్కిపెట్టారు. మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని నాటి ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రయత్నిస్తే, నాడు రాజీవ్‌గాంధీ పార్లమెంటు వేదికగానే తీవ్రంగా వ్యతిరేకించారు. వారి వారసత్వంలోనే రాహుల్ గాంధీ బిసి వ్యతిరేకతను నరనరాన నింపుకొన్నారు. రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లను అడ్డుకునేందుకు రేవంత్ రెడ్డిని ముందు పెట్టి రాహుల్ గాంధీ డ్రామాలు ఆడిపిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి బిసిలకు ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదు. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో బిసి రిజర్వేషన్లు పెంచుతామని చెప్పారు, తర్వాత మరచిపోయారు. ప్రజల నుంచి ముఖ్యంగా బిసిల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో మరో గత్యంతరం లేక 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లును పాస్ చేశారు తప్పితే, బిసిల బాగు కోరి కాదు. బిసి సంక్షేమం కోసం ఏడాదికి రూ.20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామన్నారు. బిసి ద్రోహులైన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బిసిలపై కపటప్రేమ ప్రకటిస్తూ ఎన్నికల్లో బిసిలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలనుంచి ప్రజల దృష్టి మళ్లించే రాజకీయ కుట్రలు చేస్తున్నారు.

# బిసి గర్జన కాదు.. కాంగ్రెస్ మాయగర్జన

## కాంగ్రెస్ హయాంలో బిసిలకు అన్యాయం

## మళ్లీ అదే నాటకం: బిజెపి ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ల అంశాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ, బిసిలను మరోసారి మోసం చేయడానికి కుట్రపన్నుతోందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న కాంగ్రెస్ పార్టీ ప్రకటన పూర్తి మోసపూరితమైనదన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా పోరుగర్జన పేరుతో కాంగ్రెస్ పార్టీ మరో రాజకీయ డ్రామాకు తెరలేపిందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రను పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఎన్నడూ న్యాయం చేయలేదని స్పష్టంగా కనిపిస్తుంది. 1952లో తెలంగాణలో 102 శాసనసభ స్థానాల్లో బిసిలకు కేవలం 9 సీట్లు మాత్రమే ఇచ్చింది. 2023లో కూడా కాంగ్రెస్ పార్టీ బిసిలకు కేవలం 22 టిక్కెట్లు మాత్రమే ఇచ్చి వారి హక్కులను కాలరాస్తూ వచ్చింది. ఇక ఇప్పుడు, బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న నినాదం కాంగ్రెస్ పార్టీ బిసిలను మభ్యపెట్టేందుకు వేస్తున్న కొత్త పథకం మాత్రమే అన్నారు. 9వ షెడ్యూల్‌లో బిసి రిజర్వేషన్ల అంశం కాంగ్రెస్ చేస్తున్న రాజకీయ డ్రామా అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకు బిసి



రిజర్వేషన్లను పెంచే పూర్తి అధికారముందన్నారు. అసలు 9వ షెడ్యూల్ అడ్డుగా లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఈ అంశాన్ని అమలు చేయొచ్చునన్నారు. అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ అనవసరంగా 9వ షెడ్యూల్ అంశాన్ని లేవనెత్తడం, దీన్ని ఓ రాజకీయ అస్త్రంగా మార్చి ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. 1973 తర్వాత 9వ షెడ్యూల్‌లో చేర్చిన ఏ అంశంపైనా సుప్రీంకోర్టుకు న్యాయ సమీక్ష చేయడానికి అధికారముందన్నారు. ఈ నేపథ్యంలో బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా రక్షణ కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ చెబుతున్నది పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నమే అన్నారు.

# పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో 6,740 చలివేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రోజురోజుకు ఉష్ణోగ్రతలు అధిక కావడంతో తాగు నీటి ఎద్దడి నివారణకు పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క అదేశాల మేరకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా వివిధ పనులు నిమిత్తం గ్రామాల్లో బయటకు వచ్చేవారు త్రాగు నీటి సమస్యను ఎదుర్కోకుండా పలు ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 4818 చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేసింది. దాంతో అంచనాలకు మించి గ్రామ పంచాయితీల్లో 6740 చలివేంద్రాలను పంచాయితీరాజ్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు.

ఈ చలివేంద్రాలకు నీటి సరఫరా బాధ్యతను మిషన్ భగీరథ అధికారులు తీసుకోకగా వాటి నిర్వహణ బాధ్యతను డిపివో, ఎంపడివోలు చూస్తున్నారు. ఆదిలాబాద్‌లో 124, భద్రాచలం కొత్తగూడెంలో 413, హన్మకొం 141, జగిత్యాల 951, జనగాం, 208, జయశంకర్ భూపాలపల్లిలో 240, జోగులాంబ గద్వాల్ 213, కామారెడ్డి 328, కరీంనగర్ 191, ఖమ్మం, 458, కుమ్రం భీం ఆసిఫాబాద్ 99, మహబూబాద్ 99, మహాబూబ్‌నగర్ 176, మంచిర్యాల 67, మెదక్ 97, మేడ్చెల్ మల్కాజిగిరి 34, ములుగు, 210, నాగర్ కర్నూలల్ 53, నల్గొండ 201, నారాయణ పేట 276, నిర్మల్ 192, నిజామాబాద్ 324, పెద్దపల్లి 292, రాజన్న సిరిసిల్ల 119, రంగారెడ్డి 76, సిద్దిపేట 398, సంగారెడ్డి 64, సూర్యాపేట 152, వికాబాద్ 135, వనపర్తి 145, వరంగల్ 81, యాదగిరి భువనగిరలలో 89 చలివేంద్రాలను పంచాయితీరాజ్ అధికారులు ఏర్పాటు చేశారు.

# మొగలాయిలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పాపన్న



## పర్యాటక సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** మొగలాయుల పాలనకు వ్యతిరేకంగా పోరా టం చేసి వీరమరణం పొందిన యోధుడు పాపన్న అని పర్యాటక సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గాంధీభవన్‌లో బుధవారం పిసిసి కల్లు గీత కార్మిక విభాగం చైర్మెన్ కేశం నాగరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు పాపన్న చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ బహుజనుల రాజకీయ స్వావలంబన కోసం పోరాటం చేసిన వీరుడు అని కీర్తిం చారు. సర్వాయి పాపన్న 3 వందల యేళ్ల క్రితం మొగలాయుల పాలనపై తెరుగుబాటు కోసం బహుజనులను ఏకం చేసి 18 కోటలను జయించారని చరిత్రను మంత్రి జూపల్లి గుర్తుచేసు కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూపంలో ఇప్పుడు సర్వాయి పాపన్న తిరిగి బహుజనుల కోసం వచ్చాడు అని ఆయన నిర్వచించారు. బిసి లకు మేలు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ప్రతిన పూనారని ఆయన అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చారు అని ఆయన వివరించారు. బిసిల రిజర్వేషన్‌తో సిఎం రేవంత్‌రెడ్డి బిసిలకు అండగా ఉన్నారు పాపన్న ఆలోచనలతో బిసిలకు మంచి చేయాలని నవయుగ పాపన్న వారసుడిగా రేవంత్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. కార్య క్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రా జేష్‌రెడ్డి తెలంగాణ కల్లుగీత విభాగం చైర్మన్ నాగ రాజుగౌడ్, కొండ్రు నలిపిగౌడ్, రేవతిగౌడ్, దుర్గేష్ గౌడ్, నాసగోని రాజయ్యగౌడ్, మురళీగౌడ్, నరేష్‌గౌడ్ సుధీర్ కొక్కొండ పలువురు నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## మార్చిలో 15 మంది ప్రభుత్వ ఉద్యోగులపై
# ఎసిబి కేసులు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఏప్రిల్ 2:**అవినీతి నిరోధక శాఖ చేపట్టిన దాడులలో మార్చి నెలలో 15 కేసులు నమోదు చేసి విచారించినట్లు ఏసీబీ డైరెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. మార్చి నెల వివరాలను వెల్లడిస్తూ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. 12 ట్రాప్ కేసులు, 2 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు,1 తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగితో సహా 15 మంది ప్రభుత్వ ఉద్యోగులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు పేర్కొన్నారు. ఏసీబీ తనిఖీల్లో రెవెన్యూ,హోం, మున్సిపల్, ఇంధనం,విద్య, ఆరోగ్యం,వైద్య,రవాణా,వ్యవసాయం,సహకార వంటి వివిధ విభాగాల ట్రాప్ కేసుల్లో రూ.3లక్షల 28వేల మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జనవరి-మార్చి త్రైమాసికంలో 52 కేసులను నమోదు చేసిందని, 37 ట్రాప్ కేసులు, 4 అసమాన ఆస్తుల కేసులు, 4 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 3రెగ్యులర్ ఎంక్వైరీలు,1 సర్‌ప్రైజ్ చెక్, 3 డిస్క్రీట్ ఎంక్వైరీలు చేసినట్లు తెలిపారు. ఆరుగురు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో పాటు 55 మంది ప్రభుత్వ ఉద్యోగులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు తెలిపారు. ట్రాప్ కేసుల్లో రూ.12 లక్షల మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.వివిధ విభాగాల డిఏ కేసులో రూ.4 కోట్ల80లక్షల పైచిలుకు విలువైన ఆస్తులను వెలికి తీసినట్లు పేర్కొన్నారు.

## హెచ్‌సియులో పర్యావరణ వ్యవస్థకు కోలుకోలేని నష్టం
### రాష్ట్ర అటవీ శాఖకు బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఏప్రిల్ 2:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భాగమైన కంచ గచ్చిబౌలిలోని భూములలో పర్యావరణ వ్యవస్థకు తెలంగాణ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కోలుకోలేని నష్టం చేసిందని, వారి చర్యలతో పర్యావరణానికి తీరని నష్టం ఏర్పడబోతుందని బిఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. హెచ్‌సియులో అడవులను తొలగించడంపై బుధవారం తెలంగాణ అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వైల్డ్‌లైఫ్ చీఫ్ వార్డెన్ మెరూకు అరణ్య భవన్‌లో ఫిర్యాదు చేశారు. అటవీ సంరక్షణ చట్టం 1980,వన్యప్రాణుల రక్షణ చట్టం 1972 ఉల్లంఘన-నివారణను పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకోవాలని కోరారు. అరణ్య భవన్‌కు వెళ్లిన వారిలో బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ చిరుమళ్ల రాకేశ్, డాక్టర్ కురువ విజయ్‌కుమార్, కిశోర్‌గౌడ్, మన్నెగోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఆర్సీబిపై అలవోకగా గుజరాత్ విక్టరీ
### 8 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ విజయం

**బెంగళూరు, ఏప్రిల్ 2:** ఐపిఎల్ 2025 సీజన్‌లో 14వ మ్యాచ్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకు సొంత గడ్డపైనే షాక్ తగిలింది. ఎనిమిది వికెట్ల తేడాతో ప్రత్యర్థిజట్టు గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. 13 బంతులు మిగిలి ఉండగానే గుజరాత్‌జట్టు విక్టరీ నమోదుచేసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగలూరు జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 169 పరుగులుచేసింది. తర్వాత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ టైటాన్స్ రెండు వికెట్లనష్టానికి 170 పరుగులు చేసి విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు గుజరాత్ బౌలర్లు చుక్కలుచూపించారు. టాస్‌గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్ ఆర్సీబీని నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లను పగేసి 169 పరుగులకే పరిమితంచేసింది. గుజరాత్ పేసర్ హైదరాబాదీ క్రికెటర్ మహ్మద్ సిరాజ్ కీలకమైన మూడు వికెట్లుతీసి ఆర్సీబీ టాప్ ఆర్డర్‌ను వణికించాడు. ఒకదశలో 48 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయి కష్టాల్లోపడిన ఆర్సీబీ 150 పరుగులయినాచేస్తుందా అన్న సందేహాలు వచ్చాయి. ఈ తరుణంలో లివింగ్‌స్టన్ జితేశ్ శర్మలు మంచి ఇన్నింగ్స్‌తో స్కోరు బోర్డును గాడిలోపెట్టారు. లివంగ్‌స్టన్ 40 బంతుల్లో 54 పరుగులుచేస్తే వీటిలో ఐదు భారీ సిక్స్‌లు ఒక ఫోర్‌కూడా ఉంది. జితేష్‌శర్మసైతం 21 బంతుల్లో 34పరుగులుచేసాడు. చివరిలో టిమ్‌డేవిడ్‌కేవలం 17 బంతుల్లో 32పరుగులుచేసి టీమ్‌స్కోరును 169వరకూ చేర్చగలిగాడు. మొన్నటివరకూ ఆర్సీబికి ఆడిన సిరాజ్ ఈసీజన్‌లో ఆతడిని రిటైన్‌చేసుకోలేదు. మొదటిసారి గుజరాత్ తరపున ఆడుతున్న సిరాజ్ మొదటిసారి ఆర్సీబీపై ఆడుతుం డటంతో అందరికళ్లు సిరాజ్‌పైనే పడ్డాయి. 4 ఓవర్లలో 19 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లుతీసాడు. ఓపెనర్ పిల్‌సాల్ట్, దేవ్‌దత్‌పడిక్కల్, లివింగ్‌స్టన్‌లను ఔట్‌చేసాడు. కచ్చితంగా ఆర్సీబీపై రివెంజ్ తీర్చుకున్నాడన్న కామెంట్లు ఆర్సీబీ ఫ్యాన్స్‌నుంచి వచ్చాయి. గుజరాత్ బౌలర్లలో సాయికిశోర్; ప్రసిద్‌కృష్ణ చెరో రెండు వికెట్లు తీసారు. ఇషాంత్‌శర్మ ఒక వికెట్ తీసాడు. ఇక గుజరాత్‌జట్టులో జోస్‌బట్లర్ 39 బంతుల్లో ఐదు ఫోర్లు, ఆరు సిక్స్‌లతో 73 పరుగులుచేస్తే మరో బ్యాటర్ సాయిసుదర్శన్ 49 పరుగులుచేసాడు. 36 బంతుల్లో ఏడు ఫోర్లు ఒక సిక్స్ సాధించాడు. రూథర్‌ఫర్డ్ 18 బంతుల్లో 30 పరుగులుచేసాడు. తొలివికెట్‌గా 32పరుగుల వద్ద కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఔట్ అయ్యాడు. ఐదో ఓవర్‌లో భువనేశ్వర్‌వేసిన మూడో బంతిని సిక్సర్‌గా గిల్ ఆ తర్వాత బంతినిసైతంభారీ షాట్‌కు యత్నించి లివింగ్‌స్టోన్‌కు క్యాచౌట్ అయ్యాడు. బెంగళూరు బౌలర్లలో భువనేశ్వర్‌కుమార్, జోష్ హేజిల్‌వుడ్ చెరొక వికెట్‌తీసారు. ఆడుతూ పాడుతూ అలవోకగా గుజరాత్‌జట్టు ఆర్సీబీని చిత్తుచేసింది. ఈ గెలుపుతో పాయింట్లపట్టికలో గుజరాత్ నాలుగోస్థానానికి వచ్చింది. టాప్‌ప్లేస్‌లో ఉన్న ఆర్సీబీ మూడో స్థానానికి పడిపోయింది.

## ఎపిలో పెరిగిన జీఎస్టీ నికర వసూళ్లు
### గతేడాది కంటే 8.3 శాతం అధికం

**విజయవాడ ఏప్రిల్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో జీఎస్టీ వసూళ్ళు పెరిగాయి,,గత ఏడాదితో పోల్చితే, ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ నికర వసూళ్లు 8.35% ఎక్కువగా నమోదైనట్లు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు.ఎ వెల్లడించారు.ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ నికర వసూళ్ల రూ.3116 కోట్లకు చేరుకున్నాయి. గత 11 నెలల్లో ఇదే అత్యధికం. 2024 మార్చితో పోల్చితే, ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ నికర వసూళ్లు 8.35% ఎక్కువగా నమోదైనట్లు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు.ఎ వెల్లడించారు.

ఆర్థిక సంవత్సరానికి సంచిత నికర రెవెన్యూ వసూళ్ల 5.09% పెరిగాయి. వ్యూహాత్మక, మెరుగైన విధానాల అమలు ద్వారా 2025 మొదటి త్రైమాసికంలో జీఎస్టీ వసూళ్లలో మంచి వృద్ధి కనిపించింది. 2017 లో ఏపీ జీఎస్టీ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి మార్చి నెలకు సంబంధించిన నికర జీఎస్టీ వసూళ్లలో ఈ ఏడాది మార్చిలోనే గరిష్ఠ ఆదాయం వచ్చింది. 2024 అక్టోబరులో రూ.2820 కోట్లు, నవంబరు-రూ.2843 కోట్లు, డిసెంబరు-రూ.2524 కోట్లు, 2025 జనవరి-రూ.2904 కోట్లు ఫిబ్రవరిలో రూ.2937 కోట్ల చొప్పున జీఎస్టీ వసూలైంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రాథమిక ధరలో తగ్గుదల, విధానపరమైన మార్పుల కారణంగా పెట్రోలియం, ఉత్పత్తుల రెవెన్యూ తగ్గి, సవాళ్లు ఎదురయ్యాయి. అయినప్పటికీ మొత్తం పన్ను వసూళ్లు సానుకూలంగానే ఉన్నాయి.

# సెంట్రల్ వర్సిటీ నుంచి ఒక్క ఇంచ్ భూమి కూడా తీసుకోలేదు
### ప్రభుత్వభూమి ప్రైవేటుపరం కాకుండా సిఎం రక్షించారు
### గాంధీభవన్‌లో పర్యాటక, అబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించింది కాదని, ఆ విశ్వవిద్యాలయం నుంచి ఒక్క సెంటు భూమిని కూడా తీసుకోలేదని అని పర్యాటక, సాంస్కృతిక,అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై గాంధీ భవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ చెట్లు పెరిగితే అడవి అయిపోతుందా అని బేలగా ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పులులు,జింకలు ఇబ్బంది పెడుతున్నారని బిజెపి బిఆర్ఎస్ నాయకులు తప్పపడుతున్నారని ఎకసెక్కాలు చేశారు. రాజకీయ లబ్ది కోసం ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు విద్యార్థులను పావులుగా వాడుకుంటున్నాయని ఆవేదన చెందారు. రాష్ట్రంను అప్పుల కుప్పగా చేసిన బిఆర్ఎస్, దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించని బిజెపి వలలో పడవద్దని జూపల్లి విద్యార్థులకు హితవు పలికారు. ఇరువైపేళ్ళుగా న్యాయస్థానంలో వివాదంలో ఉన్న కంచ భూముల విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని విమర్శించారు. ఆ ప్రభుత్వ భూములను కాపాడేందుకు అప్పుడు ఎందుకు ప్రయత్నాలు చేయలేదని కృష్ణారావు ప్రశ్నించారు. ఆ భూములను కాజేసేందుకు ప్రైవేట్ వ్యక్తులకు కొమ్ముకాసేలా వ్యవహరించారని ఆరోపించారు.అందుకే గతంలో నోరు మెదపలేదని మంత్రి ఆపాదించారు. పాత్రదారులు, సూత్రదారులు ఎవరో ప్రజలకు తెలుసునని అన్నారు. ఎంతో విలువైన కంచ భూములను ప్రైవేట్ వ్యక్తుల పరం కాకుండా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం న్యాయస్థానాల ముందు బలమైన వాదనలు వినిపించిందని, ఈ నేపథ్యంలోనే ఆ భూములు ప్రభుత్వానికి దక్కాయని ఆయన పేర్కొన్నారు. అప్పుడు ప్రయివేట్ కంపెనీకి 400 ఎకరాలు వెళ్తే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ఇబ్బంది అనిపించలేదని, ఆ భూములు ఇప్పుడు ప్రభుత్వం పరమైతే గగ్గోలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడం, రాష్ట్ర ఆదాయం పెంచేలా కంచ భూములను టీజీఐఐసీకి అప్పగించిందని, హైటెక్ సిటీ, ఫైనాన్స్ డిస్ట్రిక్ట్ తరహాలో ఆ ప్రాంతంలో సంస్థలను నెలకొల్పి రాష్ట్రానికి మేలు జరిగేలా చూస్తామని జూపల్లి తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో రూ. 31 వేల కోట్ల విలువైన 453 ఎకరాల ప్రభుత్వ భూములను అమ్మిందని, అప్పుడు ఇల్లు గుల్ల చేసి, ఇప్పుడు పెడబొబ్బలు పెడుతుందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా వేల కోట్ల రూపాయాల విలువ చేసే భూములను బీఆర్ఎస్ పార్టీకి కేటాయించుకున్నారని, దేశంలో ఏ పార్టీకి రాని పార్టీ పండ్స్ బీఆర్ఎస్‌కే ఎలా వచ్చాయని నిలదీశారు. ప్రభుత్వ ఆస్తులను, ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు ధారదత్తం చేసిందని, ఇప్పుడు అదే బిజెపి నేతలు తెలంగాణలో అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో అటవీ నిర్మూలనలో బిజెపి కేంద్రసర్కార్ రికార్డులు సృష్టించిందని ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో 16 లక్షల ఎకరాల అడవిని నాశనం చేసిన అధికార బిజెపి కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై మాట్లాడే నైతిక హక్కు ఉందా? అని ప్రశ్నించారు10 లక్షల మందితో బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ పెడుతామని చెప్పుతోందని, దాని నిర్వహణకు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలన్నారు. ఇంత సంపద ఎక్కడి నుంచి వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చరణ్ కౌశిక్, నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.



బుధవారం కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

# పేమెంట్‌పై పేటెంట్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది
### మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఏప్రిల్ 2:**కాంగ్రెస్‌లోని మంత్రులు పేమెంట్లతో పదవులు పొందారని, పేమెంట్‌పై పేటెంట్ కాంగ్రెస్‌కే దక్కుతుందని బిఆర్ఎస్ నేత,మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియా సమావేశం లో మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీని కాపాడుకునేందుకు పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీ ఛార్జిని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.
సోషల్ మీడియా, మీడియా, రైతులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుందని మండిపడ్డారు. విద్యార్థులు,యువత మద్దతుతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం 1969లో వచ్చాక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వచ్చిందని,సెంట్రల్ యూనివర్సిటీని కాపాడుకు నేందుకు విద్యార్థులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ అంటేనే కేసులు, లాఠీఛార్జిలు మంత్రులు అక్కసు వెళ్లగక్కి విద్యార్థులను అవమానించి పెయిడ్ బ్యాచ్ అని మాట్లాడారన్నారు. పెయిడ్ బ్యాచ్ సీఎం, మంత్రులు విద్యార్థులు పెయిడ్ బ్యాచ్ అయితే కేసులు, లాఠీఛార్జిలు భరిస్తారా ? అంటూ ధ్వజమెత్తారు. పీసీసీ, సీఎం, మంత్రి పదవులు పేమెంట్‌తోనే అవుతున్నాయని ప్రజలకు తెలుసునన్నారు. పేమెంట్ మీద పేటెంట్ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.
పేమెంట్లతోనే కాంగ్రెస్ నేతలకు పదవులు వచ్చాయని,కాంగ్రెస్ పార్టీలో ఉన్న మంత్రులు పేమెంట్లతో పదవులు పొందారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేతలు ప్రజల నుంచి వచ్చిన వాళ్లు కాదన్నారు.
తమిళనాడు కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం సీహెచ్‌సీయూ విద్యార్థులకు సైతం అండగా నిలిచారని, కార్తీ చిదంబరం సైతం పేమెంట్‌తోనే మాట్లాడా? అంటూ ప్రశ్నించారు. ప్రకాశ్ రాజ్, ధ్రువ్ రాఠీ పేమెంట్ తోనే మాట్లాడారా ?అని ప్రశ్నించారు.
2012 సెప్టెంబర్ 16న సీహెచ్‌సీ భూములు ప్రైవేటు వ్యక్తులకు చంద్రబాబు ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ అడ్డం పడుతున్నాయని టీడీపీలో ఉన్న సమయంలో రేవంత్‌రెడ్డి అన్నారని పేర్కొన్నారు. గురువు మొదలుపెట్టిన పేమెంట్‌ను శిష్యుడు సిఎం రేవంత్‌రెడ్డి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.


# త్వరలో ఇన్‌స్టెంట్ బీర్‌కేఫ్‌లు
### 13 వేల మందికో కేఫ్
### హెచ్‌ఎండిఏ పరిధిలో 100 కేఫ్‌లు
### ప్రణాళికలు సిద్ధం చేస్తున్న ఎక్సైజ్ శాఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ఖజానాను మరింత పరిపుష్టం చేసేందుకు ఎక్సైజ్‌శాఖ బీరు పథకాన్ని అమల్లోకి తెస్తున్నది. ఇందుకు సంబంధించి నిబంధలను సవరించేందుకు సంబంధిత అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నగరంలో ప్రతి 5 కిలోమీటర్ల దూరంలో, గ్రామీణ జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 30 కిలో మీటర్లకు ఒకటి చొప్పున మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింనట్లు తెలిసింది.ఈ మేరకు ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం విదివిధానాలు రూపొందించినట్లు సమాచారం.హైదరాబాద్‌లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం మైక్రోబ్రూవరీల ఏర్పాటుకు దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఈ ఏడాది కనీసం 100 మైక్రో బ్రూవరీలనైనా ఏర్పాటు చేసే దిశ గా ఔత్సాహిక వ్యాపారులను ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను నిర్దేశించినట్టు సమాచారం. మైక్రో బ్రూవరీల లైసెన్స్ ఫీజు ప్రస్తుతం రూ.3 లక్షలు ఉండగా.. దాన్ని రూ.5 లక్షలకు పెంచాలని నిర్ణయించినట్టు తెలిసింది. తెలంగాణలో ప్రతి 13వేల మందికి ఒకటి చొప్పున కేఫ్ ఏర్పాటు చేసే విధంగా ఎక్సైజ్ నిబంధనలను సవరిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో ప్రస్తుతం ఆరు బ్రూవరీలు ఉంగా వీటి నుంచి ప్రతి సంవత్సరం 6,500 లక్షల బీర్ కేసులు ఉత్పత్తి అవుతున్నాయి.ఇందులో 2,500 లక్షల కేసులు ఒక్క హైదరాబాద్‌లోనే విక్రయిస్తున్నట్టు ఎక్సైజ్ నివేదికలు చెప్తున్నాయి. మైక్రో బ్రూవరీ నుంచి అప్పటికప్పుడు తయారై నేరుగా గ్లాసులోకే బీరు వచ్చేస్తుంది. కాగా, నివాస ప్రాంతాల్లో 1,000 లీటర్ల ఫ్రెష్ బీర్‌ను ఉత్పత్తి చేయగలిగి, విక్రయించే సామర్థ్యం ఉన్నచోట మైక్రో బ్రూవరీలను అనుమితించేలా ని బంధనలు సవరిస్తున్నట్టు సమాచారం.

# రామగుండం ఫెర్టిలైజర్స్‌కు రూ.510 కోట్ల లాభం
### 2024-25లో 11.95 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రామగుండం ఫెర్టిలైజర్స్‌అండ్ కెమికల్స్ మిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్) 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.510 కోట్ల లాభం ఆర్జించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 11.95 లక్షల టన్నుల యూరియాను ఉత్పత్తి చేసినట్లు సంస్థ అధికారులు వెల్లడించారు. ఉత్పత్తి చేసిన యూరియాను అంతే మొత్తంలో వివిధ రాష్ట్రాలకు సరఫరా చేయగా, రూ.5,300 కోట్ల టర్నోవర్ సాధించింది. ఉత్పత్తి చేసిన యూరియాలో తెలంగాణకు 4,68,954.76 టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 1,78,363.39 టన్నులు, కర్ణాటకకు 1,91,288.07 టన్నులు, మహారాష్ట్రకు 82,986.39 టన్నులు, చత్తీస్‌ఘడ్‌కు 60,640.38 టన్నులు, తమిళనాడుకు 1,01,520.99 టన్నులు, మధ్యప్రదేశ్‌కు 1,11,167.19 టన్నుల చొప్పున సరఫరా చేసింది. అదే 2023 -24 ఆర్థక సంవత్సరంలో 11.19 లక్షల టన్నుల యూరియాను ఉత్పత్తి చేయగా. తద్వారా రూ.441 కోట్ల లాభాన్ని ఆర్జించింది. ఈ లెక్కన గతేడాదితో పోల్చితే 76 వేల మెట్రిక్ టన్నులను అధిక ఉత్పత్తి చేసి, రూ.69 కోట్ల లాభం అదనంగా పొందగలిగిందని రామగుండం జనరల్ మేనేజర్ ఉదయ్ రాజహంస తెలిపారు. కాగా భవిష్యత్‌లో ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# మునుపటి కంటే పెరిగిన సాగు విస్తీర్ణం
### అంచనాలకు మించిన దిగుబడులు
### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గతంలో కంటే సాగు విస్తీర్ణం పెరిగిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో ఫలితంగా వివిధ పంటలకు సంబంధించిన దిగుబడులు అంచనాలకు మించి అవుతున్నాయ న్నారు. అంతే కాకుండా అన్ని పంటలకు పెరిగిన దిగుబడుల ఆధారంగా మద్ధతు ధరతో వాటిని కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. సన్నాలు వద్దు, వరి వేస్తే ఉరి అన్న పరిస్థితుల నుండి సన్నాలకు బోనస్ ఇచ్చే స్థాయికి తీసుకొచ్చామని వెల్లడించారు. ఒక్క సంవత్సర కాలంలోనే బోనస్ కింద రైతు అకౌంట్లలో నేరుగా ఇప్పటికే రూ.34,667 కోట్లు జమ చేయడం ద్వారా ఒక సువర్ణాధ్యాయానికి తెరతీశామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రుణాలు మాఫీ జరిగింది సగం మందికే అని. వారికి కూడా ఒరిగింది ఏమి లేక పోగా, దానిని వాయిదా పద్ధతులలో చెల్లించడం ద్వారా వడ్డీల భారం మరింత పెరిగిందని విమర్శించారు. రైతుబంధు చెల్లిస్తున్నామనే పేరుతో రైతులకు మిగిలిన పథకాలైన యంత్ర లక్ష్మి, ఇన్ ఫుట్ సబ్సిడీ, విత్తన సబ్సిడీ, ప్రకృతి విపత్తుల సమయంలో పరిహారం, పంటల భీమా లాంటి అనేక రైతు పథకాలను గత ప్రభుత్వం కాలగర్భంలో కలిపేసిందని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక తిరిగి ఆ పథకాలన్నింటినీ పునరుద్ధరిం చుకుంటూ వస్తున్నామని వివరించారు. రైతు బంధు పేరుతో రూ.5 వేలు ఇచ్చి, వివిధ సబ్సిడీ పథకాల కింద రైతులకు దక్కాల్సిన రూ.15 వేల లబ్ధిని గత పాలనలో ఎగనామం పెట్టారని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం రైతు భరోసా రూ.12 వేలు ఇవ్వడంతో పాటు, ఈ పథకాలన్నింటిని పునరుద్ధరించి రైతును రాజును చేసే ప్రయత్నం చేస్తున్నామని స్పష్టం చేశారు. దీని కింద కేవలం రెండు నెలలలోనే రూ.5,057.77 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేశామని, మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలోనే విడుదల చేస్తామన్నారు. నిర్లక్ష్యానికి గురి అయిన పామాయిల్ సాగును ప్రోత్సహించే విధంగా తాము చర్యలు తీసుకున్నామని తెలిపారు. అందులో భాగంగా దిగుబడి సుంకాన్ని మళ్లీ విధించాలని కేంద్రాన్ని పలుమార్లు కోరగా, వాటి ఫలితంగా నేడు సంవత్సర కాలంలోనే పామాయిల్ గెలల ధర రూ.8,500కి పెంచిందని పేర్కొన్నారు. దేశానికే తలమానికంగా ఏ రాష్ట్రంలో ఇయ్యని విధంగా మొట్టమొదటి సారి సన్నాలకు బోనస్ ప్రకటించామని, ఫలితంగా వాటి సాగు 60 పెరిగిందని చెప్పారు. దిగుబడులు పెరిగిన కూడా, సన్నాలన్నింటిని మద్ధతు ధరతో పాటు బోనస్ చెల్లించి కొన్నాము. అంతేకాకుండా తమ ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పుల వలన అన్ని రకాల పంటల దిగుబడి పెరిగిందన్నారు. పెరిగిన దిగుబడుల ఆధారంగా కందుల పరిమితిని ఎకరానికి 3.1 క్వింటాళ్ళ నుండి 6 క్వింటాళ్లకు, సోయాబిన్ పరిమితిని ఎకరానికి 6 నుండి 10 క్వింటాళ్లకి, జొన్న పంట పరిమతిని ఎకరానికి 8 నుండి 12 క్వింటాళ్లకి పెంచి మద్ధతు ధరతో కొనడం జరిగింది. అలాగే రైతు భీమా కొనసాగిస్తూ, వారు చెల్లించాల్సిన ప్రీమియాన్ని కూడా తామే చెల్లించామని, వారికి ఉచిత కరెంట్‌ను అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా గత సర్కార్ నిలివేసిన పంటల భీమా పథకాన్ని తిరిగి పునరుద్ధరించి, ప్రకృతి విపత్తులు సంబంవించిన సమయంలో రైతులను ఆదుకోవడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

# గవర్నర్ ఆమోదం తర్వాతే కేంద్రం చర్యలు తీసుకోవాలి
### మాజీ బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం

**హైదరాబాద్, ఏపిల్ర్ 2, ప్రభాతవార్త :** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయకుండా,రాష్ట్ర గవర్నర్‌తో బిసి బిల్లులను ఆమోదింపచేసుకోకుండా ,రాజకీయ ప్రహసనంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం బిసిలకు చేసింది ఏమీ లేదని,వారికి అనుకూలంగా వ్యవహరించలేదని ఆయన విమర్శించారు.దేశం మొత్తం బీసీలు కులగణనను డిమాండ్ చేస్తుంటే కూడా కేంద్రం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.బిసిబిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్పించేందుకు కేంద్రంతో సుహృద్భావంతో వ్యవహరించాలని ఆయన అభిప్రాయపడ్డారు.గవర్నర్ ఆమోదం తర్వాతే కేంద్రం చర్యలుతమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చినట్టు, తెలంగాణ బిల్లును కూడా కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చాలంటే గవర్నర్ ఆమోదం అనంతరం చట్టం అమల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. గవర్నర్ ఆమోదం లేకుండానే కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం రాజ్యాంగ వ్యవస్థకు విరుద్ధమని హెచ్చరించారు.

## 2017లో కేసు నమోదు..
## విచారణకు హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఏప్రిల్ 2:** నాంపల్లి కోర్టులో విచారణకు ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం విచారణకు హాజరయ్యారు. 2017లో పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్‌లో కేసు నమోదైంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు,ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేసినందుకు కేసు నమోదైంది. పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్ పోలీసులు ఆయనతో పాటు హర్కర వేణుగోపాల్, అన్నయ్యగౌడ్,శశిభూషణ్ కాచే, మరో 9 మందిపై కేసులు పెట్టారు. విచారణలో భాగంగా జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి కోర్టులో మంత్రి హాజరయ్యారు. శాంతియుతంగా ఆందోళన చేసినా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఐపిసి 147,353,427 రెడ్‌విత్ 149 సెక్షన్ల కింద కేసులు పెట్టిందని శ్రీధర్‌బాబు తరపు అడ్వకేట్ కోర్టుకు వివరించారు. గత డిసెంబర్ లో కేసుపై హైకోర్టులో డిశ్చార్జ్ పిటీషన్ దాఖలు చేయగా పిటిషన్‌ను కొట్టివేసింది. కింది కోర్టులో హాజరయ్యే అంశంలో మినహాయింపు ఇచ్చింది.



# తహసీల్దార్లను పూర్వజిల్లాలకు బదలీ చేయండి
### ప్రభుత్వానికి ట్రెసా విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏపిల్ర్ 2, ప్రభాతవార్త:** ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన తహసీల్దార్లను పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని కోరుతూ సీసీఎల్‌ఏ సెక్రటరీ మంద మకరంద్ ట్రెసా అధ్యక్ష, కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సిసిఎల్‌ఏ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు.అంతకు ముందు ట్రెసా కేంద్ర కార్యాలయలో ట్రెసా రాష్ట్ర నాయకత్వంతో సమావేశమైన పులువురు తహసీల్దార్లు పలు సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సుమారు 20 నెలల నుండి బదిలీలు జరగక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇటీవల విజయ్ కుమార్ అనే తహసీల్దార్ గుండె పోటుతో చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ డిపార్ట్మెంట్‌కు లేని నేటివ్ జిల్లా నిబంధన తహసీల్దార్లకే ఎందుకని వారు ప్రశ్నించారు.26మంది డిప్యూటీ తహసీల్దార్లను ఎన్నికలలో భాగంగా బదిలీ చేసారని, వారిని కూడా వెంటనే బదలీ చేయాలన్నారు.వీఆర్వోలు ఇతర శాఖలను తిరిగి వచ్చే క్రమంలో పాత సీనియారిటీ కోల్పోకుండా చూడాలని, అర్హత ఆధారంగా కాకుండా అనుభవం ఆధారంగా అందరిని తీసుకునే విధం గా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.సిసిఎల్‌ఏ కార్యదర్శిని కలిసిన వారిలో ట్రెసా ప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు పి. రాజ్‌కుమార్, ఎండి రియాజుద్దీన్, ఉపాధ్యక్షులు కె.నిరంజన్ రావు, కోశాధికారి వెంకటేశ్వర్ రావు, వివిధ జిల్లాల అధ్యక్షులతో పాటు పలు జిల్లాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు,వీఆర్వో సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.


**మున్సిపల్ కౌన్సిల్ వేములవాడ**
**కొటేషన్ నోటీసు (నోటిఫికేషన్)**

1) పని పేరు: ISO 9001-2008 సర్టిఫికేట్ కంపెనీతో ప్యూరిఫైడ్ వాటర్ కోసం 1000 Ltr కెపాసిటీ వాటర్ ట్రీట్‌మెంట్ సిస్టమ్ తయారీ, సరఫరా, డెలివరీ, ఇన్‌స్టాలేషన్ మరియు కమీషనింగ్, రవాణా మరియు అన్ని ఛార్జీలు కలుపుకొని. a) 1000 LPHకి తగిన SS SKID, b) ఇసుక ఫిల్టర్ వెస్సెల్ 1354 ఎకో టెక్, c) రా వాటర్ పంప్ 1.00 HP/0.78 KW CRI లేదా ఏదైనా ISI CE ఆమోదించబడిన 5 స్టార్ రేటెడ్ తయారీ, d) బూస్టర్ పంప్ యొక్క S/D (CRI యొక్క 3-15 ప్రెస్సర్ పంపు లేదా ఏదైనా ISI CE ఆమోదించబడిన 5 స్టార్ రేటెడ్ తయారీ, e) Cis యొక్క మెంబ్రేన్ 80x40 సైజ్? బర్డన్? ఫిలింటెక్, f) ఎ స్టార్ మేక్ యొక్క డోసింగ్ పంప్, g) 20" సైజు ఆంటో రకం 5 మైక్రాన్ యొక్క చెక్క & స్పన్ ఫిల్టర్, h) రా వాటర్ సుధాకర్ కొరకు PVC ఫుడ్ గ్రేడ్ 2000 Ltrs ట్యాంకులు, i) SS ఫుడ్ గ్రేడ్ 2000 Ltrs ట్యాంక్ (స్టెయిన్‌లెస్ స్టీల్), j) బాల్ కవాటాలు ఇత్తడి ఫిట్టింగ్స్, k) రసాయన డోసింగ్ కోసం 100 lit కెపాసిటీ PVC ట్యాంక్, l) UPVC/CPVC-పైప్స్- [illegible]

DIPR.No.12425-PP/CL/Advt/1/2024-25, తేదీ: 02.04.2025

# 'మెగా 157' పూజా కార్యక్రమం

మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ మెగా 157 ఉగాది సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఈ చిత్రంపై అభిమా




నులు, ప్రేక్షకుల అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రవిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం చిరంజీవిని ఫుల్ లెంత్ హ్యూమర్ రోల్‌లో ప్రజెంట్ చేయనుంది. అనిల్ రవిపూడి పక్కా ఎంటర్‌టైనర్స్ తెరకెక్కించడంలో ప్రత్యేకమైన పట్టు కలిగిన దర్శకుడు మాత్రమే కాకుండా, సినిమాలను ప్రమోట్ చేయడంలోనూ డిఫరెంట్, క్రియేటివ్ ప్రమోషన్స్‌తో అలరిస్తుంటారు. ఇటీవల "సంక్రాంతికి వస్తున్నాం" చిత్రాన్ని విభిన్నమైన రీతిలో ప్రమోట్ చేసి విజయం సాధించిన అనిల్ రావిపూడి, అదే స్థాయిలో మెగా 157కి కూడా ఇన్నోవేటివ్ ప్రమోషన్లను ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రమోషన్‌లో భాగంగా, చిరంజీవి కెరీర్‌లోని ఐకానిక్ పాత్రలతో ఒక వినూత్నమైన వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో మెగా అభిమానులకు నోస్టాల్జిక్ అనుభూతిని కలిగించడంతో పాటు, మెగా 157 మూవీ టీంని ఫన్ ఫుల్‌గా పరిచయం చేసింది. వీడియో ప్రారంభంలో, దర్శకత్వ విభాగం చిరంజీవి వినోదాత్మక టైమింగ్ చూసేందుకు ఎంతో ఉత్సాహంగా ఉన్నామని చెప్పారు. రచయితలు అజ్జు మహాకాళి, తిరుమల నాగ, ఉపేంద్ర తమ రైటింగ్ తో "డైమాండ్స్"లా పనిచేస్తామని సరదాగా చెప్పారు. రచయిత నారాయణ అయితే అనిల్ రవిపూడి తీసుకునే ప్రతి నిర్ణయాన్ని హిట్లర్ లా ప్రశ్నిస్తానని సరదాగా చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, రచయిత ఎస్. కృష్ణ ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడం ఖాయం అని అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్. ప్రకాష్ తనను తాను "మేస్త్రీ"గా పేర్కొంటూ ఎంట్రీఇచ్చారు. ఎడిటర్ తమ్మిరాజు అవసరం లేని సీన్స్ మాత్రమే కట్ చేస్తానని సరదాగా చెప్పారు. డి.ఓ.పీ సమీర్ రెడ్డి "జెట్ స్పీడ్"లో షూట్ చేస్తానని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సెసిరోలియో మాస్టర్ పాటపాడుతూ ఎంట్రీ ఇచ్చారు. చిరంజీవి స్వయంగా "గోదారి గట్టు" పాట నుండి కొన్నిలైన్స్ ఆలపించడం అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చింది. నిర్మాతలు సాహు గరపాటి, సుష్మిత కొణిదెల ప్రేక్షకులకు బ్లాక్‌బస్టర్ ఫెస్టివల్ అందిస్తామని హామీ ఇచ్చారు. చిరంజీవి తనదైన శైలిలో సుష్మిత ఖికొణిదెలఖి ఇంటిపేరు నిలబెట్టాలి అని సరదాగా చెప్పడం ఆకట్టుకుంది. ఫైనల్‌గా, అనిల్ రవిపూడి తాను గ్యాంగ్ లీడర్‌గా వ్యవహరిస్తానని చెబుతూ, "రఫ్ఫాడిద్దాం..."అంటూ తన శైలిని ఆకట్టుకున్నారు. ఈ ఇన్నోవేటివ్ ప్రమోషనల్ వీడియో మెగా 157పై అంచనాలను పెంచారు.

# 'మ్యాడ్ స్క్వేర్' ప్రేక్షకుల విజయం

లక్కీ భాస్కర్, డాకు మహారాజ్ వంటి విజయ వంతమైన చిత్రాల తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వచ్చిన హ్యాట్రిక్ సినిమా మ్యాడ్ స్క్వేర్. బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా రూపొందిన ఈ మ్యాడ్ స్క్వేర్‌లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ మ్యాడ్ స్క్వేర్ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లు సాధిస్తూ అఖండ విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించిన చిత్ర సమర్పకులు సూర్యదేవర నాగవంశీ, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సినిమా విడుదలైన నాలుగైదు రోజుల్లోనే మా డిస్ట్రిబ్యూటర్లు అందరూ లాభాల బాట పట్టడం సంతోషంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్లను దృష్టిలో ఉంచుకొని, మొదటి వారాంతం కొన్ని చోట్ల టికెట్ ధరలను పెంచడం జరిగింది. మొదటి వారాంతం వచ్చిన వసూళ్లతో అందరూ సంతోషంగా ఉన్నాం. అందుకే ఈరోజు అన్ని చోట్లా సాధారణ టికెట్ ధరలతోనే సినిమాని అందుబాటులోకి తీసుకొస్తున్నాం. టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ కూడా అయిపోతున్నాయి కాబట్టి, కుటుంబ ప్రేక్షకులు మరింత మంది మా సినిమాని చూడాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. సీక్వెల్ హైప్‌తో ఆడటానికి ఇది పెద్ద హీరో సినిమా కాదు, భారీ బడ్జెట్ సినిమా కాదు. అయినా ప్రేక్షకులు ఈ సినిమాకి బ్రహ్మరథం పడుతున్నారు. దానికి కారణం వినోదం. మేము స్వయంగా థియేటర్లకు వెళ్లి చూశాము. ప్రేక్షకులు సినిమా చూస్తూ, ఎంతో ఎంజాయ్ చేస్తున్నారు. సెకండ్ హాఫ్ డల్ అయిందని కొందరు అభిప్రాయపడ్డారు. కానీ, నిజానికి ప్రేక్షకులు సెకండ్ హాఫ్ నే ఇంకా ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నారు. సునీల్ ట్రాక్ అందరికీ బాగా నచ్చింది. మ్యాడ్ స్క్వేర్ విడుదలకు ముందే.. కథ, లాజిక్స్ ని పక్కన పెట్టి ఈ సినిమాని చూడమని మేము కోరాము. అందుకే ఈ స్థాయి వసూళ్లు వస్తున్నాయి. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎలాగైతే మూడు నాలుగు రోజుల్లో బ్రేక్ ఈవెన్ అయిందో.. మ్యాడ్ స్క్వేర్ కూడా నాలుగు రోజు ల్లోనే దాదాపు అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ అయింది. నాలుగు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.70 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. రివ్యూ అనేది ఒకరి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. నచ్చితే నచ్చిందని రాస్తారు, లేదంటే నచ్చలేదని రాస్తారు. అందులో తప్పులేదు. అలా నిజాయితీగా ఇచ్చే రివ్యూ లను మేము స్వాగతిస్తాము. కానీ, కొందరు సినిమాని చంపేయాలనే ఉద్దేశంతో.. రివ్యూ రాసి ఊరుకోకుండా, అనవసరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అది తప్పు. సినిమా బతికితేనే, అందరం బాగుంటాం అనే విషయాన్ని గ్రహించాలి.



# 'ఫణి' మోషన్ పోస్టర్ లాంచ్

టాలెంటెడ్ డైరెక్టర్ డాక్టర్ వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్న గ్లోబల్ మూవీ "ఫణి". ఈ థ్రిల్లర్ సినిమాను ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏయు అండ్ ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఫణి సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. మహేశ్ శ్రీరామ్ కీ రోల్ చేస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, ఇతర ప్రపంచ భాషల్లో ఫణి సినిమాను విడుదల చేయబోతున్నారు. హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన ఈవెంట్‌లో దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు చేతుల మీదుగా "ఫణి" సినిమా మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు మాట్లాడుతూ, ఆదిత్య అంటే సూర్యుడు. సూర్యుడు అన్ని దేశాల్లో ఉదయిస్తాడు. అలా



"ఫణి" సినిమాను గ్లోబల్ మూవీగా రూపొందిస్తున్నారు వీఎన్ ఆదిత్య. ఆదిత్య నా దగ్గర పనిచేయలేదు. కానీ నాకు ఇష్టమైన వాడు. అతను కొత్త వాళ్లతో సినిమా చేయగలడు, స్టార్స్ తోనూ రూపొందించగలడు. వారి సోదరి మీనాక్షి నిర్మాణంలో "ఫణి" సినిమా చేస్తున్నాడు. కేథరీన్ అంటే సరైనోడులో ఎమ్మెల్యే గుర్తొస్తుంది. ఈ సినిమాలో ఎలాంటి రోల్‌లో కనిపిస్తుందనే అనేది ఆసక్తి కలిగిస్తోంది. ఈ మూవీ టీమ్ అందిరికీ ఆల్ ది బెస్ట్. "ఫణి" సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. మూవీ ప్రెజెంటర్ పద్మనాభరెడ్డి మాట్లాడుతూ, "ఫణి" సినిమా మేకింగ్ టైమ్‌లో మా టీమ్ అందరిలో ఒక మంచి అనుబంధం ఏర్పడింది. మిగతా ఏ సినిమాకూ దొరకని సంతోషం ఈ చిత్రంతో కలిగాయి. మా మీనాక్షి మిగతా టీమ్ అంతా హ్యాపీగా మూవీ చేశాం. "ఫణి" సినిమా మీ అందరికీ నచ్చేలా ఉంటుంది. త్వరలోనే థియేటర్స్ ద్వారా ఘనంగా మీ ముందుకు తీసుకొస్తాం అన్నారు. కో ప్రొడ్యూసర్ శాస్త్రి అనిపిండి మాట్లాడుతూ, ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్‌లో కో ప్రొడ్యూసర్‌గా వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఇందాక పద్మనాభరెడ్డి చెప్పినట్లు డల్లాస్‌లో మా ప్రొడక్షన్‌ను అనౌన్స్ చేశాం. మూవీ ప్రొడక్షన్ ఎక్స్‌పీరియన్స్ సంతోషంగా ఉంది. మా బ్యానర్‌లో మరిన్ని మూవీస్ ప్రొడ్యూస్ చేయాలనే ఆలోచనలో ఉన్నాం అన్నారు. ప్రొడ్యూసర్, మ్యూజిక్ డైరెక్టర్ డా.మీనాక్షిఅనిపిండి మాట్లాడుతూ, మా "ఫణి" మూవీ మోషన్ పోస్టర్ రాఘవేంద్రరావు చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మా ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్‌లో ఫస్ట్ మూవీగా "ఫణి" సినిమాను నిర్మించాం. మొదట్లో చిన్న చిత్రంగా మొదలుపెట్టినా ఆ తర్వాత గ్లోబల్ మూవీగా తయారైంది. మా అన్నయ్య వీఎన్ ఆదిత్య సినిమాలు థియేటర్స్ లో చూడటమే నాకు తెలుసు. ఇలా వేదిక మీద మాట్లాడటం మొదటిసారి. "ఫణి" సినిమాలో కేథరీన్ నటనకు నేషనల్ అవార్డ్ వస్తుంది. ఆమె చేసిన ప్రతి సన్నివేశం చూస్తున్నప్పుడు మాలో కలిగిన ఫీలింగ్ ఇదే. ఈ చిత్రంలో కేథరీన్‌తో పాటు పాము క్యారెక్టర్ కీలకంగా ఉంటుంది. పామును కూడా మా అన్నయ్య ఆడిషన్ చేసే తీసుకున్నాడు. మహేశ్ శ్రీరామ్ మా ఫ్యామిలీ మెంబర్ లాంటివాడు. మా సంస్థలో మరిన్ని మూవీస్ నిర్మించాలని అనుకుంటున్నాం. మీ అందరి సపోర్ట్ దక్కుతుందని ఆశిస్తున్నాం. అన్నారు. రైటర్ పద్మ మాట్లాడుతూ, "ఫణి" సినిమా కోసం వీఎన్ ఆదిత్య పిలిచినప్పుడు రోమ్ కామ్ స్టోరీ గానీ లవ్ స్టోరీగాని చెబుతారని అనుకున్నా. కానీ ఆయన పాము కథ వినిపించారు. ఈ కథలో ఒక బ్యూటిఫుల్ ఇంటెన్షన్ ఉంది. ఈ భూమి మనదే కాదు ప్రకృతిది కూడా అనే మంచి పాయింట్ ఈ కథలో చెబుతున్నాం. కేథరీన్ అందంగా ఉండటమే కాదు అందంగా నటించింది. మా టీమ్ అందరూ "ఫణి" సినిమా కోసం ప్యాషనేట్ వర్క్ చేశారు అన్నారు. నటుడు కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ, ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ కష్టాల్లో ఉన్నప్పుడు పాము సినిమాలు వచ్చి వారికి సక్సెస్ ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఏవీఎం వారికి నోము, ఎంఎస్ రాజుకి దేవి..ఇలా వీఎన్ ఆదిత్యకి ఈ ఫణి సినిమా మంచి విజయాన్ని అందిస్తుందని ఆశిస్తున్నా. ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుండటం సంతోషంగా ఉంది అన్నారు. హీరో మహేశ్ శ్రీరామ్ మాట్లాడుతూ, "ఫణి" సినిమాలో అవకాశం కోసం దర్శకుడు వీఎన్ ఆదిత్య సంప్రదించినప్పుడు చాలా హ్యాపీగా అనిపించింది అన్నారు.

# 'హిట్: ది థర్డ్ కేస్' న్యూ పోస్టర్

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ హిట్: ది థర్డ్ కేస్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విజనరీ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం లో హిట్ సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువకు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెలకొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యునానిమస్ ప్రొడక్షన్స్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్న హిట్: ది థర్డ్ కేస్ మే 1, 2025న థియేటర్లలో విడుదల కానుంది.



ఈ సందర్భంగా మేకర్స్ 30 డేస్ కౌంట్ డౌన్ పోస్టర్ రిలీజ్ చేశారు. నాని ఇంటెన్స్ లుక్‌లో సిగరెట్ కాలుస్తూ గన్ గురి పెట్టిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నాని ఫెరోషియస్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు. రీసెంట్‌గా రిలీజైన టీజర్ బోల్డ్ స్టోరీ టెల్లింగ్, నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో బజ్‌ను క్రియేట్ చేసింది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌ని ఈ మూవీ రిడిఫైన్ చేసి ఆడియన్స్‌కు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ చేశారు. తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని.


అను ఇమ్మాన్యుయేల్ నయా లుక్

# శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 60వ మూవీ అనౌన్స్‌మెంట్

ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ తమ 60వ ప్రొడక్షన్‌ని అనౌన్స్ చేశారు. ఇది వారి విజయవంత చిత్ర నిర్మాణ ప్రయాణంలో మెయిన్ మైల్ స్టోన్‌ని సూచిస్తుంది. ఈ మూవీలో రౌడీ బాయ్స్, లవ్ మీ చిత్రాలలో



అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ఆశిష్ హీరోగా నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌తో న్యూ డైరెక్టర్ ఆదిత్యరావు గంగాసాని డెబ్యు చేస్తున్నారు. ఈ మూవీ హైదరాబాద్ ఓల్డ్ సిటీ నేపథ్యంలో సెట్ చేయబడింది, ఆశిష్ లోకల్ గాయ్‌గా కనిపిస్తున్నారు. ఈ నేపథ్యం కథకు రగ్గడ్ అండ్ గ్రిట్టీ ఎట్మాస్ఫియర్‌తో ఇంటెన్స్‌ని యాడ్ చేస్తోంది. ఇప్పటికే తన మునుపటి పాత్రలలో వెర్సటాలిటీని ప్రజెంట్ చేసిన ఆశిష్, ఈ చిత్రం కోసం పూర్తిగా మేకోవర్ కానున్నారు. మరింత ఇంటెన్స్, మాస్ ఓరియెంటెడ్ లుక్‌లో కనిపించబోతున్నారు. డెబ్యు డైరెక్టర్ ఆదిత్యరావు గంగాసాని ఈ సినిమా కోసం హైదరాబాద్ బ్యాక్ డ్రాప్‌లో అద్భుతమైన కథని రెడీ చేశారు. ఎక్సయిట్మెంట్‌ని మరింత పెంచుతూ, నిర్మాతలు న్యూ ట్యాలెంట్ కోసం ముఖ్యంగా హైదరాబాద్ యాసని ఫ్లూయంట్‌గా మాట్లాడే వారి కోసం కాస్టింగ్ కాల్‌ని అనౌన్స్ చేశారు. ఈ నటీనటుల ఎంపిక అన్ని వయసుల నటులకు ఓపెన్‌గా వుంటుంది. ఇది ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో భాగం కావడానికి గొప్ప అవకాశం అందిస్తుంది. అద్భుతమైన ట్రాక్ రికార్డ్ గల శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ మరోసారి హై బడ్జెట్, హై ప్రొడక్షన్ వాల్యూస్ గల చిత్రాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ సినిమాకి సంబంధించిన ఇతర వివరాలను మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.

# పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ మరో సినిమా!

ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల 2024లో విడుదలైన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని తెలుగు చిత్రపరిశ్రమలో సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా తన మార్క్‌ను క్రియేట్ చేశారు. ఈ సినిమాలో నటించిన నటీనటుల్లో ఎక్కువ మంది కొత్తవారే కావటం విశేషం. తాజాగా నిహారిక తన నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రెండో చిత్రాన్ని ప్రారంభించనున్నారు. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ప్రతిభావంతుడైన యువ కథానాయకుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు రానున్న రోజుల్లో వెల్లడికానున్నాయి. ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా.. సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి దర్శకురాలిగా పని చేశారు. తాజాగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ రూపొందించనున్న ఈ సినిమాతో మానస శర్మ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్‌గా ఆంగేట్రం చేస్తున్నారు. ఇక



సంగీత్ శోభన్ విషయానికి వస్తే 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రానికి మానస శర్మ కథను అందించగా మహేష్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. మన్యం రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. నిహారిక కొణిదెల నిర్మిస్తోన్న ఈ చిత్రానికి సురేంద్ర కుమార్ నాయుడు ఫణి కందుకూరి (బియాండ్ మీడియా) పిఆర్వోగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను నిర్వహిస్తున్నారు.

# ఆకట్టుకుంటున్న ఓరి పిల్లడా సాంగ్

తెలుగు సినీ,మ్యూజిక్ లవర్స్ టేస్ట్ మారుతుంది. క్లాస్ మ్యూజిక్, ఇప్పుడు బోర్ కొడుతోంది. పాప్ సాంగ్స్ కన్నా, ఫోక్ సాంగ్స్ మీద మనసుపారేసుకుంటున్నారు జనాలు. పార్టీ సాంగ్స్ కన్నా మసాలా బీట్స్ కే ఎక్కువ ఎట్రాక్ట్ అవుతున్నారు ఆడియన్స్. అందుకే ఈ మధ్య కంపోజర్స్ అందరూ ఫోక్ మీద కాన్సన్ ట్రేట్ చేస్తున్నారు. ఇప్పుడు మన మ్యూజిషియన్స్ మాస్ మసాలా బీట్స్ మీద బాగా కాన్సన్ ట్రేట్ చేస్తున్నారు. ఆడియన్స్‌లో కాస్త జోష్ నింపేందుకు ఫోక్ మీద ఫోకస్ చేస్తున్నారు. స్టార్ హీరోలు కూడా తమ సినిమాల్లో ఫోక్ సాంగ్స్ ఉండేలా చూసుకుంటున్నారు. తాజాగా వెంకీ రొంపెల్లి నాయకుడిగా శిల్పా యాదవ్ నాయికగా ఓరి పిల్లడా అంటూ సాగుతున్న ఒక సాంగ్ రిలీజ్ చేశారు. జేహెచ్‌ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నోమిక నిర్మాతగా వ్యవహరించిన ఈ సాంగ్‌ని గాయత్రి ఆలపించారు. అర్మాన్ మెరుగు లిరిక్స్ అందించడంతో పాటు సంగీతం అందించిన ఈ సాంగ్ కి కమ్లీ పటేల్ కెమెరా హ్యాండిల్ చేయగా నమృత్ కొరియోగ్రాఫర్‌గా వ్యవహరించారు. ఈ సాంగ్ ఆద్యంతం శ్రోతలను మాత్రమే కాదు వీక్షకులను కూడా ఆకట్టుకుంటుంది. బోడుప్పల్ పిల్ల యూట్యూబ్ ఛానల్‌లో రిలీజ్ చేయబడిన ఈ సాంగ్ ఇప్పుడు ట్రెండింగ్‌లోకి వెళుతోంది. ముఖ్యంగా సాంగ్ లో ఉన్నవిజువల్స్ అయితే మంచి గ్రీనరీతో ఇన్స్‌టంట్ ప్లేసెంట్ ఫీలింగ్ కలిగిస్తున్నాయి. అలాగే లిరిక్స్ కూడా ఆకట్టుకునేలా ఉండడం గమనార్హం. ఇక శిల్పా యాదవ్ వెంకీ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా బాగా వర్కౌట్ అయింది. అది స్క్రీన్ మీద చాలా మంచి ఫీల్ కలిగిస్తోంది.

నిర్మాత: నోమిక
నటీనటులు: శిల్పా యాదవ్, వెంకీ రొంపెల్లి, గాయని: గాయత్రి
సాహిత్యం అండ్ సంగీతం: అర్మాన్ మెరుగు, కెమెరా: కమ్లీ పటేల్, కొరియోగ్రాఫర్: నమృత్, ఎడిటింగ్ అండ్ డిఐ: శ్రీనివాస్, ప్రొడక్షన్: జేహెచ్‌ఆర్.



శైలి

# బుల్లెట్ గర్ల్




**దియా జోసెఫ్ మగపిల్లలు బైక్ నడపడం ఇదివరకు. ఇప్పుడు ఆడపిల్లలు బైక్ నడపడం మాత్రమే కాదు. బైక్ రిపేర్ చేయడం మరో విశేషం. అలాంటి ఆశ్చర్యకరమైన విషయం కేరళలోని కొట్టాయంలో చోటు చేసుకుందంటే నమ్మాల్సిందే మరి! దియా జోసెఫ్ ఈ అమ్మాయి బుల్లెట్ బైక్ రిపేర్ చేస్తూ తను ఉన్న చోట మంచి పేరు సంపాదించుకుంది. ఇంజనీరింగ్ చదివి దియా జోసెఫ్ బైక్ పార్ట్స్ విడదీసి తిరిగి బిగించడం ఎలాగో నేర్చుకుని బుల్లెట్ బైక్ రిపేర్‌లో ప్రావీణ్యం సాధించింది. అలాంటి దియా నేపథ్యమేంటో చూద్దామా!**

దియా తండ్రి జోసెఫ్‌కు సొంతంగా బైక్స్ వర్క్‌షాప్ ఉంది. వాళ్ల షాప్‌కు ఎక్కువగా బుల్లెట్ బైక్‌లే రిపేర్‌కు వచ్చేవి. సెలవుల్లో తన తోటి పిల్లలు ఆటపాటలతో ఉంటే దియా మాత్రం తమ వర్క్‌షాప్‌లో తండ్రికి సాయం చేస్తూ ఆయన పనిచేస్తుంటే టూల్స్ అందిస్తూ ఉండేది. అలా ఎయిర్ ఫిల్టర్ క్లీన్, ఆయిల్, కేబుల్ మార్చడం వంటి పనులను నేర్చుకుంది దియా. అలా చేస్తున్నప్పుడే ఆ అమ్మాయి ఆ పనుల మీది ఇష్టం ఏర్పడింది. ఒకవైపు చదువు కొన సాగిస్తూనే బైక్ సర్వీస్‌పై దృష్టిపెట్టింది. బుల్లెట్ బైక్ రిపేర్‌లో అయితే ఎంతో ఉత్సాహంగా చేసేది. ఇంటర్‌కి వచ్చేసరికి దియాకు బైక్ సర్వీస్‌పై పట్టు వచ్చేసింది. స్థానికంగా ఉన్న ఇంజినీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో సీటు సం పాదించింది. కాలేజీ నుండి వచ్చిన తర్వాత ఎక్కువగా వర్క్‌షాప్‌లో ఉండేది. స్నేహితులు ఫేషియల్, స్పాలు అంటూ వెళుతుంటే తను మాత్రం తను మాత్రం చేతుల నిండి గ్రీజు, బైక్స్ రిపేర్‌లలో మునిగిపోయేది. అలా రోజుకు రెండుమూడు బైక్‌లను సర్వీస్ చేసేది. దాంతో రోజు రూ.2 వేలకుపైగా ఆదాయం వచ్చేది. అది చూసి దియాను అందరూ 'బుల్లెట్ గర్ల్' అంటూ పిలిచేవారు. అయితే బండిని నడపడానికి ఆమెకు అప్పటి వరకు లైసెన్స్ రాలేదు. మొత్తానికి 19 యేళ్లకు లైసెన్స్ పొందగలిగింది. దియా వాళ్ల నాన్న ఆమెకు ఒక బుల్లెట్ బైక్‌ను గిఫ్ట్‌గా ఇచ్చాడు. అది నడిపినప్పుడు ఆమె సంతోషానికి అంతేలేదు. దియా వర్క్‌షాప్‌లో పనిచేస్తుండగా ఒకరోజు 'రాయల్ ఎన్‌ఫీల్డ్' సంస్థ నుంచి పిలుపొచ్చింది. తమ ఫ్యాక్టరీలో పనిచేసేందుకు దియాకు ఆ సంస్థ అవకాశం ఇచ్చింది. పట్టలేని ఆనందంతో వెంటనే చేరిపోయింది. అక్కడ పనిచేస్తుండగా డాక్యుమెంటరీ చిత్రీకరించారు.

20 యేళ్లు కూడా లేని దియా 350సిసి బైకుపై ధైర్యంగా లాంగ్‌డ్రైవ్ చేస్తూ వెళుతుంటే అంతా ఆశ్చర్యంగా చూసేవారు. బుల్లెట్ గర్ల్ దియా జోసెఫ్ ఇండియాలో పిన్న వయసు మహిళా బైక్ మెకానిక్‌గా పేరు తెచ్చుకుంది. బైక్ డ్రైవింగ్ చేయాలనుకునే అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలిచింది. □

## చెలి చిట్కా

★ పప్పు ధాన్యాలు నిలువవుంచిన పాత్రలకింద తాజా వేప ఆకులు వేస్తే పురుగులు రావు

★. పాలలో పుదినా ఆకులు వేస్తే విరగవు.

## నోటిలో వేలు పెట్టుకోవడం మాన్పించండి..




**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న : మా అబ్బాయికి నోట్లో వేలు పెట్టుకుని నిద్రపోయే అలవాటు ఉంది. పదేళ్ళ వయసు వచ్చినా ఈ అలవాటు మానుకోలేకపోతున్నాడు. నేను, మా వారు ఎన్ని విధాలా చెప్పినా ప్రయోజనం కన్పించడం లేదు. ఇంకొద్ది చిన్నతనంలో చాలా సార్లు కొట్టి భయపెట్టినా అలవాటు మానలేదు. ఇప్పుడు కొంత వయస్సు వచ్చింది కాబట్టి బుద్ధిచెపితే చాలని భవించాము. అయినా మార్పురాలేదు. అతను పడుకునేటప్పుడు సంకల్పంతో వేలు దూరంగా పెట్టుకుంటాడు. అయితే నిద్ర సమయంలో అసంకల్పితంగా వేలు నోటిలో పెట్టుకుంటాడు. అతనుకూడ ఈ అలవాటు మానేయాలి అనుకున్నప్పటికి మానలేకపోతున్నాడు. నేను, మా వారు ఇద్దరం ఉద్యోగం చేస్తున్నాము. మాకు ఒకటే అబ్బాయి, చిన్నతనంలో ఎక్కువ సమయం ఒంటరిగా గడిపేవాడు. దీనివల్ల కొంత ఒత్తిడిని అనుభవించి ఉంటాడు లేదు భయం ఆందోళనకు గురయి ఉంటాడు. కాబట్టి వేలు నోటిలో పెట్టుకోవడం అలవాటు అయ్యింటుదని కొందరు సన్నిహితులు చెప్పారు. నాలుగైదు ఏళ్ళు వచ్చేటప్పటికి మానేస్తాడు అనేవారు. అయితే పదేళ్ళు వచ్చినా అతనిలో మార్పు రాక పోవడం బాధకలిగిస్తోంది. చదువు ఆటలు మిగిలిన అన్నింటిలో చురుగ్గా ఉంటాడు. ధైర్యంగా పనులు చేస్తుంటాడు . అయితే ఈ అలవాటు ఎందుకు మానలేక పోతున్నాడో అర్థం కావడం లేదు. దీనికి తగిన తరణోపాయం చెప్పండి.**

**- ఒక సోదరి ,విశాఖపట్నం.**

**జవాబు :** అమ్మా బాల్యంలో కొద్ది మంది చేతి వేళ్ళను నోటిలో పెట్టుకుంటుంటారు. కొందరు వేళ్లను చప్పరిస్తుంటారు. వీరిలో ఎక్కువ వంది బొటనవేలు నోటిలో పెట్టుకుంటుంటారు. కొందరు వేలును చీకుతుంటారు. కొందరు ఆరు నెలలు ఏడాది లోపలేమానేస్తుంటారు. కొద్ది మంది రెండు నుంచి నాలుగేళ్ల మద్యలో వారంతకు వారే మానేస్తారు. ఐదేళ్ళ వరకు ఈ అలవాటు ఉన్నా ఫరవాలేదు అని భావించవచ్చు. అయితే దీనివల్ల కొన్ని నష్టాలు కలిగే అవకాశం ఉంది. పళ్ళు వచ్చే వయస్సులో వేలు వల్ల పళ్ళు వంకర టింకరగా తయారు అయే ప్రమాదం ఉంది. కొందరిలో పళ్ళు ఎత్తుగా మారుతుంటాయి. నోటి అందం చెడిపోయే అవకాశాలు ఉన్నాయి. కాగా



వేలు అపరిశుభ్రంగా ఉన్న సమయంలో నోటిలో పెట్టుకోవడం వల్ల దుమ్ము దూలి, నరకిములు బ్యాక్టీరియా కడుపులోకి వెళ్లే అవకాశం ఉంది. దీని వల్ల బాలనయంలో వాంతులు, విరేచనాలు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. పిల్లలు బానయలంఒల ఒక దశ వరకు వేలు నోట్లో పెట్టుకోవడం సాధారణ అంశం. దీనికి పలు కారణాలు ఉంటాయి. సకాలంలో పిల్లలకు పాలు పట్టకపోతే ఆకలి నుంచి ఉపశమనం కోసం వేలు చప్పరిస్తుంటారు. కొందరు భయా, ఆందోళన, ఒత్తిడి నుంచి ఓదార్పు పొందడానికి నోట్లో వేలు పెట్టుకుంటుంటారు. అది అలవాటుగా మారుతుంది. ఈ అలవాటు కొట్టి, తిట్టడం వల్ల తగ్గదు. బరుసో కల్పిచడం, చిన్న చిట్కాలు ప్రయోగించడం ద్వారా మాన్పించవచ్చు. వేలు నోట్లో పెట్టుకోవడం వల్ల కలిగే నష్టాలను సునినతంగా వివరించాలి. వారి మానసిక స్థితిని గమనించి బరోసా కలినపంచి ఆత్మ విశ్వాసం పెంచాలి. పడుకునే ముందు ప్రక్కన ఒక దిండు పెట్టి దానిని పట్టుకునేలా అలవాటు చేయాలి. ఇది ఫలితం ఇవ్వనప్పుడు వేలికి కారక రసం,. కొద్దివగరు పదార్థం, ఆలోవరా రసం రాయాలి. అది నోట్లో పెట్టగానే చేదువల్ల తీసేస్తారు. దీనిని అవర్సన్ థెరపి అంటారు. పెట్టుకోకపోతే ఇష్టమైనవి కొనిస్తామని

వ్యధ

## ఉన్నది చాలును..



ఒకసారి బొంబాయి నుండి మే, 1917లో కాకా సాహెబ్ దీక్షిత్, తన భార్య షిరిడీలోని సాయి సన్నిధికి వెళుతున్నారని తెలుసుకున్న సాయి శరణానంద రైల్వేస్టేషన్‌కు వెళ్లి వారి ద్వారా సాయికి పూల మాల, పండ్లు, కొంత దక్షిణ పంపదలచి తన బావతో స్టేషన్‌కు వెళ్లాడు. ఆయన మనసంతా ఆధ్యాత్మిక విషయాలతోనే నిండిపోయింది. తానే స్వమయంగా వెళ్లి, సాయిబాబాకు సమర్పిస్తే బాగుండును అనిపించింది. సాయిబాబాకు అర్పించిన వెంటనే తిరిగి రావచ్చనే ఆలోచనతో, వారితో షిరిడీకి బయలు దేరాడు. కాని, ఆయన చాల రోజులు సాయి సన్నిధిలో ఉండిపోయాడు. ఇక బయలుదేరదామనే సంకల్పం సాయి భక్తులు చేసుకోలేరు. నిర్ణయించేది సాయియే. ఆయన అలా షిరిడీలో 21 రోజులు ఉన్నాడు. ఆ సమయంలో అనేక అమూల్య అనుభవాలను సాయి కలిగించారు సాయి శరణానందకు.

అందులో ఒక అనుభవం: ఒకసారి సాయి శరనానంద శనగపప్పు, మసాలా, కొబ్బరి మొదలైన వాటితో చేసిన పచ్చడి తిన్నారు. అది చాలా కారంగా ఉంది. అందువలన ఆయన శరీరంలో వికారం కలిగి, అది వమనం ద్వారా బయటకు వెళ్లిపోయింది. మరునాడు సాయి దర్శనానికి వెళ్ళగా ఏ వస్తువు మన వాటాలో లేదో, దాన్ని తింటే ఇలాగే తెరలు, తెరలుగా బయటకు వస్తుంది అన్నారు సాయి. మనది ఏదో మన వద్దనే ఉంటుంది. మనది కానిది మన నుంచి దూరంగా వెళ్లిపోతుంది. ఇది ఆహారానికే పరిమితం కాదు. అన్నిటికి వర్తించే సూత్రం. ఈ సూత్రం గ్రహిస్తే, ఉన్నది పోతుందే మోనన్న భయము, అనుకున్నది రాదేమో అనే ఆందో ళన కలుగవు. దీనినే సాయి శ్యామారావ్ జయకర్‌కు కూడా తెలిపారు అనుభవం ద్వారా. ఒకసారి జయకర్ ఒక మహమ్మదీయ స్త్రీకి నాలుగు వేల రూపాయ లిచ్చాడు అప్పుగా, ఎంతకూ ఆమె ఆ డబ్బును ఇవ్వటం లేదు. బాబాను అడిగారాయన పాపిష్టి సొమ్ము కొరకు కష్టపడనేల అన్నారు సాయి. ఆయనకు సాయి మాటలు అర్థం కాలేదు. సంవత్సరాలు గడిచాయి. ఆమె సంపదంతా పోగొట్టు కుంది. అప్పుడు అర్థమైంది జయ కర్‌కు. సొమ్మును పొందినా, నిలవదని. ఉన్నదాంతో సంతృప్తి చాలు అనేది సాయి బోధ. □

## కుండ నీళ్లు శ్రేష్ఠం !

ఎండలు మండుతున్నాయి ! ఈ వేడి నుంచి సేద తీరాలి, డీహైడ్రేషన్ బారిన పడకూడదంటే మట్టికుండలో నీళ్లు తాగడం మంచిది.



◆ కుండ నీళ్లలో సహజసిద్ధంగా పొటాసియం,కాల్షియం, మెగ్నీషియం, మొదలైనవి విడుదలై శరీరానికి మేలు చేస్తాయి.

◆ వేసవిలో వడదెబ్బ సాధారణ సమస్య. మట్టి కుండలోని ఖనిజాలు వడదెబ్బను నిరోధిస్తాయి.

◆. మనం తినే ఆహారం ఆమ్లంగా మారి శరీరంలో విషాన్ని సృష్టిస్తుంటుంది. ఆల్కలిన్ స్వభావం కలిగిన కుండ నీళ్ల దాన్ని నివారిస్తాయి. ఎసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

◆ ప్లాస్టిక్ బాటిళ్లలోని ఫ్రిజ్ నీళ్ల హాని చేస్తాయి. రసాయనాల్లేని కుండనీరే శ్రేష్ఠం. ఈ నీటితో నాలుక తడారిపోవడం, కడుపులో మంట, అజీర్ణం లాంటి సమస్యలు తలెత్తవు.

◆ కుండ నీరు శరీరంలో సమతులతకు దోహదం చేస్తుంది. జీవక్రియను పెంచుతుంది. కుండలో నీళ్ల కొద్దికొద్దిగా ఆవిరవడం వల్ల చుట్టూ వాతావరణం కొంత చల్లబడుతుంది. కరెంట్ సాయంతో గాక.. సహజంగా చల్లబడే కుండనీరు దాహం తీర్చి, ఉపశమనం కలిగిస్తుంది. తాజాగా ఉండే ఈ నీటికి ప్రత్యేక రుచి,వాసన తోడవుతాయి కదా. □

## మామిడి పండు ఇడ్లీలు



వేసవిలో మాత్రమే లభించే మామిడి పండ్లకోసం ఏడాదంతా ఎదురుచూస్తుంటాం. అయితే వీటిని నేరుగా, జ్యూస్ చేసుకొని తీసుకోవడం కాకుండా.. ఇడ్లీలు కూడా తయారుచేసుకోవచ్చు?

**కావాల్సినవి :**. మామిడి పండు గుజ్జు - రెండు కప్పులు, నెయ్యి-రెండు టేబుల్ స్పూన్లు , ఇడ్లీ రవ్వ - అర కప్పు, యాలకుల పొడి- అర టీస్పూను, మిరియాల పొడి-పావు టీ స్పూను, పెరుగు - అర కప్పు, పాలు - అర కప్పు, ఉప్పు- రుచికి తగినంత, జీడిపప్పు-గార్నిష్‌కి సరిపడా.

**తయారీ :** ★ బాణలిలో రెండు స్పూన్ల నెయ్యి వేసి జీడిపప్పుని దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఆ నేతిలోనే ఇడ్లీ రవ్వను సన్నని మంట మీద వేయించుకోవాలి. ★ ఒక పెద్ద గిన్నెలో మామిడి పండు గుజ్జు, చక్కెర పొడి, ఉప్పు, పెరుగు, యాలకుల పొడి, మిరియాల పొడి, వేయించిన ఇడ్లీ రవ్వ వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని రెండుగంటలపాటు నానబెట్టాలి. ★. రెండు గంటల తర్వాత ఈ పిండిలో కొద్ది కొద్దిగా పాలు పోస్తూ ఇడ్లీ పిండిలా కలుపుకోవాలి. ★ ఇడ్లీ పాత్రకు నెయ్యి రాసుకుని పిండి వేయాలి. దోరగా వేయించిన జీడిపప్పు పలుకులను ఇడ్లీ పిండిపైన వేయాలి. ఇరవై నిమిషాల పాటు సాధారణ మంటపై ఉడికించాలి. ఎంతో రుచిగా ఉండే మామిడి పండు ఇడ్లీలు రెడీ! ఐదు నిమిషాల తర్వాత తీసి సర్వ్ చేసుకుంటే సరిపోతుంది .□

---

# ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో రెండో రోజు విజిలెన్స్ విచారణ



ఉప్పల్ క్రికెట్ స్టేడియం ముందు ధర్నా చేస్తున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ తదితరులు

**స్టేడియం ముట్టడించిన కాంగ్రెస్ నేతలు : హెచ్‌సిఎ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం**

**ఉప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, సన్‌రైజర్స్ మధ్య జరుగుతున్న ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ టిక్కెట్ల వ్యవహారంపై విజిలెన్స్ విచారణ రెండో రోజు కొనసాగింది. మరో వైపు స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్ టిక్కెట్లు బ్లాక్‌లో విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉప్పల్ క్రికెట్ స్టేడియం ముట్టడించారు. దీంతో వారిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, సన్‌రైజర్స్ మధ్య జరుగుతున్న ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లపై రాద్ధాంతం జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే బుధవారం కూడా విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో పలువురు అధికారులు స్టేడియంలో విచారణ చేపట్టారు. హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, ఇతర ఆఫీస్ బేరర్‌లను విచారించారు. టిక్కెట్ల అమ్మకం, కాంప్లిమెంటరీ పాసుల జారీ తదితర అంశాలపై విజిలెన్స్ అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా టిక్కెట్లు, ఉచిత పాసుల కోసం హెచ్‌సిఏ తమను ఇబ్బంది పెడుతుందని సన్‌రైజర్స్ ఆరోపణల నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. కాగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, సన్‌రైజర్స్ వివాదంపై ఉప్పల్ స్టేడియంలో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. సన్‌రైజర్స్, హెచ్‌సిఏ మధ్య జరిగిన ఈమెయిల్స్‌ను అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఐపిఎల్‌కు ముందు అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేసినట్లు సమాచారం. గత రెండు సంవత్సరాలుగా హెచ్‌సిఏ చేపడుతున్న స్టేడియం మరమ్మతులపైనా కూడా విచారణ చేసినట్లు సమాచారం. హెచ్‌సిఏ,సన్‌రైజర్స్‌కు మధ్య జరిగిన ఒప్పంద పత్రాలను కూడా అధికారులు పరిశీలించినట్లు పేర్కొంటున్నారు.

కాగా విజిలెన్స్ డిజి కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఉప్పల్ స్టేడియంలోనే ఉండి పలువురు ఆఫీస్ బేరర్లు, సన్‌రైజర్స్ ప్రతినిధులతో చర్చించినట్లు సమాచారం.

**ఉప్పల్ స్టేడియం ముట్టడించిన యూత్ కాంగ్రెస్ నేతలు :** ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో ఐపిఎల్ టిక్కెట్ల విక్రయాల్లో భారీ అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో బుధవారం స్టేడియం ముందు ధర్నా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ మాట్లాడుతూ హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్నారని, సన్‌రైజర్స్‌ను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అక్షర స్కూల్ యజమాన్యం, సిబ్బంది ఐపిఎల్ మ్యాచ్ టిక్కెట్లు బ్లాక్‌లో విక్రయిస్తున్నారని ఆరోపించారు.

హెచ్‌సిఏ అధ్యక్షుడిని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నేతలు వాసు, ప్రశాంత్, అశోక్, కిషోర్, సచిన్, జయంత్, సాయిచరణ్, నవకాంత్, సాహిద్, జాఫర్, రేవంత్, భాను, బాపిరెడ్డి, సంపత్, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఇక కౌలు రైతులకూ రుణాలు

**13 వర్గాలకు చెందిన వారికి మంజూరు**
**2025-26 ఆర్థికం నుండి అమలు**
**తెలంగాణలో 7 జిల్లాలకు అత్యధిక ప్రాధాన్యత**
**బ్యాంకులకు ఆర్‌బిఐ తాజా మార్గదర్శకాలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** వచ్చే నెల నెండి ప్రారంభమవుతోన్న 2025-26 ఆర్థిక సంవత్సరంలో కౌలు రైతులకు రుణాలు మంజూరు కానున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అధిక జీఎస్‌డీపీ ఉన్న జిల్లాలకు ప్రాధాన్య రంగాల రుణాల (పీఎస్ఎల్) పంపిణీలో అధిక ప్రాధాన్యమివ్వాలని రిజర్వు బ్యాంకు పేర్కొంది. ఈ రుణాలు మంజూరుకు సంబంధించి వివిధ రాష్ట్రాలకు చెందిన 196 జిల్లాలు ఈ జాబితాలో చోటు దక్కించుకోగా, అందులో తమిళనాడులో నుంచి అత్యధికంగా 34, హరియాణాలో 17, ఆంధ్రప్రదేశ్‌లో 15 జిల్లాలు, పంజాబ్‌లలో 15 చొప్పున, తెలంగాణలో 7 జిల్లాలు ఉన్నాయి. రాష్ట్రంలోని ఈ ఏడు జిల్లాల్లో జనగామ, హన్మకొండ, సూర్యాపేట, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రాధాన్యమివ్వాలని తెలిపింది. పీఎస్ఎల్ అతి తక్కువగా ఉన్న 196 జిల్లాలను ప్రకటించగా వీటిలో తెలంగాణ నుంచి ఆదిలాబాద్, ఏపీలోని అల్లూరి సీతారామరాజు ఉన్నాయి. కాగా ఏప్రిల్ 1 నుంచి పీఎస్ఎల్ మంజూరుకు అనుసరించాల్సిన నిబంధనలపై అన్ని బ్యాంకులకు రిజర్వు బ్యాంకు తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. పీఎస్ఎల్ కింద ఎవరెవరికి రుణాలివ్వాలనే అంశాలను సూచించింది. 13 రకాలకు చెందిన వారిని బలహీనవర్గాలుగా గుర్తించి వారికి పీఎస్ఎల్ లోన్స్ ఇవ్వాలని స్పష్టం చేసింది. వడ్డీ వ్యాపారుల వద్ద ఎవరైనా ఒక వ్యక్తి అధిక వడ్డీకి అప్పు తీసుకుంటే అతడిని ఆదుకునేందుకు రూ.లక్ష రుణం కల్పించాలని నిర్దేశించింది. వీరిలో సన్న, చిన్నకారు రైతులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృత్తి కార్మికులు, ఎస్సీలు, ఎస్టీలు, స్వయం సహాయక సంఘాలు, వడ్డీ వ్యాపారులిచ్చిన అప్పుల వలలో చిక్కుకున్నవారు, ట్రాన్స్‌జెండర్లు, మైనారిటీలు తదితరులు ఉన్నారు. ఎలాంటి భూమి లేని వ్యక్తి అయినా వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనులు చేస్తుంటే అటువంటి వారికి రూ.2.50 లక్షల రుణ సదుపాయం కల్పించాలని మార్గదర్శకాల్లో వెల్లడించింది. అలాగే సన్న, చిన్నకారు రైతులకు పంట రుణాలను పీఎస్ఎల్ కింద ఇవ్వాల్సి ఉంటుంది. వ్యవసాయ కార్మికులకు, రాతపూర్వక ఒప్పందం లేకుండా నోటిమాటగా భూమి యజమాని నుంచి పొలం కౌలుకు తీసుకుని సాగుచేసే రైతులకూ, పంటను పంచుకునే ఒప్పందంతో సాగు చేసే రైతులకు కూడా సన్న, చిన్నకారు రైతులకు ఇచ్చినట్లే క్రాప్ లోన్ ఇవ్వాలి. ఇక వ్యవసాయం, అనుబంధ రంగాల్లో స్టార్టప్(అంకుర) కంపెనీ పెడితే రూ.50 కోట్లు, వ్యవసాయ శుద్ధి పరిశ్రమకు రూ.100 కోట్ల వరకు రుణం ఇవ్వాలని రిజర్వ్ బ్యాంక్ పేర్కొంది. వ్యవసాయ బోర్లకు, పొలంలో సోలార్ విద్యుత్ పెట్టుకుంటే పీఎస్ఎల్‌లో రుణం ఇవ్వాలి. సొంత ఉద్యోగులకు ఇచ్చే లోన్స్‌ను బ్యాంకులు పీఎస్ఎల్ కింద చూపకూడదు. కాగా గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలకు రూ.2 లక్షలలోపు రుణం ఇవ్వాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. అలాగే ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన బ్యాంకు ఖాతా ఉన్నవారికి ఓవర్‌డ్రాఫ్ట్ పేరుతో లోన్ సదుపాయం కల్పించాల్సి ఉంటుంది. పాఠశాలల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్మాణాలు, తాగునీటి పథకాలకు గరిష్ఠంగా రూ.8 కోట్ల వరకు రుణం ఇవ్వాలి. వీధి దీపాల ఏర్పాటు, మారుమూల ప్రాంతాలైన గ్రామాలలో సోలార్ విద్యుత్ ప్లాంటు పెట్టేవారికి రూ.35 కోట్ల వరకు, ఒక వ్యక్తి తన ఇంటిపై సోలార్ విద్యుత్ పెట్టుకుంటే రూ.10 లక్షలు, ఇంటి మరమ్మతులకు గరిష్ఠంగా రూ.15 లక్షల వరకు లోన్ ఇవ్వాలని సూచించింది. అలాగే ఎడ్యుకేషన్ రుణం నిమిత్తం రూ.25 లక్షల వరకు ఇవ్వాలని బ్యాంకులకు విడుదల చేసిన మార్గదర్శకాల్లో రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది.

# ముున్నూరుకాపులను విస్మరిస్తే కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు



సమావేశంలో అభివాదంచేస్తున్న కొండా దేవయ్య, పుటం పురుషోత్తం, లక్ష్మణ్, చందు తదితరులు

**మేలో 10లక్షల మందితో 'మున్నూరుకాపుల గర్జన'**
**- రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్**

**హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** మున్నూరు కాపులను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే మున్నూరు కాపుల జనాభా 40లక్షల వరకు ఉందని, గడిచిన పది సంవత్సరాల్లో మరో పది లక్షల పైగా పెరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 4.20 కోట్ల జనాభాలో కాపు, మున్నూరుకాపుల జనాభా 60 లక్షల వరకు ఉందన్నారు. రాష్ట్రంలో మున్నూరు కాపుల సంఖ్య అత్యధికంగా ఉందని సాక్షాత్తు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ అసెంబ్లీ సాక్షిగా పేర్కొన్నారని, కార్పొరేషన్, హాస్టళ్లు, నిధుల గురించి ప్రస్తావించారని గుర్తు చేశారు. కానీ అవి వట్టి నీటి మూటలే నని గడిచిన సంవత్సర కాలంలో అర్థమైందాన్నారు. ఇప్పటికే ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చి మున్నూరుకాపుల ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సామాజికవర్గాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్నూరు కాపులకు సముచిత స్థానం కల్పించారని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రి పదవులు కేటాయించారని, మున్నూరుకాపు మహిళలకు సైతం ప్రాధాన్యతన కల్పించడంతో పాటు కోట్లాది రూపాయల బడ్జెట్ సైతం కేటాయించిందన్నారు. కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరుకాపుల సంక్షేమానికి రూపాయి కూడా ఇవ్వలేదని, రెండు బడ్జెట్లో కేటాయించింది గుండు సున్నా అని విమర్శించారు. జనాభా దామాషా ప్రకారం కనీసం మూడు మంత్రి పదవులు ఇవ్వాలని, కాని కనీసం కార్పొరేషన్ చైర్మన్ కు కూడా నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ సామాజికవర్గంపై కక్షగట్టిందని ఆరోపించారు. ఈ నెల 13న జలవిహార్లో మున్నూరుకాపుగర్జన సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి అన్ని పార్టీలకు చెందిన వార్డు సభ్యుడి మొదలు ఎంపీ వరకు హాజరవుతున్నారని తెలిపారు.

# వాతావరణ మార్పులతో యాసంగిపై తెగుళ్ల దాడి

**వివిధ పంటలకు చీడపీడలు - దిగుబడిపై తీవ్ర ప్రభావం - ఆందోళనలో అన్నదాతలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా వివిధ పంటలపై రకరకాల తెగుళ్లు పట్టిపీడిస్తున్నాయి. ఒక పక్క మండుతున్న ఎండలు, మరోపక్క అకాల, వడగండ్ల వర్షాలు వంటి వాటి కారణంగా పంట చేలు తెగుళ్ల బారిని పడుతున్నాయి. ఎన్ని మందులు వాటినా ఫలితం కనిపించక భారీగా పంట దెబ్బతింటోందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. ప్రధానంగా వరి, మిర్చి, వేరుశెనగ, కంది, శెనగ, మొక్కజొన్న, మినుము, పెసర తదితర పంటలపై పురుగుల దాడి ఉధృతంగా ఉందని రైతాంగం ఆందోళన చెందుతోంది. ఇప్పటికే వేసిన పైర్లను తెగుళ్లు, పురుగులు పాడు చేస్తున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలో ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్నను వివిధ రకాల తెగుళ్లు నష్టపరుస్తున్నాయి. దీంతో వరి పంట మొదటి దశలోనే ఎండిపోతోంది. వివిధ జిల్లాల్లో వాతావరణం సహకరించకపోవడంతో పాటు, మొగిలి పురుగులతో వరి చేలు ఎరుపు రంగులోకి మారుతున్నాయి. కొత్త రోగాలకు ఎన్నిసార్లు మందులు పిచికారీ చేసినా ఏమీ లాభం లేదంటూ వాపోతున్నారు. ఒక ఎకరానికి ఒకసారి మందు పిచికారీ చేస్తే 3 వేల రూపాయలు ఖర్చవుతోందని, అయితే ఇవేమీ ప్రయోజనం లేకుండా పోతున్నాయని అంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, నల్లగొండ, కరీంగనర్, వకంగల: తదితక జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వరి పంటను గత కొద్ది రోజులుగా మొగిలిపురుగు వెంటాడుతోంది. మొలక దశ నుండి వరి పంటను నాశనం చేస్తోందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుత వాతావరణం మొగిలిపురుగుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని, వరి పంటకు ఈ పురుగు సోకి మొత్తం నాశనం చేస్తోందని వాపోతున్నారు. ఫలితంగా ఎకరానికి 15 నుండి 20 క్వింటాళ్ల వరకూ దిగుబడి వచ్చే ధాన్యం, తెగుళ్ల కారణంగా 8 క్వింటాళ్లు కూడా వచ్చే అవకాశం కనిపించడం లేదన్నారు. అలాగే మొక్కజొన్న పంటకు చివరి దశలో కత్తెర పురుగు శాపంగా మారింది. ఎకరానికి 35 నుండి 40 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుందన్నారు.

# ఐపిఎల్‌తో హీరోలు

## దేశవాళీ టోర్నీల నీడన రాణింపు




**న్యూఢిల్లీ:** దేశవాళీ టోర్నీల నీడన మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తున్నాయి. రంజీ, దులీప్ ట్రోఫీ, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) వంటి వాటిలో రాణిస్తుండటంతో పలువురు ప్లేయర్లు హీరోలు అయిపోతున్నారు. దీంతో అంతర్జాతీయ వేదికలకు నిలయమైన టీమిండియాలో మెరికల్లాంటి ప్లేయర్లకు ఇట్లే స్థానం దక్కుతోంది. ప్రస్తుతం టీమిండియాలో స్థానం దక్కాలంటే రంజీ, దులీప్ ట్రోఫీ వంటి దేశవాళీ టోర్నీల్లో రాణించక తప్పదు. కానీ ఐపిఎల్‌తో ఇప్పుడు యువ క్రికెటర్లకు జట్టులో వైల్డ్ కార్డ్ ఎంట్రీ లభిస్తోంది. అంతేకాకుండా వీరిలో చాలా మంది టీమిండియాకు ఎంపికవుతున్నారు. ప్రధానంగా బ్యాటర్లు దేశవాళీ అనుభవంతో మైదానంలో అంతర్జాతీయ స్థాయి బౌలింగ్ వేసే వారిని సైతం అలవోకగా ఎదుర్కొంటున్నారు. అలా టీమిండియాలోకి అడుగుపెట్టి తమ స్థానాలు సుస్థిరం చేసుకుని హీరోలు అయిన వారిని గూర్చి తెలుసుకుంటే హైదరాబాద్‌కు చెందిన ఆటో డ్రైవర్ కొడుకు సిరాజ్ స్వయం కృషితో బౌలింగ్ మెరుగుపర్చుకున్నాడు. 2015లో తొలి సారి రంజీ ట్రోఫీ ఆడాడు. ఆ సీజనులో 41 వికెట్లు సాధించాడు. దీంతోసన్‌రైజర్స్ హైదారాబాద్ రూ.20 లక్షలకు కొనుగోలు చేసింది. అలా రాణిస్తూ ఆ తర్వాతి సీజన్‌లో అతడు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు రూ.2.6 కోట్ల అమ్ముడయ్యాడు. అంతేకాకుండా టీమిండియా పేస్ దళంలో సిరాజ్ కీలకంగా మారాడు. అలాగే ఓ ప్రైవేటు కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ కొడుకు రవీంద్ర జడేజా చాలా చిన్న స్థాయి నుండి ఎదిగాడు. క్రికెట్ కెరీర్ తొలి నాళ్లలో రోజుకు రూ.10తో అవసరాలు తీర్చుకునేవాడు. 2008 అండర్ 19వరల్డ్‌కప్‌లో అద్భుతంగా రాణించడంతో, అతడు ఐపిఎల్‌ఫ్రాంచైజీల కళ్లలో పడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ అదే ఏడాది అతడిని కొనుగోలు చేసింది. ఇక కెరీర్‌లో జడ్డూ వెనుదిరిగి చూడాల్సిన అవసరం రాలేదు. 2023లో చెన్నై ఫ్రాంచైజీ అతడిని రూ.16 కోట్లకు సొంతం చేసుకుంది. ఇక మరో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా పేద కుటుంబం నుండి వచ్చిన ప్లేయరే. అప్పట్లో అతడి తండ్రితో పాటు, హార్దిక్, చిన్నాచితకా పనులు చేసేవాడు. కొన్నాళ్లు మ్యాగీ నూడుల్స్ మాత్రమే తిని కడుపు నింపుకొన్న రోజులు ఉన్నాయి. దేశవాళీలో రాణించడంతో 2015లో ముంబయి ఇండియన్స్ అతడిని రూ.10 లక్షలకు కొనుగోలుచేసింది. అంచెలంచెలుగా రాణించడంతో 2022లో గుజరాత్ టైటాన్స్ రూ.15 కోట్లకు దక్కించుకుంది. కాగా రింకూ సింగ్ ప్రతిభ ఐపిఎల్‌తోనే వెలుగులోకి వచ్చింది. 2014లో దేశవాళీ క్రికెట్ నిమత్తం అతడిని 2017కు పంజాబ్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. తర్వాత కోల్‌కతా తరపున 2023లో గుజరాత్‌పై జరిగిన మ్యాచ్‌లో చివరిఓవర్లో ఏకంగా సిక్స్‌లు కొట్టి జట్టుకు విజయాన్ని అందించడంతో హాట్ ప్లేయర్‌గా మారాడు. అలాగే పేదరికంతో మైదానంలోని టెంట్‌లో ఉంటూ క్రికెట్ నేర్చుకునే యశస్వీ జైస్వాల్ పొట్టకూటి కోసం పానీ పూరీలు కూడా విక్రయించాడు. దేశవాళీ క్రికెట్‌లో మెరుపు మెరిపించడంతో 2020లో రాజస్థాన్ అతని తీసుకుంది. తదుపరి రాణించడంతో భారత్ తరపున టి20, టెస్ట్‌ల నిమిత్తం స్థానం సంపాదించాడు.




## వన్డేలోనూ పాకిస్థాన్ వైఫల్యం

### న్యూజిలాండ్‌పై 84 రన్స్ తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** వరుస ఓటములతో చతికిల పడ్డ పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్‌తో రెండో వన్డేలోనూ మట్టి కరచింది. ఫలితంగా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఆతిధ్య జట్టుకు సిరీస్‌ను సమర్పించుకుంది. తాజాగా న్యూజిలాండ్‌లో జరిగిన రెండో వన్డేలో 84 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తాజాగా ఇరు జట్ల మధ్య రెండో వన్డే జరిగింది. హామిల్టన్ వేదికగా టాస్ గెలిచిన పాక్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా, న్యూజిలాండ్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లలో రైస్ మరియూ 18 పరుగులకు పరిమితం కాగా, నిక్ కెల్లీ 31 పరుగులు చేశాడు. మిగిలిన వాళ్లలో హెన్రీ నికోల్స్ (22), మహ్మద్ అబ్బాస్ (41) ఫర్వాలేదనిపించగా, మిచెల్ హే దంచికొట్టాడు. ఈ వికెట్ కీపర్ బ్యాటర్ 78 బంతులు ఎదుర్కొని 7 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 99 పరుగులతో అజేయంగా దుమ్ముదులిపాడు. మిచెల్ ధనాధన్ ఇన్నింగ్స్ కారణంగా న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 292 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో వసీం, సూఫియాన్ రెండేసి వికెట్లు తీయగా, ఫాహీమ్ అష్రఫ్, అకిఫ్ జావేద్, రవూఫ్ ఒక్కో తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ అరంభం నుండే తడబడింది. కివీస్ పేసర్ల ధాటికి పాక్ టాపార్డర్ పేకమేడలా కుప్పకూలింది. ఓపెనర్లు అబ్దుల్లా షఫిక్, ఇమామ్ ఉల్ హక్, బాబర్ అజంలు ఒకే ఒక పరుగుకు, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (5) సింగిల్ డిజిట్ స్కోర్‌కే పెవిలియన్ చేరారు. సల్మాన్ ఆఘా 9 పరుగులకే నిష్క్రమించగా, తయ్యబ్ తహిర్ 13 పరుగులు చేశాడు. అయితే ఆల్‌రౌండర్ ఫాహిమ్ అష్రఫ్ బ్యాట్‌తో చెలరేగి 80 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో 73 పరుగులు సాధించాడు. అతడికి తోడుగా పేసర్ నసీం షా రాణించాడు. కేవలం 44 బంతుల్లో 51 పరుగులతో అరలరించాడు. వీరిద్దరి అర్ధ శతకాల కారణంగా పాక్ అవమానకర స్కోరు నుండి తప్పించుకుంది. మొత్తంగా 41.2 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌట్ అయి 84 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. కాగా పాక్ టీమ్ 5 టీ20, 3 వన్డేలు ఆడేందుకు న్యూజిలాండ్‌లో పర్యటిస్తోంది. ఈ క్రమంలో కొత్త కెప్టెన్ సల్మాన్ ఆఘా నేతృత్వంలోని పాకిస్థాన్ జట్టు టీ20 సిరీస్‌ను 4-1తో ఘోర పరాభవాన్ని చవిచూసింది. అనంతరం పాక్ క్రికెట్ బోర్డు కెప్టెన్‌గా రిజ్వాన్‌కు బాధ్యత అప్పగించినా తొలి వన్డేలోనూ 73 పరుగుల తేడాతో చిత్తయింది. ఇప్పుడు రెండో వన్డేలోనూ ఓటమి కొనసాగింది.

## వరల్డ్ టాప్ 100లో హైదరాబాదీ స్నేహిత్



**ఢిల్లీ:** తెలంగాణ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ సురావజ్జుల స్నేహిత్ వరల్డ్ టాప్-100 ర్యాంక్‌లోకి దూసుకొచ్చాడు. తెలుగు రాష్ట్రాల నుంచి ఈ ఘనత సాధించిన తొలి ప్యాడ్లర్ చరిత్ర సృష్టించాడు. చెన్నైలో జరిగిన డబ్ల్యూటిటి స్టార్ కంటెండర్‌లో రాణించిన యువ టేబుల్ టెన్నిస్ స్టార్ స్నేహిత్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్‌లోకి ఎగబాకాడు. ఈ టోర్నమెంట్లో స్నేహిత్ వరల్డ్ నంబర్ 29 యుకియా ఉడా (జపాన్)ను, ఆ తర్వాత ఇండియా లెజెండరీ ప్యాడ్లర్ శరత్ కమల్ ను ఓడించి ఔరా అనిపించాడు. ఈ టోర్నీ సింగిల్స్ విభాగంలో క్వార్టర్స్‌కు, డబుల్స్‌లో దిగ్గజ ఆటగాడు శరత్ కమల్‌తో కలిసి సెమీస్ చేరిన స్నేహిత్ 34 స్థానాలు మెరుగుపరుచుకుని 89వ ర్యాంకుకు చేరాడు. సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ఓడినప్పటికీ శరత్ కమల్ తో కలిసి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్స్కు చేరి ఆకట్టుకున్నాడు.

## ఐసిసి ర్యాంకులు.. బ్యాటింగ్‌లో అభిషేక్ రెండో స్థానం

### వన్డే బెస్ట్ బ్యాటర్‌గా గిల్







**న్యూఢిల్లీ:**నఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ర్యాంకుల్లో కొందరు టాప్‌లోనే కొనసాగుతుండగా, పలువురు మాత్రం కిందికి పడిపోయారు. టి20ల్లో కివీస్‌కు చెందిన బౌలర్ జాకబ్ డఫీ 723 పాయింట్లతో అగ్రస్థానంలోకి దూసుకొచ్చాడు. ఇలా ఏ ఫార్మాట్‌లో అయినా టాప్ ర్యాంక్‌ను అందుకున్న కివీస్ పేస్ బౌలర్‌గా నిలిచాడు. నాలుగు స్థానాలను ఎగబాకి అగ్రస్థానంలోకి చేరాడు. ఇక భారత్ స్టార్ ఆటగాడు హార్దిక్ పాండ్యా 252 పాయింట్లతో టాప్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో టాప్ 10లో మరే ఇతర టీమిండియా ప్లేయర్ లేకపోవడం విశేషం. 12వ స్థానంలో అక్షర్ పటేల్ 161 పాయింట్లతో నిలిచాడు. బ్యాటింగ్ విభాగంలో మాత్రం టాప్ 10లోనే భారత్ నుండి ముగ్గురు బ్యాటర్లకు అవకాశం దక్కింది. 2వ స్థానంలో 829 పాయింట్లతో అభిషేక్ శర్మ, 804 పాయింట్లతో తిలక్ వర్మ 4వ స్థానంలో సూర్యకుమార్ యాదవ్ 739 పాయింట్లతో 5వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. ఆసిస్ డేంజరస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ 856 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. కాగా వన్డేల్లో భారత్ క్రికెటర్ శుభ్‌మన్ గిల్ 784 పాయింట్లతో అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. పాక్ ప్లేయర్ బాబర్ ఆజామ్ 777 పాయింట్లతో తర్వాత ప్లేస్‌లో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 756 పాయింట్లతో 3వ స్థానంలోను, 736 పాయింట్లతో విరాట్ కోహ్లీ 5వ స్థానంలో, 704 పాయింట్లతో శ్రేయస్ అయ్యర్ 8వ స్థానంలో నిలిచాడు. వన్డే బౌలర్లలో టాప్ 10లో కుల్‌దీప్ యాదవ్ ఒక్క స్థానం మెరుగుపరచుకుని 650 పాయింట్లతో 3వ ర్యాంక్‌కు, రవీంద్ర జడేజా 616 పాయింట్లతో ఒక ర్యాంకు పైకి చేరి 9వ స్థానంలో కొనసాగుతున్నాడు.

## భారత్ మహిళా హాకీ లెజెండ్ వందన గుడ్ బై




**న్యూఢిల్లీ:** భారత మహిళల హాకీ జట్టు లెజెండ్ 32 ఏళ్ల వందన కటారియా తన 15 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలికింది. దేశం తరఫున 320 మ్యాచ్‌లలో 158 గోల్స్ చేసిన వందన, భారత మహిళా హాకీ జట్టుకు అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా గుర్తింపు దక్కించుకుంది. 2009లో సీనియర్ జట్టులోకి వచ్చిన వందన 15 ఏండ్ల అంతర్జాతీయ కెరీర్‌లో భారత్ సాధించిన చరిత్రాత్మక విజయాల్లో కీలకపాత్ర పోషించింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన భారత జట్టులో ఆమె సభ్యురాలు. ఆ మెగా టోర్నీలో వందన హ్యాట్రిక్ గోల్స్ చేసి భారత్ తరఫున ఒలింపిక్స్‌లో ఈ ఘనత సాధించిన తొలి మహిళా ప్లేయర్‌గా రికార్డుల కెక్కింది. అలాగే 2016 రియో ఒలింపిక్స్‌లో పోటీ పడ్డ భారత్ జట్టులో సైతం దందన మెంబర్‌గా ఉంది. ఆటకు వందన చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం ఆమెకు 2021లో అర్జున, 2022లో పద్మశ్రీ అవార్డులతో సత్కరించింది.

# వాణిజ్యం

## ఫోర్బ్స్ జాబితాలో మళ్లీ నంబర్ వన్ మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ మరోసారి సంపన్నుల జాబితాలో తొలి స్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ సంస్థ విడుదల చేసిన సంపన్నుల జాబితా 2025లో ముందువరుసలో ఉన్నారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన అగ్రస్థానం దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రపంచ కుబేరుడు మస్క్‌కు టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఉన్నాయి. ప్రస్తుతం యూఎస్ 902 మంది సంపన్నులతో బిలియనీర్ హబ్‌గా కొనసాగుతోంది. చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా, భారత్‌లో 205మంది ఉన్నారు. ప్రముఖ భారత వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. ఆసియాలో అత్యంత సంపన్న భారతీయుడిగా కొనసాగుతున్నారు. మరో భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత ధనవంతుడైన నాలుగో వ్యక్తి, దేశంలో అత్యంత ధనవంతుడైన రెండో వ్యక్తిగా నిలిచారు. చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ 65.5 బిలియన్ డాలర్లతో ఈ జాబితాలోని బిలియనీర్లలో 23వ స్థానం దక్కించుకోగా అదే దేశానికి చెందిన జాంగ్ షాన్షాన్ 57.7 బిలియన్ డాలర్లతో 26వ స్థానంలో ఉన్నారు. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా ప్రకారం.. ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఇందులో చేరారు. వీరిలో రాక్ స్టార్ బ్రూస్ స్ప్రింగ్స్టీన్ (1.2 బిలియన్ డాలర్లు), బాలీవుడ్ సినీ నటుడు ఆర్నాల్డ్ స్క్వార్జెనెగర్ (1.1 బిలియన్ డాలర్లు) హాస్యనటుడు జెర్రీ సీన్ఫెల్డ్ (1.1 బిలియన్ డాలర్లు) ఉన్నారు. హెడ్జ్ ఫండ్ లెజెండ్ జిమ్ సైమన్స్ భార్య మార్లిన్ సైమన్స్ (31 బిలియన్ డాలర్లు) వీరిలో అందరికంటే సంపన్నమైన వ్యక్తిగా నిలిచారు. గతేడాది మే నెలలో ఆయన మరణించారు.



## లక్షకుపైగా 'ఇవి' ఆటోలు అమ్మిన మహీంద్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ (ఎంఎల్ఎంఎంఎల్) ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాల (ఇవి) తయారీ దారుగాతన ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకుంది ఎల్5 కేటగిరీలో కంపెనీ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపింది. ఇప్పటి వరకు రెండు లక్షల కమర్షియల్ ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించినట్లు చెప్పింది. ఈ విభాగంలో ఎలక్ట్రిక్ వాహనాల వ్యాప్తిని 2024 ఆర్థిక సంవత్సరంలో 16.9శాతం నుంచి 24.2 శాతానికి పెంచినట్లు పేర్కొంది. సుస్థిర మొబిలిటీ, సృజనాత్మక ఉత్పత్తుల తయారీకి కంపెనీ కట్టుబడి ఉందని చెప్పింది. దేశ వ్యాప్తంగా లక్షకుపైగా ట్రియో మోడల్ ఎలక్ట్రిక్ ఆటోలను విక్రయించి ఈ విభాగంలో మొదటి స్థానంలో నిలిచామని స్పష్టం చేసింది. త్రీవీలర్ కమర్షియల్ వాహనాలకు సంబంధించి ఎల్5 కేటగిరీలో ఎంఎల్ఎంఎంఎల్ ముందంజలో ఉందని కంపెనీ పేర్కొంది. మహీంద్రాట్రియో, జోర్ గ్రాండ్ వంటి ఉత్పత్తులు ఈ వృద్ధికి కీలకంగా నిలిచాయని తెలిపింది. ట్రియో 1,00,000 యూనిట్లకు పైగా విక్రయించడంతో ఈ వాహనాలకు వినియోగదారుల్లో



విశ్వసనీయత నెలకొందని చెప్పింది. ఎల్5 ఎలక్ట్రిక్ వెహికల్ కేటగిరీలో 37.3శాతం మార్కెట్ వాటాతో ఎంఎల్ఎంఎంఎల్ ఆధిపత్యం వహిస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. దీన్ని కొనసాగించడానికి, వివిధ వ్యాపార అవసరాలను తీర్చడానికి రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలైన మెటల్ బాడీ ట్రియో, మహీంద్రా జిఇఒ మోడళ్ల విక్రయాలు తోడ్పడుతున్నాయని పేర్కొన్నాయి.

## రూ.1.33 లక్షల కోట్ల సమీకరణ


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** దేశీయ కార్పొరేట్లు అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల జారీ (క్విప్) ద్వారా మార్చితో ముగిసిన గత ఆర్థిక సంవత్సరం భారీగా నిధులు సమీకరించాయి. ప్రధానంగా దేశీయ స్టాక్ మార్కెట్ల దూకుడు ప్రభావంతో 2024-25లో 85 కంపెనీలు రూ.1,33,251 కోట్లు సమకూర్చుకున్నాయి. ఇది సరికొత్త రికార్డ్ కాగా, అంతకుముందు యేడాదిలో 64 కంపెనీలు క్విప్ ద్వారా అందుకున్న రూ.71,306 కోట్లతో పోలిస్తే ఇవి 87శాతం వృద్ధికావడం విశేషం. ప్రైమ్ డేటాబేస్ గణాంకాల ప్రకారం ఈక్విటీ మార్కెట్ దన్నుతో కంపెనీలు బ్యాలెన్స్ షీట్‌ను పటిష్టపరచుకోవడంతోపాటు విస్తరణకు అవసరమైన నిధులను సమకూర్చుకున్నాయి. వెరసి గతేడాది అటు విలువలోనూ, ఇటు సంఖ్యలోనూ దేశీయ కార్పొరేట్లు క్విప్ నిధులలో సరికొత్త తెరతీసినట్లు జెఎమ్ ఫైనాన్షియల్ ఈక్విటీ కేపిటల్ మార్కెట్స్ హెడ్ నేహా అగర్వాల్ పేర్కొన్నారు. లిస్టెడ్ కంపెనీలు, ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లు వేగవంతంగా పెట్టుబడులను సమకూర్చుకునేందుకు క్విప్ మార్గాన్ని ఎంచుకుంటాయి. ప్రధానంగా సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల కేటాయింపుల ద్వారా నిధులు సమీకరించే విషయం విదితమే. ఇందుకు సెబి తదితర మార్కెట్ నియంత్రణ సంస్థలకు ముందస్తుగా దరఖాస్తు చేయవలసిన అవసరం లేకపోవడంతో లిస్టెడ్ కంపెనీలు ఆసక్తి చూపుతుంటాయని విశ్లేషకులు వివరించారు. గతేడాది ప్రధానంగా ప్రభుత్వరంగ బ్యాంకులు, మెటల్స్, ఆటోమొబైల్స్, యుటిలిటీస్, రియల్ ఎస్టేట్ రంగాల కంపెనీలు అధికంగా క్విప్ చేపట్టాయి. నిధుల సమీకరణకు



ఈక్విటీ ప్రధాన వనరుగా మారడంతో లిస్టెడ్ కంపెనీలు క్విప్‌నకు ఆసక్తి చూపినట్లు నిపుణులు తెలియచేశారు. తద్వారా వృద్ధి, విస్తరణ, ఇతర కంపెనీల కొనుగోళ్ల తదితరాలకు నిధులను వెచ్చించనున్నట్లు తెలియచేశారు. క్విప్ నిధుల సమీకరణలో డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంత గ్రూప్, ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో అగ్ర స్థానంలో నిలిచాయి. గత ఆర్థిక సంవత్సరంలో రెండు కంపెనీలు విడిగా రూ.8,500 కోట్లు చొప్పున సమీకరించాయి. ఈ బాటలో అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ రూ.8,373 కోట్లు, వరుణ్ బెవరేజెస్ రూ.7,500 కోట్లు, సంవర్ధన మదర్సన్ ఇంటర్నేషనల్ రూ.6,438 కోట్లు, గోద్రెజ్ ప్రాపర్టీస్ రూ.6,000 కోట్లు, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ రూ.5000 కోట్లు చొప్పున అందుకున్నాయి.

## స్విగ్గీకి రూ.158 కోట్ల జిఎస్‌టి నోటీసులు

**ముంబై, ఏప్రిల్ 2:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫామ్ స్విగ్గీకి ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు అందాయి. కస్టమర్ల నుంచి వసూలు చేసిన డెలివరీ ఫీజుకు సంబంధించిన బకాయిలు చెల్లించాల్సి ఉందంటూ ఈ నోటీసులు వచ్చాయి. ఈ విషయాన్ని కంపెనీ ఎక్ఛేంజీఫైలింగ్‌లో పేర్కొంది. మొత్తం రూ.158.25 కోట్ల పన్ను చెల్లించాలని ఆదేశాలు వచ్చినట్లు పేర్కొంది. 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి మధ్య కాలంలో డెలివరీ ఛార్జీలపై జిఎస్‌టి బకాయిలు 158.27 కోట్ల రూపాయలుగా పేర్కొంటూ తమకు నోటీసులు అందాయంటూ స్విగ్గీ పేర్కొంది. అయితే దీనిపై తాము సంబంధిత అధికారుల ముందు అప్పీల్ చేయనున్నట్లు తెలిపింది. ఆదాయపన్ను శాఖ నుంచి వచ్చిన ఆదేశాలు తమ ఆర్థిక కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం చూపవని పేర్కొంది. ఈ నేపథ్యంలో స్విగ్గీ షేర్లు రాణిస్తు న్నాయి. 2.80శాతం లాభంతో 340.85 రూపాయల




వద్ద ట్రేడవుతున్నాయి. కాగా స్విగ్గీకి గతంలోనూ ఈ తరహా జిఎస్‌టి బకాయిల నోటీసులు అందాయి.

## లావాదేవీల్లో యుపిఐ నయా రికార్డు

**ముంబై, ఏప్రిల్ 2:** ప్రముఖ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యుపిఐ) ద్వారా లావాదేవీలు మార్చిలో రికార్డు స్థాయిలో రూ.24.77 లక్షల కోట్లకు చేరుకు న్నాయి. ఇది గతనెలతో పోలిస్తే 12.7 శాతం వృద్ధిని నమోదు చేసిందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటా తెలిపింది. ఫిబ్రవరిలో యుపిఐ లావాదేవీ విలువ రూ.21.96 లక్షల కోట్లుగా ఉంటే మార్చిలో లావాదేవీల విలువ రూ.24.77 లక్షల కోట్లుగా నమోదైందని ఎన్‌పిసిఐ తెలిపింది. గత యేడాది ఇదేనెలలో రూ.19.78 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2025 మార్చిలో రూ.24.8 లక్షల కోట్ల రికార్డు స్థాయిలో యుపిఐ లావాదేవీలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఇవి విలువలో 25శాతం పెరుగుదలను, పరిమాణంలో 36శాతం వృద్ధిని నమోదు చేశాయని నిపుణులు చెబుతున్నారు. ఫిబ్రవరిలో యుపిఐ లావాదేవీలతో పోలిస్తేసగటున రోజువారీలావాదేవీలు రూ.79,903 కోట్లుగా నమోదయ్యాయి. ఈ డేటాను మార్చితో పోలిస్తే 1.9 శాతం పెరిగి, వాల్యూమ్‌లు 2.6శాతం పెరిగాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియన్, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ కలిపి తీసుకొచ్చిన ఎన్‌పిసిఐ భారతదేశంలో రిటైల్ చెల్లింపులు, సెటిల్‌మెంట్ వ్యవస్థలను నిర్వహించడంతో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఐటి, బ్యాంకింగ్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా మరికొన్ని దేశాలపై సుంకాలు ప్రకటించనున్న వేళ మన సూచీలు రాణించడం విశేషం. సెన్సెక్స్ 600 పాయింట్లు మేర రాణించగా, నిఫ్టీ 23,300 పాయింట్ల ఎగువన ముగిసింది. సెన్సెక్స్ 76,146.28 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై, ఇంట్రాడేలో 76,064-76,680.35 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 592.93




పాయింట్ల లాభంతో 76,617.44 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 166.35 పాయిం ట్లు లాభపడి 23,332.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.51గా ఉంది. జొమాటో, టైటాన్ కంపెనీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.21 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 3163 డాలర్ల వద్ద ట్రేడయింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.